నవతెలంగాణ 9వ వార్షికోత్సవం

అనుదినం జనస్వరం యాదాద్రి భువనగిరి

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

ADVT Feature

పేజీలు : 8 శనివారం 31, ఆగష్టు 2024 ప్రత్యేక అనుబంధం

యాదాద్రి భువనగిరి ఖిల్లా



- చారిత్రాత్మక, ఆధ్యాత్మికంగా ప్రాచుర్యం
- ఉద్యమాలకు పురిటిగడ్డ

చారిత్రాత్మక, ఆధ్యాత్మికంగా ప్రాచుర్యం కలిగిన యాదాద్రి భువనగిరి ఖిల్లా(జిల్లా) తెలంగాణలో ప్రముఖ క్షేత్రంగా వెలుగొందుతుంది .రాష్ట్రంలోనే వైభవోపేతంగా అద్భుత కట్టడాలతో తీర్చిదిద్దిన యాదాద్రి లక్ష్మీనరసింహస్వామి పుణ్యక్షేత్రం కొలువై నిలిచింది. ఏకశిల క్షేత్రంగా భువనగిరి ఖిల్లా నగర నడిబొడ్డున శోభాయమానంగా వెలుగొందుతున్నది. మూసీ పరివాహక ప్రాంతం కావడంతో పసిడి పంటలతో విరాజిల్లుతుంది. భారీ, మధ్య తరహా పరిశ్రమలు విస్తరించిన పారిశ్రామిక ప్రాంతంగా భువనగిరి ప్రసిద్ధిగాంచింది. తెలంగాణ రాష్ట్రంలోనే జిల్లా పాడి , మత్స్య సంపదకు పుట్టినిల్లుగా పేరొందింది. పదుల సంఖ్యలో ఇంజనీరింగ్ ఇతర ఉన్నత విద్యాసంస్థలకు నిలయంగా ఉంది. అఖిల భారత స్థాయి బీబీనగర్ ఎయిమ్స్ వైద్య కళాశాల సైతం ఇక్కడే ఉండడం గర్వకారణం జాతీయ రహదారులతోపాటు రైల్వే మార్గం విస్తరించి ఉన్న ఈ ప్రాంతంలో రవాణా మార్గం సదుపాలకు ముందంజలో ఉంది నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా సామాన్య ప్రజలు సైతం బంధుకులనుపట్టి సాయుధ పోరాటానికి బీజం పడింది ఇక్కడే భువనగిరి కేంద్రంగా తొలి ఆంధ్ర మహాసభ చరిత్రపుటల్లో నిలిచింది. రావి నారాయణరెడ్డి, సుద్దాల హన్మంతు ,ఆరుట్ల కమలాదేవి వంటి పోరాట యోధులను కన్న గడ్డగా చరిత్రకెక్కింది. కళలు, సాహిత్య రంగంలో సైతం ఎంతోమంది ప్రముఖులు ఈ గడ్డ నుంచే తమ ప్రతిభను చాటారు .రాజకీయ, ఆర్థిక, పారిశ్రామిక, సామాజిక ,సాంస్కృతిక, పర్యాటక ,ఆధ్యాత్మిక క్షేత్రంగా విరాజిల్లుతున్న యాదాద్రి భువనగిరి జిల్లా తెలంగాణకే తలమానికంగా నిలుస్తుంది. ఎంతో విశిష్టత కలిగిన ఈ జిల్లా మరింత అభివృద్ధి దిశగా పయనించాల్సిన అవసరమున్నది.

ప్రజా పోరాటాల సైతంగా కొన్ని సాగునీటి ప్రాజెక్టులు నిర్మాణానికి నోచుకున్నప్పటికీ అవి సంపూర్ణ స్థాయిలో ఫలితాలు ఇచ్చే పరిస్థితి లేదు. మూసీ ఆధునీకరణ , బునాది గాని, పిలాయపల్లి ,ధర్మారెడ్డి కాలువలకు కాళేశ్వరం జిల్లాలు అందించే ఈ కాలువలను పూర్తి చేస్తే మరింత సస్యశ్యామలం అయ్యేందుకు అవకాశముంది. ఆ దిశగా పాలకవర్గాలు శ్రద్ధ చూపాలని ఈ ప్రాంత రైతాంగం కోరుతుంది. పారిశ్రామిక ప్రగతి తొలినాళ్లలో తప్ప ఇటీవల కాలంలో ఆశించదగ్గ భారీ, మధ్యతరగతి పరిశ్రమలు నెలకొల్పింది చాలా తక్కువే. భువనగిరి వరంగల్ వరకు పారిశ్రామిక కారిడాలను ఏర్పాటు చేస్తామన్న పాలకుల హామీలు ఆచరణకు నోచుకోలేదు. పెద్ద ఎత్తున యువతీ, యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించే విధంగా ఈ ప్రాంతంలో పరిశ్రమలు నెలకొల్పాల్సిన అవసరముంది. ఇప్పటికే కొన్ని పరిశ్రమలు వెదజల్లుతున్న కాలుష్య విష పూరిత వ్యర్థాల నుండి ఈ ప్రాంత పర్యాటకాన్ని కాపాడాల్సిన బాధ్యత పాలకులపైన, యజమానులపైన ఉన్నది. ఉత్పత్తి పేరిట పరిశ్రమలు వెదజల్లే కాలుష్యం వల్ల బీబీనగర్, చౌటుప్పల్ లాంటి ప్రాంతాల్లో ప్రజలు ఊపిరి పీల్చే పరిస్థితి లేదు. కంపెనీలు వెదజల్లే కాలుష్యం వ్యర్థాల వల్ల భూగర్భ జలాలు రంగు మారి కనీసం సాగునీటికి ఉపయోగించని పరిస్థితి ఉన్నది. కాలుష్య కోరల్లో చిక్కుకున్న మూసీని ప్రక్షాళన చేసి సుందరమైన పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేసే అవకాశాలు ఉన్నప్పటికీ పాలకులు నిర్లక్ష్యం వహిస్తున్నారు.

చేతివృత్తులకు నిలయమైన యాదాద్రి భువనగిరి జిల్లాలో వృత్తిదారులు చేవగిల్లి ఆత్మహత్యలు, ఆకలి చావులకు గురవుతున్న పరిస్థితి జగమెరిగిన సత్యం. ముఖ్యంగా చేనేత పరిశ్రమలకు పట్టు పట్టుగొమ్మ లాంటి పోచంపల్లి, చౌటుప్పల్, ఆలేరు ,మోత్కూరు వంటి ప్రాంతాల్లో ఆ వృత్తి ప్రశ్నార్థకంగా ఉనికి కూలిపోయే ప్రమాదం ఏర్పడింది. చేనేత రంగానికి చేయూతనిచ్చి వృత్తిపై ఆధారపడి ఉపాధి పొందుతున్న వృత్తిదారులకు సబ్సిడీపై రాయితీలు అందించి వారిని ఆదుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది .అలాగే గీత వృత్తిపై ఆధారపడి

మిగతా 4,5లో

ట్రెక్కింగ్‌కు కేరాఫ్ భువనగిరి కోట..

కోట ప్రత్యేకతలు తెలుసుకుందాం..





ఎన్నో పోరాటాలకు, ఎంతో చరిత్రకు చిహ్నామైన తెలంగాణ రాష్ట్రంలో చెక్కు చెదరని నిర్మాణంగా, చరిత్రకు సాక్ష్యంగా నిలుస్తుంది భువనగిరి కోట. ఎన్నో పోరాటాలకు, ఎంతో చరిత్రకు చిహ్నామైన తెలంగాణ రాష్ట్రంలో చెక్కు చెదరని నిర్మాణంగా, చరిత్రకు సాక్ష్యంగా నిలుస్తుంది భువనగిరి కోట. దాదాపు 3000 ఏళ్ల నాటి ఈ దుర్గం ఎన్నో ఆశ్చర్యపరిచే నిర్మాణాలకు సౌధం. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభజన తరువాత తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడటంతో ఇక్కడ పర్యాటక ప్రాముఖ్యత రోజు రోజుకూ పెరుగుతుంది. తెలంగాణ పర్యటనకు వచ్చే టూరిస్టులు హైదరాబాద్ లోని హుస్సేన్ సాగర్, బిర్లా మందిర్ వంటి వాటితో పాటు చార్మినార్, గోల్కొండ కోట వంటి చారిత్రక ప్రదేశాల సందర్శనకు ఆసక్తి చూపుతుంటారు. కేవలం హైదరాబాద్ నగరంలోనే కాదు తెలంగాణలో అనేక ప్రాంతాల్లో ఇటువంటి చారిత్రక కట్టడాలు అనేకం కనిపిస్తాయి. వాటిలో ముఖ్యమైన ప్రదేశాల్లో యాదాద్రి భువనగిరి జిల్లాలో ఉన్న భువనగిరి కోట ఒకటి.

భువనగిరి కోట చరిత్ర


జానపదులలో భువనగిరి దుర్గం, భువనగిరి నగరంలపై పలు కథలు ప్రచారంలో ఉన్నాయి. చాళుక్య వంశానికి చెందిన ఓ రాజు రాయగిరి వద్ద మల్లన్న గుట్టపై కోట కడుతుండగా బోనయ్య అనే గొల్ల వ్యక్తి ఇక్కడ కోట ఏమి కడతారు కానీ నేనొక చోటు చూపిస్తా అని భువనగిరి గుట్టను చూపించాడట. ఈ పర్వతపు అందాలకు ముగ్ధుడైన రాజు రాయగిరిలో కోటను కట్టడం ఆపి ఇక్కడ ఖిల్లాను నిర్మించాడట. ఇంత అద్భుతమైన చోటు చూపించిన బోనయ్యకు రాజు ఇనాములివ్వగా, వాటిని సున్నితంగా తిరస్కరించి తన పేరును, తన భార్య గిరమ్మ పేరును కలిపి ఒక ఊరు నిర్మించాలని కోరాడట. రాజు వారి పేర్లపై నిర్మించిన నగరమే నేడు భువనగిరిగా సంస్కృతీకరించబడిందని కథనం. అయితే ఈ జానపద కథకు చారిత్రక ఆధారాలు ఏవీ లేవు.

భువనగిరి దుర్గం 3 వేల ఏళ్లకు ముందే నిర్మించబడిందని, తెలంగాణను ఏలిన అందరి పాలనలో భువనగిరి ప్రాంతం ఉన్నట్లు చరిత్రకారులు చెబుతుంటారు. అయితే భువనగిరి కోటకు ముందే ఈ ప్రాంతంలో మానవ ఆవాస చిహ్నాలు ఉన్నట్లు పురాతత్వ పరిశోధకులు చెబుతున్నారు. ఇక్కడ మధ్యపాతరాతియుగం నాటి బొరిగెలు, బాణాలు, రాతి గొడ్డళ్లు, కత్తులు, సమాధులు బయటపడ్డాయి. అలాగే మధ్యరాతియుగం నాటి మానవ నివాస జాడలు, నవీన శిలాయుగం నాటి మానవ ఆవాసాలను కనుగొన్నారు. భువనగిరి కోట కుతుబ్ షాహీల పరిపాలనలో చాలా కాలం ఉంది. తరువాత 1687లో మొఘలులు గోల్కొండను ఆక్రమించినప్పుడు వారి ఏలుబడిలోకి వచ్చింది.

తెలంగాణలో సాధారణ కల్లు గీత కుటుంబంలో పుట్టిన సర్వాయి పాపడు 1708లో ఓరుగల్లును గెలుచుకుని తరువాత భువనగిరిని తన ఆధీనంలోకి తీసుకున్నాడు. గోల్కొండను గెలవడానికి ముందు ఇక్కడ తన అపార ధనరాశులను కొండ అంతర్భాగంలో ఉన్న కాళికా మాత ఆలయంలో దాచి ఉంచాడట. ఈ కొండలో ఇప్పటికీ కనుగొనబడని అనేక గుహలు, సొరంగాలు ఉన్నట్లు చెప్పుకుంటారు. ఇక్కడ విష్ణుకుండినుల కాలం నాటి నాణేలు లభ్యమైనట్లు చరిత్రకారులు పేర్కొన్నారు.

భువనగిరి కోట ప్రత్యేకతలు

హైదరాబాద్ నగరానికి 47 కిలోమీటర్ల దూరంలో ఏకశిల రాతి గుట్టపై నిర్మించిన ప్రాచీన కట్టడం భువనగిరి కోట 610 మీటర్ల ఎత్తైన ఈ కొండ తెలంగాణలోని ఉర్లుకొండ,



ఉంద్రుకొండ, అనంతగిరుల కంటే ఎత్తైనది. అండాకారపు ఏకశిలా పర్వతమైన ఈ కొండ దక్షిణం నుంచి చూస్తే తాబేలులా, పడమర నుంచి చూస్తే పడుకున్న ఏనుగులా కనిపిస్తుంది. ఇది బాలాఘాట్ పంక్తులలోని అనంతగిరి వరుసలలోనిది. భువనగిరి కోటను పశ్చిమ చాళుక్య వంశానికి చెందిన 6వ త్రిభువన మల్లా విక్రమాదిత్య పాలనలో నిర్మించినట్లు చెబుతారు. ఆయన పేరు మీదనే దీనిని భువనగిరి కోటగా పిలుస్తారని, ఇది కాకతీయుల కాలంలో బాగా ప్రసిద్ధి చెందినట్లు చరిత్రకారుల కథనం.

ఈ కొండకు నైరుతి, ఆగ్నేయ దిశల నుంచి పైకి వెళ్లే మార్గాలు ఉన్నాయి. ప్రస్తుత మార్గం నైరుతి నుంచే ప్రారంభం అవుతుంది. భువనగిరి కోట మొదటి ద్వారాన్ని ఉక్కు ద్వారం అంటారు. ఈ ద్వారాన్ని నిజాం తన సొంత ఖర్చుతో నిర్మించినట్లు చెబుతారు. ఈ ప్రవేశ ద్వారం గోల్కొండ కోటలోని బాలాహిస్సార్ మొదటి ద్వారం ఫతే దర్వాజాను పోలి ఉంటుంది. ఎత్తైన గోడలు, విశాలమైన గదులు ఇస్లాం సంస్కృతి నిర్మాణశైలిలో కనిపిస్తాయి.

కోట లోపలి ప్రాకారాల్లో గుర్రపు కొట్టాలు, ధాన్యాగారాలు, సైనికాగారాలు ఉన్నాయి. రాజాప్రాసాదాల క్రింద శిలాగర్భంలో ఎన్నో అంతుచిక్కని రహస్య మార్గాలు ఉన్నాయి. ఈ సొరంగాలు ఎక్కడికి వెళ్తాయో ఇప్పటికీ ఎవరూ కనుగొనలేకపోయారని చెబుతారు. వీటితో పాటు అంతఃపురం పరిసరాల్లో నీళ్లను నిల్వ చేసుకునే రాతి తొట్టెలు, చాళుక్యుల శిల్పరీతిని ప్రతిబింబించే రాజప్రాసాదాలు, పుష్పాలంకరణలు, కాకతీయ శైలిలో అనేక శిల్పా కళాకృతులు చెక్కబడ్డాయి. భువనగిరి కొండపై ఒక శివాలయం, నల్లని నంది విగ్రహం, కొండ కింద పచ్చలకట్ల సోమేశ్వరుడు, బమ్మదేవర ఆలయం, ఒక మఠం ఉంటాయి. కాలక్రమంలో కొండపై కొన్ని దేవాలయాలు శిథిలమై గుట్ట లోయల్లో పడి ఉండడం మనం గమనించవచ్చు. కోట బురుజుపైనుండి చుట్టుపక్కల ప్రదేశాలను చూడవచ్చు

ట్రెక్కింగ్‌కు అనుకూలం..

భువనగిరి ఇప్పుడు ట్రెక్కింగ్‌కు కేరాఫ్‌గా మారింది. 500 అడుగుల ఎత్తులో 40 ఎకరాల విస్తీర్ణంలో విస్తరించి ఉన్న ఈ ప్రదేశం పర్వతారోహణకు ఎంతో అనువైనది. ఈ కొండపైకి చేరుకోవడానికి దాదాపు గంట సమయం పడుతుంది. కాబట్టి మీ వెంట తగినంత మంచి నీటిని కూడా తీసుకువెళ్లండి. అక్టోబర్ నుంచి మార్చివరకు సందర్శనకు అనువైన సమయం.





దర్శనీయ క్షేత్రంగా.. స్వర్ణగిరి ఆలయం



స్వర్ణగిరి శ్రీ వెంకటేశ్వరస్వామి దేవాలయం, కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయం తెలంగాణ రాష్ట్రం, యాదాద్రి భువనగిరి జిల్లా, భువనగిరి సమీపంలోని మానేపల్లి హిల్స్‌లో నిర్మింపబడింది. ఈ ఆలయం శ్రీ వెంకటేశ్వర స్వామికి అంకితం చేయబడిన హిందూ దేవాలయం. మానేపల్లి ఛారిటబుల్ ట్రస్ట్ ఈ దేవాలయం నిర్మించగా చినజీయర్ స్వామి చేతుల మీదుగా మార్చి 2024లో ప్రాణప్రతిష్ఠ జరిగింది.



విశేషాలు..

యాదాద్రి భువనగిరి జిల్లా, భువనగిరి సమీపంలో నూతనంగా నిర్మింపబడిన స్వర్ణగిరి శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయ ప్రాణప్రతిష్ఠ 2024 మార్చి 6న జరిగింది. త్రిదండి చిన్న శ్రీమన్నారాయణ రామానుజ జీయర్ స్వామి మంగళాశాసనములతో, స్థానిక వ్యాపార వేత్త మానేపల్లి రామారావు సారథ్యంలో నిర్మించారు. సుమారు 22 ఎకరాల ప్రాంగణంలో స్వర్ణగిరి అని నామకరణంతో కొండ మీద శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయం శ్రీ పాంచరాత్ర ఆగమ, తెన్నాచార్య సంప్రదాయమును అనుసరిస్తూ, ప్రాచీన శిల్ప శాస్త్ర రీతులను అవలంబిస్తూ యాదాద్రి తిరుమల దేవస్థానం రూపుదిద్దుకున్నది.

పల్లవ, విజయనగర, చోళ, చాళుక్య శిల్ప రీతులతో, ప్రాకారానికి నాలుగు వైపుల నాలుగు రాజగోపురాలతో, విశాలమైన మండపాలతో, 5 అంతస్థుల విమాన గోపురంతో కూడిన గర్భాలయంలో 12 అడుగుల ఎత్తైన శ్రీ వేంకటేశ్వర స్వామివారి విగ్రహం నెలకొని ఉంది.

శ్రీవారితో పాటుగా అలమేలు మంగ, గోదాదేవి, మదన గోపాల కృష్ణ స్వామి, గరుడాల్వార్, శ్రీరామానుజాచార్య ఉపాలయాలు కూడా ఉన్నాయి. సుమారు 27 అడుగుల ఏకశిలా ఆంజనేయ స్వామి, శ్రీలక్ష్మీ నరసింహస్వామి, భూ వరాహస్వామి, వకుళమాత ఉపాలయాలతో పాటు పుష్కరిణి, వేదమూర్తుల విగ్రహాలు, మధ్యలో జలనారాయణ మూర్తి ఆకర్షణగా నిలుస్తాయి. 40 అడుగుల ఎత్తయిన రథం కూడా ఉంది.

ఎలా చేరుకోవాలి..

భువనగిరి సమీపంలోని స్వర్ణగిరి ఆలయానికి భక్తుల సౌకర్యార్థం టీజీఎస్?ఆర్టీసీ ప్రత్యేక బస్సులను హైదరాబాదు నుంచి అందుబాటులోకి తెచ్చింది. ఇవి ఉప్పల్ ఎక్స్ రోడ్, జేబీఎస్ ల నుంచి స్వర్ణగిరి ఆలయానికి ప్రతి రోజూ ఉదయం, మధ్యాహ్నం, సాయంత్రం వేళల్లో ఉన్నాయి.

పర్యాటక ప్రదేశం..రాచకొండ కోట



పట్టాభిగుట్ట దగ్గర ఒక గుహలోపల 'దశావతార' శిల్పాలు, పట్టణంలోని ఐదు దేవాలయాలు కాకతీయుల శిల్పకళకు చక్కటి నిదర్శనాలు. రేచర్ల నాయకులు రాచకొండ రాజధానిగా క్రీ.శ.1325 నుండి 1474 వరకు మొత్తం తెలంగాణను పరిపాలించారు. తెలంగాణలో ఇప్పటి వరకు ప్రభుత్వం దృష్టికి వచ్చిన ఇలాంటి గుహలు 17 ఉన్నాయి. ఇప్పుడు తాజాగా రాచకొండ గుట్టల్లో రెండు రాతి గుహలు వెలుగులోకి వచ్చాయి. చరిత్ర పూర్వయుగానికి చెందిన.. అంటే రాత కనిపెట్టక ముందు కాలం నుంచే తెలంగాణ ప్రాంతంలో ఆదిమానవులు నివసించే వారనడానికి నిదర్శనంగా వారు వేసిన చిత్రాలు ఈ గుహల్లో ఉన్నాయి. గుర్రాల గుట్ట మీద చాళుక్య యుగం నాటి వైష్ణవాలయం ఉంది. దీనికి సమీపంలోనే పెద్ద రాతి గుండ్ల మధ్య సహజసిద్ధమైన గుహ ఉంది. త్రిభుజాకార ముఖద్వారం ఉన్న ఈ గుహ సుమారు రెండు వందలమంది కూర్చునేంత వైశాల్యంతో ఉంటుంది. గుహలో తూర్పు పడమరలకు సహజ ద్వారాలుండగా ఉత్తర.. పడమర గోడలు ఏటవాలుగా ఉన్నాయి.ఒక పెద్ద గుండుపై మరో బండరాయి పడడంతో ఈ గుహ ఏర్పడింది.ఉత్తరం వైపు చూస్తున్న ఏటవాలు రాతి గోడ ఉపరితలం మీద చిత్రలేఖనాలున్నాయి. తూర్పు నుంచి పడమర వైపు కొనసాగుతున్న ఈ గోడకు మొదట మనుషుల బొమ్మలు కనిపిస్తాయి. తరువాత దీర్ఘ చతురస్రాకారంలో పటం (డిజైన్) బొమ్మ ఉంది. కాకతీయుల తర్వాత తెలంగాణ ప్రాంతానికి రాజధానిగా వర్ధిల్లిన రాచకొండ చరిత్రకు సాక్ష్యంగా కొన్ని కట్టడాలు ఇక్కడ దర్శనమిస్తాయి.



కృష్ణశిలతో నిర్మించిన దేవాలయం ఎక్కడ ఉందో తెలుసా..?

- **దాని విశిష్టత ఏమిటంటే..**

శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి కొలువైన యాదగిరి గుట్ట ఇప్పుడు కొత్త శోభను సంతరించుకుంది. తెలంగాణ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు ఆలోచనకు ప్రతిరూపంగా శ్రీశ్రీశ్రీ త్రిదండిశ్రీ లక్ష్మీ నరసింహ స్వామి కొలువైన యాదగిరి గుట్ట ఇప్పుడు కొత్త శోభను సంతరించుకుంది. తెలంగాణ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు ఆలోచనకు ప్రతిరూపంగా శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన్న శ్రీమన్నారాయణ రామానుజ జీయర్ స్వామి పర్యవేక్షణలో వాస్తుశిల్పులు, స్థపతులు ఆధ్యాత్మికతకు అద్దంపట్టేలా పూర్తిస్థాయి రాతి దేవాలయ నిర్మాణాన్ని పూర్తి చేశారు. వైష్ణవ సంప్రదాయానుసారం పాంచరాత్ర ఆగమశాస్త్రోక్తంగా ద్రవిడ వాస్తుశైలికి జీవం పోసిన కాకతీయ, చాళుక్య, హొయసాల, పల్లవ శిల్పకళా నైపుణ్యాల మేళవింపుగా యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయం రూపుదిద్దుకుంది.

2లక్షల టన్నుల కృష్ణశిల

యాదాద్రి శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయ నిర్మాణానికి రెండులక్షల టన్నుల కృష్ణశిలను ఉపయోగించారు. ఈ రాయిని ఆంధ్రప్రదేశ్‌లోని ప్రకాశం జిల్లా గురిజేపల్లి, గుంటూరు జిల్లా కమ్మవారిపాలెం నుంచి తీసుకువచ్చారు. ఈ రెండు జిల్లాల మధ్యన 20 కిలోమీటర్ల దూరంలోని భూమిలో ఈ రాయి లభించింది. 2016లో యాదాద్రి ప్రధానాలయ పునర్నిర్మాణ పనులకు సీఎం కేసీఆర్ పూజలు చేశారు. ఐదేళ్లలో ఈ ఆలయాన్ని శిల్పులు పూర్తిస్థాయిలో నిర్మించి భక్తులకు స్వయంభూ దర్శనాలు కల్పించే దిశగా పనులు పూర్తి కావచ్చాయి. యాదాద్రి పునర్నిర్మాణంలో భాగంగా ప్రధాన స్థపతితో పాటు పదకొండుమంది ఉపస్థపతులు, రెండువేల మంది శిల్పులు తొలి సంవత్సరం పని చేశారు. తరువాత సంవత్సరంలో పదిహేనువందల మంది శిల్పులు విధులు నిర్వహించారు. ఈ శిల్పుల్లో తెలంగాణలోని వివిధ జిల్లాలతో పాటు తమిళనాడు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల వారున్నారు. ప్రధానాలయ పునర్నిర్మాణం కోసం వైటీడీఏ రూ.200 కోట్లు ఖర్చు చేసింది. ప్రపంచంలోనే మొదటి రాతి దేవాలయంగా లక్ష్మీ నరసింహ స్వామి గుడి నిర్మితమైంది. ఇందుకు తగ్గట్టుగానే ఈ గుడిని విశిష్టంగా నిర్మించారు. అందులో ప్రత్యేకమైన కృష్ణశిలను అలాగే.. వేంచేపు మండపం,



బ్రహ్మోత్సవ మండపం, అష్టభుజి ప్రాకార మండపాలను తీర్చిదిద్దారు. వంద సంవత్సరాలకు ముందు నిర్మించిన అనుభూతి భక్తులకు కలిగే విధంగా రాతి కట్టడాలతో యాదాద్రి ఆలయాన్ని నిర్మించారు. పాత ఆలయం చుట్టూ సిమెంట్ కట్టడాలను విడతలు విడతలుగా చేపట్టారు. ప్రస్తుతం గర్భాలయాన్ని అలాగే ఉంచి దాని చుట్టూ పదునైన గోడను నిర్మించారు. ఆలయంలోకి భక్తులు సులువుగా వెళ్లేందుకు వీలుగా ముఖ ద్వారాన్ని కూడా వెడల్పు చేశారు. గతంలో దేవాలయం చుట్టూ రథం, స్వామి వారి సేవ తిరగడానికి మూడు వైపుల్లో మాత్రమే స్థలం ఉండేది. దక్షిణం దిక్కున 120 అడుగుల రిటైనింగ్ వాల్ నిర్మించి ఆలయానికి దక్షిణ భాగంలో స్థలం పెంచారు. గర్భాలయాన్ని మధ్యగా లెక్కిస్తూ పూర్తి అలయ నిర్మాణం చేపట్టారు. ముఖమండప స్థలం పెంచారు. గతంలో పదివేల మంది భక్తులకు వీలుండే చోటును ఇప్పుడు ముప్పయి నుంచి నలభై వేల మంది వచ్చిపోయేందుకు వీలుగా విస్తరించారు. చుట్టూ ప్రాకార, అష్టభుజి మండపాలు నిర్మించారు. ప్రధానాలయంలో గతంలో ఉన్న విధంగానే ధ్వజస్తంభం, బలిపీఠం, గరుడ ఆలయం, ఆండాళ్ అమ్మవారు, ఆంజనేయస్వామి ఆలయాలున్నాయి. ఇందులో అదనంగా సేనా మండపం, ఆళ్వార్, రామానుజుల ఉప ఆలయాలను నిర్మించారు. తూర్పు ద్వారం గుండా ఆలయంలోకి భక్తులు వచ్చి, పడమటి రాజగోపురం నుంచి భక్తులు వెళ్లే మార్గంలో రాతి మెట్లకు రాతి రెయిలింగ్‌ను ఏర్పాటు చేయడం విశేషం.

నవతెలంగాణ

ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా నవతెలంగాణ

- పత్రిక అభివృద్దికి పాటు పడుతున్న అందరికి వార్షికోత్సవ శుభాకాంక్షలు

ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య



నవతెలంగాణ-యాదగిరిగుట్ట

ఉమ్మడి రాష్టంలో ప్రజాశక్తి దినపత్రికగా అన్ని వర్గాల ప్రజలకు అండగా ఉంటూ ప్రత్యేక తెలంగాణ ఏర్పాటు అనంతరం నవతెలంగాణగా ఆవిర్భవించిన బడుగు బలహీన వర్గాలకు గొంతుకగా నిలిచి 9వ వార్షికోత్సవం జరుపుకుంటున్న నవతెలంగాణకు ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్బంగా ఆ సంస్థ సిబ్బందికి ,విలేకరులకు అభినందనలు తెలిపారు. ఇలాగే నవతెలంగాణ దినదినం అభివృద్ది చెందుతూ ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకోస్తూ ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉండాలని మనస్పూర్తిగా కోరుకుంటున్నానన్నారు. మరోసారి నవతెలంగాణ దినపత్రికకు వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలుపుతూ పత్రిక అభివృదికి ముందుకు సాగుతున్న ప్రతి ఒక్కరికీ అభినందనలు తెలిపారు.

నిజాలను నిర్భయంగా రాసే పత్రిక నవతెలంగాణ

- నవతెలంగాణ దినపత్రిక వార్షికోత్సవ శుభాకాంక్షలు
- యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతు కే.జెండగే



నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

నిజాలను నిర్భయంగా రాసే నవతెలంగాణ దినపత్రికకు యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతు కే .జెండగే ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పత్రికలు ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా పనిచేస్తాయని అన్నారు. పేదల కోసం పనిచేసే పత్రిక, నిజాన్ని నిర్భయంగా రాస్తూ 9వ వార్షికోత్సం జరుపుకోవడం సంతోషం అన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు చేరేలా చూడాలని కోరారు. నవతెలంగాణ దినపత్రిక తొమ్మిదవ వార్షికోత్సవం జరుపుకుంటున్న సందర్భంగా రిపోర్టర్లు, సిబ్బందికి శుభాకాంక్షలు తెలిపారు.



నవతెలంగాణ జాతీయస్థాయిలో ముందుకు పోవాలి

- ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత



నవతెలంగాణ-ఆలేరుటౌన్

నవతెలంగాణ దినపత్రిక జాతీయస్థాయిలో మరింత ముందుకు దూసుకుపోవాలని, ప్రజల పక్షాన నిలిచి పనిచేయాలని, ఆలేరు మాజీ శాసనసభ్యురాలు గొంగిడి సునీత మహేందర్రెడ్డి అన్నారు. నవతెలంగాణ 9వ వార్షికోత్సవం పురస్కరించుకొని ఆమె నవతెలంగాణతో మాట్లాడారు. గత తొమ్మిది సంవత్సరాలుగా నవతెలంగాణ ప్రజలకు అనుగుణంగా దగ్గరగా పనిచేస్తున్నదని, సమస్యల పరిష్కారానికి కృషి చేస్తుందని కొనియాడారు. రాష్ట్రంలోనే కాదు, జాతీయ స్థాయి పత్రికగా మారాలని మనస్పూర్తిగా ఆశిస్తూ, ఆకాంక్షిస్తున్నానన్నారు. పత్రికకు తమ మద్దతు ఎప్పుడూ, నిరంతరం ఉంటుందన్నారు. 9వ వసంతంలో అడుగు పెడుతున్న, నిత్య చైతన్యంగా, కొత్త తెలంగాణ కోసం నవ తెలంగాణ దినపత్రిక పని చేయాలని సూచించారు. ప్రజా సమస్యల పరిష్కారం కొరకు,ప్రజల పక్షాన నిలిచి, వాణిని వినిపించిన నవతెలంగాణ దిన పత్రిక భవిష్యత్తులో అదే పట్టుదలతో పనిచేయాలని కోరారు.నవ తెలంగాణ దినపత్రికలో పని చేస్తున్న సిబ్బందికి, విలేకరులకు, సమస్త సభ్యులకు వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తున్నానని చెప్పారు.

ప్రజల పక్షాన వార్తలు రాస్తున్న నవతెలంగాణ దినపత్రికకు శుభాకాంక్షలు

- కలెక్టరేట్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ సి జగన్మోహన్ ప్రసాద్



నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

ప్రజల పక్షాన వార్తలు రాస్తున్న నవ తెలంగాణ దిన పత్రికకు 9వ వార్షికోత్సవం సందర్భంగా కలెక్టరేట్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ సి జగన్మోహన్ ప్రసాద్ శుభాకాంక్షలు తెలిపారు. నవతెలంగాణ పత్రిక పై మరింత బాధ్యత పెరిగిందన్నారు. ప్రస్తుత సమాజంలో వార్తను వార్తగా అందించడంలో కీలకపాత్ర పోషిస్తుందన్నారు. పత్రికలు ప్రభుత్వానికి ,ప్రజలకు మధ్య వారధిగా పనిచేస్తూ ప్రజలను ఎప్పటికప్పుడు మంచి సమాచారం అందిస్తూ నవతెలంగాణ పత్రిక అందరి మన్నలను పొందిందన్నారు.

యాదాద్రి భువనగిరి ఖిల్లా




జీవిస్తున్న లక్షలాది మంది వృత్తుదారు లకు ఆధునిక యంత్రాలు అందించడం ద్వారా తాటి, ఈత ఉత్పత్తులను పెంచేందుకు అవసరమైన పరిశ్రమలను నెలకొల్పడం ద్వారా ఆ వృత్తికి పునర్జీవనం పోయాల్సిన బాధ్యత కూడా ఉంది. నందనంలో ఏర్పాటుచేసిన నీర ప్రాజెక్టు సందర్శన కేంద్రంగా తప్ప గీత వృత్తిదారులకు ఉపాధి మార్గంగా మారకపోవడం బాధాకరం. ఈ ప్రాంతంలో యాదవ సామాజిక వర్గం గణనీయంగా ఉంది. ఆ వృత్తిదారులకు అవసరమైన ప్రోత్సాహకాలు సహాయము అందించకపోవడంతో వెనుకబాటు కొనసాగుతుంది. పాడి పరిశ్రమకు నిలయంగా ఉన్న ఈ ప్రాంతంలో పాల సహకార కేంద్రాల రైతులకు సబ్సిడీ అందించడం ద్వారా మరింత ప్రోత్సాహాన్ని పెంచాలి. పాడి పశు వుల పెంపకానికి మినీ డెయిరీల ఏర్పాటుకు కేంద్ర ,రాష్ట ప్రభుత్వాలు మరింత సబ్సిడీ అందించాలని పాల ఉత్పత్తిదారులు కోరుతున్నారు. బీబీనగర్, బోనగిరి రాయగిరి లాంటి రైల్వే స్టేషన్లను ఆధునీకరించాల్సిన అవసరం కూడా ఉంది. యాదాద్రి పుణ్యక్షేత్రాన్ని కేవలం ఆధ్యాత్మిక కేంద్రంగానే కాకుండా పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు గత ప్రభుత్వం భూసేకరణ చేసింది. కానీ పర్యాటక అభివృద్ధి కార్యాచరణకు నోచుకోలేదు. భువనగిరి ఖిల్లా అద్భుతమైన కోటగా ఉన్నందున ఎవరెస్టు శిఖరం తాకే శిక్షణ పొందే కేంద్రంగా తీర్చి దిద్దడంతోపాటు పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేస్తే స్థానికులకు ఉపాధి కలగడంతో పాటు పట్టణం మరింత అభివృద్ధికి నోచుకునే అవకాశాలు ఉన్నాయి. అభివృద్ధి చెందుతున్నా మరింత అభివృద్ధి చెందాల్సిన యాదాద్రి భువనగిరి అన్ని రంగాల్లోనూ ప్రగతి పథాన ముందుకు నడిచేందుకు అవసరమైన తోడ్పాటు ప్రయత్నాలు కొనసాగాలని ఆ దిశగా పాలకవర్గాలు నిర్ణయాలు తీసుకుంటాయని ఈ ప్రాంత ప్రజల ఆకాంక్షగా కనిపిస్తుంది.

మేకల వరుణ డెస్క్ ఇన్‌చార్జి,
ఉమ్మడి నల్గొండ జిల్లా









వేములకొండ మత్స్యగిరి లక్ష్మీనారసింహస్వామి దేవాలయం



వర్గం ధార్మిక మత్స్య రూపంలో విష్ణుమూర్తి కొలువైన కొండగా, ఈ ఆలయాన్ని పరిగణిస్తారు భక్తులు. పర్వదినాల్లో ఈ కొండ ప్రాంతమంతా భక్తుల దైవనామస్మరణతో మార్మోగుతుంది. చల్లని ప్రకృతి ఒడిలో జాలువారే జలపాతాల నడుమ ఈ క్షేత్రం భాసిల్లుతోంది.వలిగొండ మండలం వెంకటాపురం గ్రామ పరిధిలోని మత్స్య గిరి కొండపై వెలసిన లక్ష్మీనారసింహుడిని కోరికలు తీర్చే స్వామిగా భక్తులుకొలుస్తారు. పూర్వం వ్యోములు అనే ఋషులు జనసంచారం లేని ప్రశాంత ప్రదేశం కోసం వెదుకుచూ మత్స్యగిరి కొండ పైకి చేరి తపస్సు మొదలుపెట్టారు. దుష్టశక్తులు వారి తపస్సుకు విఘాతం కలిగిస్తున్న సమయంలో హిరణ్యకశపుణ్ని సంహరించిన ఉగ్రనారసింహుడు ప్రశాంతంగా ఉన్న ఈ ప్రాంతానికి వచ్చా డు. దీంతో ఋషులంతా తమను దుష్టశక్తుల బారినుంచి రక్షించమని నర్సింహ స్వామిని ప్రార్థించారు.వారి ప్రార్థనను మన్నించిన స్వామి దుష్టశిక్షణకు పూనుకున్నాడు. పెద్ద శబ్దాల మధ్యన ఆ గుట్టమూడు ముఖాలుగా,మూడు గుండాలుగా మారిందనీ దుష్టశక్తులన్నీ నాశనమయ్యాయని పురాణ కథనం. సాలగ్రామ రూపంగా స్వయంభువుడై వెలసిన స్వామి పాదాల నుంచి పవిత్రమైన జలం ప్రవహిస్తూ ఆ గుండాలను నింపింది. దీంతో మునులు ఆంజనేయ స్వామిని క్షేత్ర పాలకునిగా ప్రతిష్ఠించి పూజలు ప్రారంభించారు.

అభిషేక పూజ తీర్థానికి మునులు కొలనులోకి వెళ్లగానే నామారుపుడైన స్వామి మత్స్యవతారంలో దర్శనమిచ్చాడు. వేలతీరుల్లో స్వామిని కొలచిన మునులుగల కొండ అందుకే దీనిని వేములకొండ అని పిలుస్తుంటారు.

చేపలకు విష్ణునామాలు

సముద్ర మట్టానికిమూడు వేల అడుగుల ఎత్తున ఉన్న కొండపై సహజసిద్ధంగా ఏర్పడిన గుండం నిత్యం నీటితో కళకళలాడుతుంటుంది. ఇందులోకి నీరు ఎక్కడినుంచి వస్తుందో ఎవరికీ అంతుపట్టని రహస్యం. ఈ పుష్కరిణిలో ఉండేవన్నీ ఒకే రకమైన చేపలు. ఒకే పరిమాణంలో సుమారు అర మీటరు పొడవుతో చిన్న డాల్ఫిన్లలాన్ల కోనేరులో ఈదుతూ కనువిందుచేస్తాయి. వాటి తలలపై విష్ణునామాన్ని పోలినమూడేసి మీసాల్లాంటివి ఉండడంతో వాటిని విష్ణునామాల చేపలు అంటారు. స్థానికులు నామాల గుండం, విష్ణుగుండం, మాలగుండం సముదాయంలో ఈ చేపలుంటాయి. నీటిమట్టం పెరిగినప్పుడు ఈ మూడు గుండాలు కలసిపోయి అర్ధ చంద్రాకారంలా వంపు తిరిగి ఒకే గుండంలా కనిపిస్తాయి.ఈ గుండాన్ని ఆనుకుని స్వామి వారి ఆలయం ఉంటుంది. ఈ అర్ధ చంద్రాకారపు గుండం మధ్యలో పడమటి ఒడ్డు నీటి అంచున ఆరడుగుల చేప విగ్రహం వుంది.

ఆరడుగుల చేప విగ్రహం

చేపలు పల్టీ కొట్టేటప్పుడు కనిపించే వంపుతో ఈశాన్యం నుంచి నైరుతి వైపు విగ్రహం తిరిగినట్టుగా కనిపిస్తుంది. చేప ముఖం మాత్రం తూర్పు వైపు తిరిగి ఉంటుంది.ఈ గుండంలో నీటిమట్టం పెరిగినప్పుడు చేప విగ్రహం నీటిలో తేలుతున్నట్లుగా కనిపిస్తుంది.

పుష్కరిణి ఆవిర్భా వం

శ్రీమత్స్యగిరి లక్ష్మీనారసింహస్వామి సన్నిధి నుంచి జలగా ప్రవహిస్తున్న నీటితో పుష్కరిణి గుండంగా ఏర్పడింది. అదిమూడు భాగాలుగా ఏర్పడడంతో సృష్టి, స్థితి,లయ కారకులైన బ్రహ్మ విష్ణు, మహేశ్వరులని, లక్ష్మి , పార్వతి, సరస్వతి అని, త్రినేత్రాలనీ ఇలా రకరకాల పేర్లతో భక్తులు పిలుచుకుంటుంటారు.దైవమహిమ వల్లే గుండాల నిండా నీరు ఎప్పుడూ ఉంటుందని భక్తులు భావిస్తారు. ఈ పుష్కరిణిలోనే స్వామివారు చేప రూపంలో శ్రీవైష్ణవ నామాలతో మనకు దర్శనమిస్తున్నారు.

అభయ వృక్షం

దేవాలయం ఆవరణలో ఉన్న రావిచెట్టుకు అభయవృక్షమని పేరు. సంతానం లేనివారు ఇక్కడి పుష్కరిణిలో స్నానం చేసి, స్వామిని ప్రార్థించి, పొట్టుతో ఉన్న కొబ్బరికాయను చెట్టుకు ముడుపు కడితే సంతానం కలుగుతుందని భక్తుల ప్రగాఢ విశ్వాసం. శ్రావణ, భాద్రపద, కార్తీక మాసాల్లో భక్తుల కోలాహలం అధికంగా ఉంటుంది. శని, ఆదివారాల్లో పంచమి,సప్తమి,దశమి తిథుల్లో కొండ ప్రాంతం సందర్శకులతో కిటకిటలాడుతుంది. ఏటా జ్యేష్ఠశుద్ధ త్రయోదశి నుంచి బహుళ విదియ వరకు అయిదు రోజుల పాటు స్వామివారి బ్రహ్మోత్సవాలు జరుగుతాయి. ధనుర్మాసంలో తిరుప్పావై ఉత్సవాలు వైభవంగా నిర్వహిస్తారు. సామూహిక శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతాలూ జరుపుతారు. ఈ కొండపై ఉంటే ప్రశాంతత లభిస్తుందనీ రోగాలు తగ్గుతాయనీ భూతప్రేత భయాలు తొలగుతాయనీ భక్తుల నమ్మకం. పుష్కరిణిలోని నీరు మహిమాన్వితమనీ ఈ నీటిని సేవిస్తే రోగాలు నయమవుతాయనీ పంట పొలాల్లో చల్లితే దిగుబడి పెరుగుతుందనే నమ్మకం స్థానికుల్లో ఉంది.



















ఖండాంతరాలు దాటిన పోచంపల్లి ఖ్యాతి

భూదాన్‌పోచంపల్లికి చారిత్రక ప్రాధాన్యం ఉంది. తెలంగాణలోని ఉన్న యాదాద్రి భువనగిరి జిల్లాకు చెందిన ఓ గ్రామం. ఇప్పటికే జాతీయస్థాయిలో అరుదైన గుర్తింపు ఉంది. పొందిన ఘనత ఇటీవలే మున్సిపాలిటీగానూ అవతరించింది.సిల్క్ సిటీగా కూడా పేరొందింది. స్వాతంత్ర్యోద్యమ స్ఫూర్తికి నిదర్శనంగా నిలిచింది.వినోబాభావే భూదానోద్యమంతో భూదాన్‌పోచంపల్లిగా పేరు మార్చుకుంది.ఇన్ని ఘనతలు సాధించిన ఈ గ్రామం తాజాగా మరో ఘనతను తన ఖాతాలో వేసుకుంది. ఐక్యరాజ్యసమితి ప్రపంచ పర్యాటక సంస్థ (యునైటెడ్ నేషన్స్ వరల్డ్ టూరిజం ఆర్గనైజేషన్ పోచంపల్లిని ఉత్తమ పర్యాటక గ్రామాలలో ఒకటిగా ఎంపిక చేసింది. 2021 డిసెంబర్ 2వ తేదీన స్పెయిన్‌లోని ని మాడ్రిడ్‌లో జరిగే UNWTO జనరల్ అసెంబ్లీ 24వ సెషన్ సందర్భంగా ఈ ప్రతిష్టాత్మక అవార్డును చేయనున్నారు.ప్రదానం పోచంపల్లి.. భూదాన్ పోచంపల్లిగానే కాదు, చేనేత వస్త్రకళల నిలయంగానూ ప్రసిద్ధి. 1910లో అసఫ్ జాహీల కాలంలో పోచంపల్లిలో చీరల పరిశ్రమ ఏర్పడింది. భూదానోద్యమంతో భూదాన్‌పోచంపల్లిగా గుర్తింపు పొందింది. పోచంపల్లి చీరకి మగువల మనసులో ప్రత్యేక స్థానం ఉంది. తమదైన ప్రత్యేక శైలితో పోచంపల్లి నేత కార్మికులు వస్త్రాలు నేస్తారు. ఈ తరహా నేత భారతదేశంలో ఎక్కడా కనిపించదు. 'పోచంపల్లి ఇక్కత్)అని పిలిచే శైలి వస్త్రాలు ఇక్కడ లభిస్తాయి. ప్రత్యేకమైన శైలిద్వారా నేసిన సున్నితమైన చీరలు ఇక్కత్ చీరలు. ఈ వైవిధ్యానికి గుర్తింపు కూడా లభించింది. ఫలితంగా 2004లో పోచంపల్లి ఇక్కత్ భౌగోళిక సూచిక (GI) పేటెంట్ లభించింది. ఈ ప్రత్యేకమైన కళ, నైపుణ్యం కారణంగా పోచంపల్లిని భారతదేశ సిల్క్ సిటీ అని కూడా పిలుస్తారు. ఇక్కత్ అనేది మలేషియా, ఇండోనేషియాలలో వాడే పదం. దీని అర్థం 'టై అండ్ డై'. ఇక్కత్లో కట్టిన నూలు విభాగాలను నేయడానికి ముందుగా నిర్ణయించిన రంగు నమూనాకు చుడతారు లేదా కడతారు. తర్వాత రంగులువేసే ప్రక్రియ చేపడతారు.ఈ రంగు వస్త్రం అంతటా కాకుండా.. కొంత ప్రాంతంలోకే చొచ్చుకుపోయి వెరైటీగా కనిపిస్తుంది.ఈ టైఅండ్ డైతో వస్త్ర ప్రపంచంలో తమకంటూ ప్రత్యేక స్థానం సంపాదించుకున్నారు ఇక్కడి నేతన్నలు. తేలియా రుమాళ్లు, గాజులు, పూసలు ఇక్కడి నుంచి అరబ్ దేశాలకు ఎగుమతి చేసిన చరిత్ర ఉంది.

చేనేతే జీవనాధారం

గ్రామీణ వాతావరణం, కులవృత్తులకు నిలయమైన పోచంపల్లి ప్రపంచ వ్యాప్తంగా పర్యాటకులను ఆకర్షిస్తుంది. ఇక్కడి జీవన స్థితిగతులను తెలుసు కోటానికి ప్రపంచ దేశాల పరిశోధకులు క్షేత్ర స్థాయి పర్యటనలకు గ్రామాన్ని సందర్శిస్తుంటారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో 5,294 చేనేత మగ్గాలకు జియో ట్యాగింగ్ ఉంటే, అందులో సగం భూదాన్‌పోచంపల్లిలోనే ఉన్నాయి. ఈ గ్రామ జనాభాలో 65శాతం మంది నేత కార్మికులే ఉన్నారు.జిల్లాలో ఉన్న చేనేత కార్మికుల్లో అత్యధికంగా పోచంపల్లిలోనే ఉన్నారు. పోచంపల్లి చేనేత కళాకారులు నేసిన అనేక రకాల ఇక్కత్ వస్త్రాలకు ప్రపంచవ్యాప్తంగా మంచి గుర్తింపు ఉంది. సంప్రదాయ, చేనేత, వ్యవసాయ అనుబంధరంగాలను ఇక్కడి ప్రజలు జీవనాధారంగా జీవిస్తున్నారు. చేసుకొని పోచంపల్లికి పురస్కారం అంతర్జాతీయ దక్కడంతో పర్యాటకుల సంఖ్య గణనీయంగా పెరిగే అవకాశం ఉంది. తద్వారా స్థానికులకు ఉపాధి అవకాశాలు లభిస్తాయి. ఫలితంగా భవిష్యత్‌లో ఈ గ్రామం మరింత అభివృద్ధి చెందేందుకు ఆస్కారం ఏర్పడింది.

భూదానోద్యమానికి నాంది

1951, ఏప్రిల్ 18న పోచంపల్లి నుంచే ఆచార్య వినోబాభావే భూదాన్‌ను ప్రారంభించారు. ఆయన చేపట్టిన పాదయాత్ర దేశంలో ఓ కొత్తశకానికి నాంది పలికింది.దానికి పోచంపల్లి వేదికగా నిలిచింది.వినోబాభావే పిలుపుతో ఈ గ్రామానికి చెందిన రామచంద్రారెడ్డి హరిజనులకు తనకున్న వంద ఎకరాల భూమిని పంచేశారు. అంతేకాదు..అనంతరం ఈ కార్యక్రమాలను విస్తృతం చేస్తూ సుమారు 44 లక్షల ఎకరాల భూమిని దాతల నుంచి స్వీకరించి భూమి లేని పేదలకు పంచిపెట్టారు. భూదానోద్యమంతో ఈ గ్రామం భూదాన్ పోచంపల్లిగా మారింది. గ్రామంలో ఓ మ్యూజియం కూడా ఉంది. పర్యాటక శాఖ దీన్ని నిర్వహిస్తుంది. గ్రామంలోఇప్పటికీ వినోబాభావే మందిరం ఉంది, ఇది గతంలో వినోభా గ్రామాన్ని సందర్శించడానికి వచ్చినపుడు బస చేసిన ప్రదేశం.ఐక్యరాజ్య 2 -ప్రపంచ పర్యాటక సంస్థ పైలట్ కార్యక్రమంలో భాగంగా తొమ్మిది మూల్యాంకన ప్రతిపాదికలకు అనుగుణంగా గ్రామీణ ప్రాంతాలను విశ్లేషించి ఉత్తమ పర్యాటక గ్రామాలను ఎంపిక చేస్తుంది. ఎంపికైన గ్రామాలకు అవార్డులను అందజేస్తోంది. గ్రామీణ పర్యాటక రంగాన్ని ప్రోత్సహించడమే ఈ ప్రాజెక్టు ప్రధాన లక్ష్యం. సాంఘిక, ఆర్థిక, పర్యావరణ సుస్థిరాభివృద్ధి, సంస్కృతిని పరిరక్షిస్తున్నారు, రంగాల్లో గ్రామీణ ఎలా గ్రామీణ పర్యాటకానికి ఎంత ప్రాధాన్యం ఉంది. గ్రామీణ పర్యాటకానికి ఊతం ఇచ్చేలా వాటి అభివృద్ధి, అక్కడ నివసిస్తున్న ప్రజల జీవనశైలి, నూతన పద్ధతిలో ప్రపంచానికి తెలియజేయడంలో భాగంగా ఐక్యరాజ్య సమితి ప్రపంచ పర్యాటక సంస్థ ఈ ప్రాజెక్టులో భాగంగా పలుగ్రామాలను నిశ్లేచింది. పర్యాటకరంగానికి ప్రోత్సాహకం, గ్రామీణ ప్రాంతాల్లో జనాభాను పెంచడం, మౌలికవసతుల కల్పన, సంప్రదాయాల పరిరక్షణ, వాటిని భావితరాలకు అందించడంతోబాటు ఆర్థిక అసమానతల తొలగింపు ఈ ప్రాజెక్టు ప్రధాన ఉద్దేశం. శిక్షణ, అభివృద్ధికి సంబంధించి అవకాశాలను పొందడం ద్వారా గ్రామీణ పర్యాటక సామర్థ్యాన్ని పెంచుకోవడానికి గ్రామాలను ప్రోత్సహించడం కూడా దాని లక్ష్యాల్లో ఓ భాగం. భారతదేశం నుండి యూఎన్‌డబ్ల్యూటీవో ఉత్తమ పర్యాటక గ్రామంగా ఎంపిక చేసేందుకు గానూ పర్యాటక మంత్రిత్వశాఖ మూడు గ్రామాలను సిఫార్సు చేసింది. మేఘాలయాలోని 'కాంగ్థాన్', మధ్యప్రదేశ్‌లోని



చారిత్రాత్మక గ్రామం 'లాద్పురాఖాస్', తెలంగాణలోని 'పోచంపల్లి' పోటీలో ఉన్నాయి. వీటినిపరిశీలించిన ఐక్యరాజ్యసమితి ప్రపంచ పర్యాటక సంస్థ పోచంపల్లిని ఉత్తమ పర్యాటక గ్రామంగా ఎంపిక చేసింది.ప్రపంచం దృష్టిని ఆకర్షించిన పోచంపల్లి ప్రముఖంగా వస్త్ర వ్యాపార కేంద్రం. ఇక్కడ యాభై నుండి ఎనభై దుకాణాలు ఉన్నాయి.మూడు షాపింగ్ కాంప్లెక్సూ ఉన్నాయి. హైదరాబాద్‌కు 50 కిలోమీటర్ల దూరంలోనే ఉండడం వల్ల ఇది కొనుగోలుకు సుప్రసిద్ధకేంద్రంగా మారింది.అయితే, పోచంపల్లితో పాటు.. చుట్టుపక్కల ఉన్న సుమారు నలభై గ్రామాల ప్రజలు కూడా చేనేతనే ప్రధాన ఉపాధిగా జీవనం సాగిస్తున్నారు. వీటన్నింటిని కలిపి పోచంపల్లి పర్యాటక సముదాయంగా చూడాలన్న ప్రతిపాదనలు వస్తున్నాయి. డిమాండ్లు, కూడా ప్రధానంగా కొయ్యలగూడెం (కోయాస్ ఇక్కత్), సిరిపురం (సిరికోఫ్యాబ్రిక్స్), జండిఅట్టపాక, గట్టుప్పల్ కూడా సందర్శించాల్సిన గ్రామాలని స్థానికులు చెబుతున్నారు. ఈ గ్రామాలు ఒక్కో రకానికి ఒక బ్రాండ్‌గా భావించవచ్చుంటున్నారు.ఈ గ్రామాలు సందర్శిస్తే కాటన్, సిల్క్ చీరలే కాదు, డ్రెస్ మెటీరియల్‌తో పాటు, బెడ్‌షీట్లు, కండువాలు, టవల్స్, కర్టెన్లు, దివాన్‌సెట్లు, టేబుల్ టాప్స్ తదితరాలన్నీ పర్యాటకులను ఆకర్షిస్తాయని చెబుతున్నారు. పైగా.. ఇవన్నీ 20 కిలోమీటర్ల పరిధిలోనే ఉంటాయంటున్నారు.ఇదంతా కలిసే సిల్క్ సిటీగా భావించాలంటున్నారు.యునెస్కో పురస్కారం లభించిన సందర్భంగా వీటన్నింటినీ ఒకే గొడుగు కిందకు తెచ్చి పర్యాటకాన్ని అభివృద్ధి చేస్తే మరింత ఉంటుందన్న వినిపిస్తున్నాయి.

కొలనుపాక జైన మందిరం చూసొద్దాం..



భారతదేశంలోని తెలంగాణ రాష్ట్రంలో యదాద్రి జిల్లాలోని కొలనుపాక గ్రామంలో కోళనుపాక ఆలయం ఒక ప్రత్యేకమైన జైన మందిరం. ఈ ఆలయంలో మూడు విగ్రహాలు ఉన్నాయి. ఒక్కొక్కటి రిషభ, స్వామి నేమినాథ్, మరియు స్వామి మహావీరుడు. ఈ ఆలయం హైదరాబాద్-వరంగల్ హైవే పై హైదరాబాద్ నుండి 77 కిలోమీటర్ల దూరంలో ఉంది. కొలనుపాక ఆలయం రెండు వేల సంవత్సరాల కంటే ఎక్కువ పురాతనమైనదని చెబుతారు. ప్రస్తుత రూపంలో, ఎనిమిది వందల సంవత్సరాలకు పైగా ఉంది. 4 వ శతాబ్దానికి ముందు తెలంగాణలో జైన మతం ప్రబలంగా ఉందని నమ్ముతారు, కొలనుపక ప్రారంభ కాలం నుండి జైనమతంలోని ప్రముఖ కేంద్రాలలో ఒకటి. ఆదినాథ్ భగవాన్ అని పిలువబడే స్వామి రిషభా జైన మతంలో మొదటి తీర్థంకర్లు. స్థానికంగా మాణిక్య దేవా అని పిలువబడే ఆదినాథ్ భగవంతుని విగ్రహం కోళనుపకను దాని నివాసంగా మార్చిందని నమ్ముతారు.ప్రధాన ఆలయానికి ఇరువైపులా ఇతర తీర్థంకరుల ఎనిమిది విగ్రహాలు ఉన్నాయి. స్వామి మహావీర్ విగ్రహం 130 సెంటీమీటర్లు (51 అంగుళాలు) పొడవు మరియు ఒకే ముక్క జాడేతో చేసినట్లు చెబుతారు. ప్రధాన ఆలయానికి ఇరువైపులా సిమందర్ స్వామి, మాతా పద్మావతి విగ్రహాలను ఏర్పాటు చేశారు. కుల్పక్జీ దక్షిణ భారతదేశంలోని స్వేతంబర జైనులకు ఇది ఒక ముఖ్యమైన పుణ్యక్షేత్రం. అలాగే, సోమేశ్వర ఆలయం చాలా ప్రసిద్ధి చెందింది, దీనిని చాళుక్యులు 800 సంవత్సరాల క్రితం స్థాపించారు. కోలను అంటే సరస్సు, పాకా అంటే గుడిసె అని అర్థం. అక్కడ చాలా సరస్సులు ,గుడిసెలు ఉండేవి కాబట్టి దీనికి ఈ పేరు వచ్చింది.



ఈ ఆలయ ప్రవేశ ద్వారం కోటద్వారాన్ని తలపిస్తుంది.అక్కణ్ణుంచి రెండు నల్లని ఏనుగులు లోపలికి ఆహ్వానిస్తున్నట్లుంటాయి. ఆలయ నిర్మాణానికి ఢోల్‌పూర్ రాయిని రాజస్థాన్ నుంచి తెప్పించారు. బయటకు వచ్చేందుకు కుడిపక్కా ఎడమపక్కా రెండు ద్వారాలున్నాయి. లోపలంతా భారీ గోపురం. ప్రతి స్తంభంలోనూ సూక్ష్మచిత్రకళ అబ్బుర పరుస్తుంది. ఇందులో ఆదినాథుడు, మహావీరుడు, నేమినాథుడు లాంటి జైనదేవుళ్ళ బొమ్మలే ప్రధాన ఆకర్షణ. ఆలయం లోనికి అడుగుపెట్టగానే ఎడమవైపునుంచి తీర్థంకరుల బొమ్మలు కనిపిస్తాయి. ఇందులో బంగారం, పాలరాయి, నల్లరాతితో చేసినవి ఉన్నాయి. లోపల నేలంతా పాలరాయే. ఆలయం చుట్టుపక్కల చెట్లు, ఇంకా మరో దేవాలయం ఉన్నాయి. ఆలయ ఆవరణమంతా ప్రశాంతంగా ఉంటుంది. ఇందులో నలుగురు తీర్థంకరుల బొమ్మలతో ఏర్పాటు చేసిన పెద్ద బొమ్మ ఉంది. దీనికి జైనుల పండుగ దినాల్లో ప్రత్యేక పూజలు నిర్వహిస్తుంటారు.

భగవాన్ మహావీర్ విగ్రహం

మూల విరాట్టుకు కుడివైపున గల గర్భగుడిలో 1.5 మీ. ఎత్తైన మహావీరుని విగ్రహం ఉంది. ఈ విగ్రహం కుంభకంతో కూడిన సిద్ధాసనం, అర్ధ పద్మాసనంలో ప్రశాంతమైన యోగముద్రలో ఉంది. వేళ్ళు పొడువుగా ఉన్నాయి. నవ్వు ముఖం, పాల భాగం విశాలంగా ఉండి చుబుకం మనోహరంగా ఉంది. వజ్రవిశేషజ్ఞుల అభిప్రాయం ప్రకారం ఇది ఫిరోజా రాతితో నిర్మించబడింది. ఇలాంటి అత్యద్భుతమైన ప్రతిమ భారతదేశంలో మరెక్కడా లేదు.

మాణిక్య దేవ ఋషభ దేవ విగ్రహం

ఈ విగ్రహం మధ్య గర్భగుడిలో మూల నాయక రూపంలో నెలకొని యున్నది. ఇది నలుపు రంగులో శ్రేష్టమైన రత్నంతో నిర్మించబడి యున్నది. 38.5 అంగుళాల వెడల్పు, 34.56 అంగుళాల పొడువు కలిగి ఎంతో ఆకర్షణీయంగా ఉంటుంది ఈ విగ్రహం. విగ్రహం ఆహార్యము బహు గొప్పగా మలచబడింది. అర్ధ పద్మాసన సిద్దాసనంలో ఉండి ముఖ ముద్ర గాంభీర్యంగా ఉన్నది, కాంతి మండలం గుండ్రంగా ఉన్నది, లలాటం మీద చంద్రుడు, చుబుకం మీద సూర్యుడు, నాభి పై ఆకారం, అరచేతి మీద శంఖం, చక్రం ఉన్నాయి. ఇది భరత చక్రవర్తి నెలకొల్పిన అతి ప్రాచీనమైన విగ్రహం.

ఎలా చేరుకోవాలి? :


వాయుమార్గం : సమీప విమానాశ్రయం RGAI హైదరాబాద్, అక్కడ నుండి రోడ్ ,రైల్ ద్వారా ప్రయాణించవచ్చు.

రైల్వేస్టేషన్ : సమీప రైల్వే స్టేషన్ ఆలేరు నుండి బస్సులు అందుబాటులో ఉంది.

రోడ్డు మార్గం : కోలనుపాక ను సందర్శించడానికి, హైదరాబాద్ -వరంగల్ జాతీయ రహదారి మధ్య అలెరు పట్టణంలో (రైల్ హెడ్ వద్ద) మళ్లించి 6 కి.మీ ప్రయాణించాలి. జైన దేవాలయం కోలనుపాక బస్ స్టేషన్ నుండి 5 కిలోమీటర్ల దూరంలో ఉంది.

శ్రీలక్ష్మీ నరసింహాస్వామి దేవస్థానం... యాదాద్రి!

శ్రీలక్ష్మీ నరసింహస్వామి దేవాలయం, యాదాద్రి భువనగిరి జిల్లా, యాదగిరిగుట్ట మండలంలో ఎత్తయిన గుట్టపై ఉన్న ఆలయం. ఇది తెలంగాణలోని ప్రముఖ ఆలయాలలో ఒకటి.




క్షేత్ర మహిమ

యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహాస్వామి క్షేత్రం నల్గొండ జిల్లాలో ప్రముఖ మైన దివ్య క్షేత్రం: యాదగిరి గుట్టకు సంబంధించిన కథకు మూలం వాల్మీకి రామాయణంలో ఉంది. విభాండక ఋషి కుమారుడు ఋష్యశృంగుడు. అతని కుమారుడు హాద ఋషి.అతనినే హాదర్షి అని కూడా అంటారు. అతను నారసింహ స్వామి భక్తుడు. అతనికి స్వామివారిని ప్రత్యక్షంగా చూడాలని కోరిక పుట్టింది. ఆంజనేయస్వామి సలహా మేరకు తపస్సు చేయగా స్వామి ప్రత్యక్షమవుతాడు. ఆ ఉగ్ర నరసింహమూర్తిని చూడలేక శాంత స్వరూపంతో కనిపించమని యాదర్షి కోరగా స్వామి వారు కరుణించి లక్ష్మి సమేతుడై దర్శన మిచ్చి 'ఏం కావాలో కోరుకో'మంటే యాదర్షిస్వామి వారికి "శాంతమూర్తి రూపంలోనే కొలువై కొండపై ఉండి పొమ్మని కోరాడు. ఆవిధంగా లక్ష్మీనారసింహాస్వామి కొండపై అలా కొలువై ఉండి పోయాడు. కొన్నాళ్ళకు స్వామివారిని వేర్వేరు రూపాల్లో చూడాలనిపించి యాదర్షి మరలా తపస్సు చేశాడు.అతని కోరిక మేరకు స్వామి వారు జ్వాలా, యోగా, నంద, గండబేరుండ, నారసింహ రూపాల్లో దర్శనమిచ్చాడు. అందుకే ఈ క్షేత్రాన్ని పంచనారసింహ క్షేత్రం అంటారు. ఆ ఋషి కోరిక మీదే ఆ కొండ యాదగిరిగా ఋషి పేరుమీద ప్రసిద్ధికెక్కింది.ఆ ఋషి తపస్సు చేసింది, స్వామి ప్రత్యక్షమైంది కొండ కింద వున్న పాత లక్ష్మీనరసింహస్వామి గుడి దగ్గర అని చెప్తారు.యాద మహర్షి కోరిక మీదే ఆంజనేయస్వామి యాదగిరిలో క్షేత్రపాలకుడుగా ఉన్నాడు. చాలామంది భక్తులు ఆరోగ్యం, గ్రహపీడా నివారణ, వగైరా కోరికలతో కొన్నాళ్ళపాటు ఇక్కడ వుండి విష్ణు పుష్కరిణిలో స్నానం చేసి స్వామిని సేవిస్తారు. అంతేగాక ఇప్పటికీ రోజూ రాత్రుళ్ళు ఆ చుట్టుప్రక్కల కొండలమీద తపస్సు చేసుకుంటున్న ఋషులు విష్ణు పుష్కరిణిలో స్నానం చేసి స్వామిని అర్చిస్తారట.దానికి నిదర్శనంగా వారు వచ్చేటప్పుడు మృదంగ ధ్వనులు వినిపిస్తాయట. పాదాల గుర్తులు కొందరు చూశారట. వారు స్వామిని అర్చించిన గంధ పుష్పాదులు కూడా నిదర్శనమంటారు.

మెట్ల మార్గాన వెళ్తే దోవలో శివాలయం కనబడుతుంది. ఇక్కడ శివుడు లక్ష్మీ నారసింహస్వామి కన్నా ముందు స్వయంభూగ వెలిశాడు. ఇంకో విశేషం. ఈ మెట్లు ఎక్కి స్వామిని సేవించినవారి కీళ్ళనొప్పులు తగ్గుతాయని భక్తుల విశ్వాసం.యాదగిరిగుట్ట పుణ్యక్షేత్రములో రెండు లక్ష్మీ నరసింహస్వామి ఆలయాలు ఉన్నాయి.పాత లక్ష్మీనారసింహ స్వామివారి ఆలయం.కొత్త లక్ష్మీనరసింహ స్వామివారి ఆలయం.



మరొక కథనం ప్రకారం లక్ష్మీ నరసింహ స్వామివారు మొదట పాత లక్ష్మీ నారసింహస్వామి ఆలయంలో వెలిసి తరువాత కొత్త లక్ష్మీనారసింహ స్వామివారి ఆలయానికి గుర్రం మీద వెళ్ళేవారు.మనం ఇప్పటికీ ఆ గుర్రపు అడుగులు ఆదారిన చూడవచ్చు. గుర్తులు పాత లక్ష్మీ నరసింహ స్వామివారి ఆలయం నుండి కొత్తలక్ష్మీ నారసింహస్వామివారి ఆల యం వరకు ఉన్నాయి. పాత లక్ష్మీ నారసింహస్వామి ఆలయంనందు,



ఆంజనేయ స్వామి వారి ఆలయము కూడా ఉంది. అక్కడ గోడ మీద ఉన్న చిత్రములు చాలా అద్భుతముగా ఉన్నాయి. అక్కడ నుండి కొత్త లక్ష్మీనరసింహస్వామివారి ఆలయానికి వెళ్లే దారిలో ఆంజనేయస్వామి వారి మరొక ఆలయం కూడా ఉంది.ఈ ఆలయగర్భగుడిలో స్వామివారి వద్ద నిత్యం ఒక జల ప్రవాహంఉంది. ఆ జలంతోనే నిత్యం స్వామివారికి అభిషేకం చేస్తారు.

కొలనుపాక శ్రీ చండీ సమేత సోమేశ్వరస్వామి క్షేత్రం



ఆలేరు మండలంలోని కొలనుపాక వీరశైవ సిద్ధ క్షేత్రం. శైవమతస్థాపకుడుగా పూజింపబడుచున్న శ్రీ రేణుకాచార్య ఇక్కడే లింగోద్భవం పొంది వెయ్యి సంవత్సరాలు భూమండలం మీద శైవ మతప్రచారం చేసి, మళ్ళీ ఇక్కడే లింగైక్యంపొందినట్టు సిద్ధాంత శిఖామణి అనే గ్రంథంలో రాయబడి వుందని స్థలపురాణం చెబుతుంది. దేవాలయ ఆవరణనిండా ఎన్నో శిథిలమైన శాసనాలు, ఛిద్రమైన విగ్రహాలు మనకు కన్పిస్తాయి. దేవాలయ ప్రాంగణాన్ని, ప్రాకార మండపాలనే మ్యూజియంగా ఏర్పాటుచేశారు పురావస్తుశాఖ వారు. ఈ ఆలయం క్రీ.శ 1070 - 1126 మధ్య నిర్మాణం జరిగినట్లు భావించ బడుతోంది. పశ్చిమ చాళుక్యుల పాలనలో నిర్మించబడి ఉంటుందని చరిత్రకారులు భావిస్తున్నారు.

పూర్వచరిత్ర

ఈ కొలనుపాకనే పూర్వం దక్షిణకాశి, బింబావతి పట్నం, పంచకోశ నగరంగా పిలిచేవారట. దీనినే కొలియపాక, కొల్లిపాక, కల్లియపాక, కుల్యపాక, కొల్లిపాకేయ మొదలైన పేర్లతో పిలిచే వారట. ఇప్పుడు కొలనుపాక, కుల్పాక్‌గా వ్యవహరిస్తున్నారు.

ఆలయ ప్రవేశ ద్వారం

ఇక్కడ సోమేశ్వరలింగాన్ని పుట్టులింగం, లేక స్వయంభూలింగంగా చెపుతున్నారు.ఈ లింగం నాలుగు యుగాలనాడే వెలసింది. కృతయుగంలో స్వర్ణలింగంగాను, త్రేతాయుగంలో రజితలింగంగాను, ద్వాపరయుగంలో, తామ్రలింగంగాను పూజలంది కలియుగంలో శిలాలింగంగా దర్శనమిస్తున్నట్లు స్థలపురాణం. ఈ లింగమే రెండుగా చీలి, దానిలో నుండి ఆది జగద్గురువు రేణుకాచార్య ఆవిర్భవించి,1000 సం.రాలు భూమిపై వీరశైవ మతప్రచారం చేసి, మరలా తిరిగి ఇదే లింగం లో లీనమైనట్లు చెప్పబడుతోంది. ఈయనకే రేణుకుడు, రేవణ, నేవణ, నేవణ సిద్ధేశ్వరుడు అనే పేర్లు ఉన్నాయి.

పంచపీఠాలు :

ఈ సోమేశ్వర లింగం పంచ పీఠాలలో మొదటిదిగా వీరశైవులు పూజిస్తారు.

1. సోమేశ్వరస్వామి : కొలనుపాక 2. సిద్ధేశ్వర స్వామి - ఉజ్జయిని 3. భీమనాథస్వామి - కేదారనాథ్ 4. మల్లిఖార్జున స్వామి, శ్రీశైలమ్ 5. విశ్వేశ్వరస్వామి కాశి

ప్రవేశ ద్వారంఎదురుగా వినాయకుడు

అతి పురాతనమైన ఈ ఆలయప్రాగణంలోకి ప్రవేశించిన భక్తులకు అనిర్వచ నీయమైన భక్తితో పాటు ఏదో ఒక ఆవేశంవంటిది కలుగుతుంది. దీనినే వీరశైవంలో భక్త్యావేశం అని పిలిచేవారేమో అనిపిస్తుంది. అక్కడ కన్పించే భక్తులు కూడ ఎక్కువగా కర్నాటకనుండి వచ్చినవారే ఎక్కువగా కన్పిస్తారు. తలస్నానాలు చేసి, జుట్టు ఆరబోసు కొని, ముఖంమీద బండారు, కుంకుమ, విభూతులను దట్టంగా అలంకరించుకున్న ఆడవారిలో అక్కడ చండీమాతే కన్పిస్తుంది. ఆలయప్రవేశం తోరణద్వారంతో చాలాఎత్తుగా కన్పిస్తుంది. తోరణ ద్వారానికి అటుఇటు ద్వారపాలకులు, ఎడమ వైపు నలుచదరపు కందకంలో నంది శివలింగాలు. ఆ పైన దూరంగా కొన్ని శాసనాలు దర్శన మిస్తాయి. తోరణ ద్వారానికి కుడి వైపు కొంచెం దూరంలో నేల లోపలికి నలభై, ఏభైమెట్లతో మెలికలు తిరిగిన నేల మాళిగ ఉంటుంది. ఆ మార్గాన్ని మూసివేయడం జరిగింది.

ప్రధానాలయం

మ్యూజియాన్ని, వీరభద్ర మండపాన్ని దాటి వెళితే ప్రధానాలయాన్ని చేరుకుంటాం. ఈ నడుమ ప్రమాణ మండపంలో నందీశ్వరుడు మనల్ని పలకరిస్తున్నట్లుగా కన్పిస్తున్నాడు. ప్రధానాలయం ప్రాకార మండపాలనుండి వేరుగా నిర్మించబడింది. ముఖమండపంలో మనకు పంచముఖేశ్వరుడు దర్శనమిస్తాడు.

వీరభద్ర మండపం

చంద్రుడు ఈయన అనుగ్రహాన్ని పొంది తరించినట్లు, అందువలన ఈ స్వామి సోమేశ్వరుడుగా పిలువబడ బతున్నట్లు స్థలపురాణం

చండీమాత :ఎడమవైపు ఉపాలయంలో మల్లిఖార్జునుడు ఆ ప్రక్కనే నాలుగుమెట్లు ఎక్కి కుడువైపుకు తిరిగితే ఉపాలయంలో చండీమాత కొలువు తీరి ఉంది.ఆ ఆలయానికి ఎడమవైపు కుందమాంబ దివ్యమంగళవిగ్రహం కన్పిస్తుంది. చండీమాత భక్తులు ముడుపులు కట్టి, కోరికలు తీరిన తరువాత మొక్కులు చెల్లించుకుంటారు. అందుకే చండీమాత ముఖమండపం పైకప్పంతా ఈ ముడుపుల మూటలతో నిండివుంటుంది

కోటిలింగేశ్వరాలయం: ఎడమవైపు ద్వారం నుండి వెలుపలికి వస్తే నైరుతి లో కన్పిస్తుంది కోటిలింగేశ్వరాలయం. పంచకోసు నగరంగా పిలువబడే ఈక్షేత్రంలో కోటి లింగాలను ప్రతిష్ఠించే సమయంలో వెయ్యి లింగాలు తక్కువ



అవడంతో ఒకే రాయిపై వేయిలింగాలను చెక్కి ప్రతిష్టించారట. అదే ఈ కోటిలింగేశ్వరాలయంగా ప్రసిద్ధి కెక్కింది.

వెయ్యిలింగాలు

సూర్యగంగ: ప్రధానాలయ ముఖమండపము యొక్క కుడివైపు ద్వారం నుండి వెలుపలికి వస్తే కన్పించేది సూర్యగంగగా పిలువబడే అత్యంత లోతైన కోనేరు.

ఏకాదశ రుద్రులు

అటునుంచి తిరిగి పడమరకు తిరిగి నాలుగు మెట్లెక్కితే ఏకాదశరుద్రుల సాక్షాత్కారం లభిస్తుంది. ప్రక్కనే కొంచెందూరంలో ఉత్తరాభిముఖుడై విఘ్నరాజు కొలువు తీరి ఉన్నాడు. ఉత్తర ద్వారం గుండా వెలుపలికి వస్తే కాకతీయ కళాసంప్రదాయంతో నిర్మితమైన మరో శిథిలశివాలయం మన కంటపడుతుంది. సోమేశ్వర ఆలయమంతా చాళుక్య, హెూయసల నిర్మాణ సంప్రదాయం కన్పిస్తే, ఈ ఆలయం నిర్మాణంలో కాకతీయశైలి ప్రతిబింబిస్తోంది. దీనిలో శివలింగం, ముఖమండపంలో నంది మిగిలున్నాయి, ఆ ప్రక్కనే కేతేశ్వర స్వామి ఆలయం నూతన నిర్మాణంగా కన్పిస్తోంది. అలాగే కనుచూపుమేర వరకు శిథిలమైన ఒరిగిపోయిన ఆలయ సముదాయాలే ఇక్కడ మనకు కనిపిస్తాయి. ఉపాలయాల్లో కాలభైరవుడు, వీరభద్రుడు, కుమారస్వామి రూపాలతో పాటు, ఒక మండపంలో ఆంజనేయుడు కూడ కొలువు తీరి ఉన్నాడు.

శిథిలశివాలయం

వీరశైవ క్షేత్రాల్లో ఆంజనేయుడు కనపడటం ఆంజనేయుడు శివాంశ సంభూతుడుగా పూజించబడటమే కారణమై ఉండవచ్చు. ఇంకా ఎక్కువ సమాచారం చెప్పడానికి, మనం తెలుసుకోవడానికి అక్కడ సరైన గైడ్ కాని, ముద్రిత సమాచారం కాని లేకపోవడం కొంచెం బాధ కల్గిస్తుంది. సుదూర ప్రాంతాలనుంచి అంటే ఇతర రాష్ట్రాలనుంచి ఇక్కడ కొచ్చి పెళ్ళిళ్ళు చేసుకుంటున్నారు. యాత్రికుల వసతి సముదాయం ఇటువంటి వారికోసం అందుబాటులో ఉంది.

శ్రీ మహాలక్ష్మీ సమేత వీరనారాయణ స్వామి

ఈ సోమేశ్వరాలయానికి దక్షిణంగా కొద్దిదూరంలో ఉన్నమరొక ప్రాచీన ప్రసిద్ధ ఆలయం శ్రీ వీరనారా యణస్వామి ఆలయం. కొన్ని వందల సంవత్సరాల క్రితం ఒక వీరుడు శతృవులను ఓడించి తన విజయానికి కారకుడైన నారాయణుని స్మరిస్తూ నూరుమెట్ల పెద్దకొలనును తవ్వించి, దానిలో స్నానంచేసి, ఒక్కొక్క మెట్టుకు ఒక్క పద్యం చెప్పుకుంటూ పైకి వచ్చి, ఆకొలను ఒడ్డున పాకను నిర్మించుకొని తపస్సు చేసి తరించాడు. తనకు సాక్షాత్క రించిన నారాయణుని మహాలక్ష్మీ సమేతంగా అక్కడే ప్రతిష్ఠించి ముక్తిని పొందాడట. కొలను గట్టున పాక వేసుకున్న వీరుని తప: ఫలితంగా ఈ గ్రామం కొలనుపాక అయ్యిందట. ఆ వీరుడు ప్రతిష్ఠించిన నారాయణుడే ఈ వీరనారయణుడై, మహాలక్ష్మీ సమేతంగా పూజలందుకుంటున్నాడు.

వీరనారాయణ స్వామి ఆలయ శిఖరం

చాళుక్య సంప్రదాయశైలిలో నిర్మితమైన ప్రాచీన దేవాలయం ఇది. శ్రీ వీరనారాయణ స్వామి ప్రక్కనే స్వామికి ఎడమవైపులక్ష్మీ దేవి ఒకే పీఠంపై నిలుచుని కన్పిస్తారు. చాలా అందమైన విగ్రహాలు. అయితే పైన కథలో చెప్పినట్లు ఇక్కడ వందమెట్ల కోనేరు మాత్రం లేదు. ఆలయానికి ప్రాకారం కూడలేని స్థితిలో వీరనారాయణుడున్నాడు. దీని వెనుకనే నూతనంగా రేణుకామాత ఆలయం, ఆ ప్రక్కనే షిర్డీ సాయి ఆలయం నిర్మించబడ్డాయి.

సాగు, తాగునీటి కోసం ..బస్వాపూర్ రిజర్వాయర్...



కరువు జిల్లా యాదాద్రి భువనగిరికి సాగు, తాగునీటిని అందించడానికి బస్వాపూర్ రిజర్వాయర్‌ను చేపట్టారు. యాదాద్రి ఆలయానికి కేవలం 8కి.మీల దూరంలో బస్వాపూర్ రిజర్వాయర్ ఇప్పటికే 1.50టీఎంసీల నీటిని నిల్వ చేయడానికి అవసరమైన నిర్మాణ పనులు పూర్తిచేశారు. 1.35 లక్షల ఎకరాలకు గోదావరి జలాలను అందించే 11.39 టీఎంసీల సామర్థ్యంతో ఈ జలాశయం నిర్మిస్తున్నారు. రిజర్వాయర్ పూర్తి నీటి సామర్థ్యానికి అవసరమైన నిర్మాణంలో ఇప్పటివరకు 40శాతం పనులు పూర్తిచేశారు.మొదటిదశగా మళ్లించే 1.50టీఎంసీల నీటి నిల్వలకు అనుగుణంగా 80శాతం పనులు పూర్తి చేసినట్లు కాళేశ్వరం ప్రాజెక్టు ఇంజనీరింగ్ అధికారులు చెబుతున్నారు. మిగిలిన 20శాతం పనులు సైతం నీటి నిల్వలకు సంసిద్ధం చేస్తామని పేర్కొంటున్నారు. . ఈ మేరకు తొలిదశలో కనీసం 1.50 టీఎంసీలను నింపడం కోసం పనులు వేగవంతం చేశారు.

నవతెలంగాణ పత్రికకు 9వ వార్షికోత్సవ శుభాకాంక్షలు



తహసీల్దార్ దామోదర్ యాదవ్

నవతెలంగాణ-రాజపేట

తెలంగాణ తెలుగు దినపత్రిక తొమ్మిదవ వార్షికోత్సవం జరుపుకుంటున్న సందర్భంగా పత్రిక యాజమాన్యానికి, విలేకరులకు, సిబ్బందికి, పాఠకులకు, రాజాపేట మండల తాసిల్దార్ దామోదర్ యాదవ్ గురువారం రాజపేట మండల ంలోని నవతెలంగాణతో మాట్లాడుతూ శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రభుత్వానికి ప్రజలకు మధ్యన వారధిగా ఉంటూ అనుదినం ప్రజల సమస్యల పరిష్కారం కొరకై పనిచేస్తున్న నవతెలంగాణ సేవలను కొనియాడారు. ఈ పత్రిక రానున్న కాలంలో దినదిన అభివృద్ధి చెందాలని ప్రజా ఆదరణ ఇంకా పొందాలని తెలిపారు. కమ్యూనిజం భావాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి ప్రజల్లో రాజకీయ, ఆర్థిక, సామాజిక చైతన్యాన్ని నింపాలని కోరారు.

నేడు జాబ్ మేళా

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

నల్గొండ జిల్లాలోని నిరుద్యోగ యువతి యువకులకు ప్రైవేట్ రంగంలో ఉద్యోగాలను కల్పించుటకు నేడు 10 గంటలకు జిల్లా ఉపాధికల్పన కార్యాలయం, ఐటీఐ క్యాంపస్‌లో జాబ్ మేళ నిర్వహించనున్నట్లు నల్గొండ జిల్లా ఇన్‌చార్జి ఉపాధి కల్పన అధికారి ఎస్. మాధవరెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపిక కాబడిన వారికీ రూ.10,000 నుండి 25,000 వరకు జీత ఇవ్వబడుతుందని పేర్కొన్నారు. కంపెనీలో వివిధ ఉద్యోగాలకు పదవ తరగతి నుండి డిగ్రీ వరకు చదివిన 18-35 సం, ల వయసు గల స్త్రీ,పురుషులు అర్హులని తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు వారి బయోడేటా, ఒరిజినల్ ధ్రువతాలతో జాబ్ మేళాకు హాజరుకవాలని తెలిపారు. మరిన్ని వివరాలకు 7893420435, 7095612963 సంప్రదించాలని పేర్కొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

నవతెలంగాణ-త్రిపురారం



మండల కేంద్రంలోని రైతు వేదికలో శుక్రవారం ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి నాగార్జునసాగర్ నియోజకవర్గంలోని వివిధ గ్రామాలకు చెందిన 40 మంది లబ్దిదారులకు రూ.11,21,500 విలువ గల సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొంది డబ్బులు ఖర్చు చేసుకున్న వారికి ఈ ముఖ్య మంత్రి సహాయ నిధి ద్వారా కొంత ఊరట కలుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మాజీ సర్పంచ్ అనుముల శ్రీనివాస్‌రెడ్డి, వెంకట్ రెడ్డి, శ్యాంసుందర్ రెడ్డి, అనుముల శ్రీనివాస్‌రెడ్డి, గోపు కోటి రెడ్డి, నగిరి శ్రీనివాస్, బైరం కృష్ణ, వెంకన్న యాదవ్ పాల్గొన్నారు.

ప్రజలు సమస్యల పరిష్కారం కోసం..

గ్రామాలు ఉద్యమ కేంద్రాలుగా మారాలి

- మైనం కిషన్ రావు వర్ధంతి సభలో మాజీ సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి



నవతెలంగాణ-మిర్యాలగూడ

ప్రజలు ఎదుర్కుంటున్న ప్రజా సమస్యలు పరిష్కారం కావాలంటే ప్రతి గ్రామం ఒక ఉద్యమ కేంద్రంగా మారాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు, మాజీ శాసనసభ్యులు జూలకంటి రంగారెడ్డి అన్నారు. మిర్యాలగూడ మండలం తక్కేళ్లపాడు గ్రామంలో అమరవీరుడు కామ్రేడ్ మైనం కిషన్ రావు 34 వర్ధంతి సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మైనం కిషన్‌రావు తోపుచర్ల పిరకగా పిలవబడ్డ ఈ ప్రాంతంలో బడుగు బలహీన వర్గాల ఉన్నతికి, ప్రతి పేద వానికి తిండి దొరకడం కోసం భూస్వాములకు, బూర్జువాలకు వ్యతిరేకంగా ప్రజా, రైతాంగ పోరాటాలు నిర్వహించాడని తెలిపారు. కిషన్‌రావు ఉంటే మా ఆటలు సాగవని భూస్వాములు అతి కిరాతకంగా పొట్టన బెట్టుకున్నారని ఆరోపించారు. కిషన్‌రావు ఆశయ సాధనకోసం ఈ ప్రాంత రైతాంగం, సామాన్య ప్రజానీకం ఎత్తిన ఎర్రజెండాను కిందకు దింపకుండా ముందుకు సాగుతున్నారని పేర్కొన్నారు. అటువంటి అమరవీరుల ఆశయ సాధన జరగాలంటే ప్రతి పల్లె పోరాట నెలవు గా మారాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) రాష్ట్ర నాయకులు డబ్బికార్ మల్లేష్, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, సీపీఐ(ఎం) మండల కార్యదర్శి రవినాయక్, జిల్లా కమిటీ సభ్యులు చౌగాని సీతారాములు, రొంది శ్రీను, రాగిరెడ్డి మంగారెడ్డి, మహిళ సంఘం జిల్లా నాయకురాలు పాదూరి గోవర్ధన, మండల నాయకులు చౌగాని వెంకన్న, ఉన్నం వెంకటేశ్వర్లు, నాయకులు వినోద్, నాగయ్య, లింగయ్య, నర్సయ్య, రాములు, వెంకటయ్య, శ్రీను, దుర్గమ్మ, సోమయ్య పాల్గొన్నారు.

సీఎంఆర్ డెలివరీ విషయంలో రాజీ పడేది లేదు

- సెప్టెంబర్ 30 నాటికి రెండు సీజన్ల లక్ష్యాన్ని మిల్లర్లు పూర్తి చేయాల్సిందే
- కలెక్టర్ సి నారాయణరెడ్డి



నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన సెప్టెంబర్30 లోపు గత వానాకాలం, యాసంగికి సంబంధించిన సీఎంఆర్ డెలివరీని రైస్ ను మిల్లర్లు పూర్తిచేసి తీరాలని కలెక్టర్ సి.నారాయణరెడ్డి సూచించారు. శుక్రవారం అయన జిల్లాలోని రైస్ మిల్లర్లతో కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో సీఎంఆర్‌పై సమావేశం నిర్వహించారు. మిల్లర్లు, ప్రభుత్వం సమన్వయంతో పనిచేస్తేనే ప్రభుత్వం నిర్దేశించిన సీఎంఆర్ లక్ష్యం పూర్తవుతుందని, అందువల్ల సీఎంఆర్ డెలివరీ విషయంలో మిల్లర్లు బాధ్యతగా పనిచేయాలన్నారు. ప్రభుత్వం నుండి తీసుకున్న ధాన్యం మొత్తం తిరిగి ప్రభుత్వానికి చెల్లించే విధంగా మిల్లర్లు కృషి చేయాలన్నారు. ఎవరైనా ధాన్యం విషయంలో అక్రమాలకు పాల్పడినట్లు దృష్టికి వస్తే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. అలాగే 2022-23 సంవత్సరానికి సంబంధించిన వేలం ధాన్యాన్ని సైతం టెండర్లు పొందిన మిల్లర్లు వెంటనే పూర్తి చేయాలని, ఈ విషయమై వచ్చే బుధవారం సమావేశం నిర్వహించనున్నట్లు వెల్లడించారు.అనంతరం అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రభుత్వం ఏ సీజన్ ధాన్యాన్ని అదే సీజన్లో సీఎంఆర్ డెలివరీ చేయాలని ఆదేశించడం జరిగిందని, గత వానాకాలం, యాసంగికి సంబంధించిన సిఎంఆర్ సెప్టెంబర్ 30 లోపు పూర్తి చేయాలన్నారు. వానకాలానికి సంబంధించి 2 లక్షల పదహారు వేల మెట్రిక్ టన్నులకు గాను, 1,62,000 మెట్రిక్ టన్నులు సీఎంఆర్ ను మిల్లర్లు చెల్లించారని, ఇంకా 54,000 మెట్రిక్ టన్నులు చెల్లించాల్సి ఉందని, యాసంగికి సంబంధించి 2 లక్షల ఇరవై ఒక్కవేల మెట్రిక్ టన్నులకు గాను, లక్ష 25వేల మెట్రిక్ టన్నులు డెలివరీ చేశారని, ఈ రెండు సీజన్లకు సంబంధించిన సీఎంఆర్ ను వేగవంతం చేయాలని కోరారు. మిల్లర్లు మాట్లాడుతూ...

సన్నధాన్యం 67 నుండి 60 శాతానికి తగ్గించాలని ,15 రోజుల గడువును పెంచాలని, కొత్త గన్ని బ్యాగులు ఇవ్వాలని , ధాన్యం కొనుగోలు సెంటర్లలో ధాన్యం రకాల వారిగా వేరువేరుగా కొనుగోలు చేయాలని కలెక్టర్ దృష్టికి తీసుకొచ్చారు. వారి సమస్యలన్నింటిని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని కలెక్టర్ తెలిపారు.ఈ సమావేశంలో జిల్లా పౌరసరఫరాల మేనేజర్ హరీష్, జిల్లా పౌరసరఫరాల అధికారి వెంకటేశ్వర్లు,ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా అసిస్టెంట్ మేనేజర్, ప్రోక్యూర్మెంట్ మేనేజర్ శ్రీనివాస్, రైస్ మిల్లర్లు,తదితరులు పాల్గొన్నారు.

నకిరేకల్ లో సీనియర్ సివిల్ జడ్జి కోర్టు ప్రారంభం

నవతెలంగాణ -నకిరేకల్



నకిరేకల్ పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసిన సీనియర్ సివిల్ జడ్జి కం అసిస్టెంట్ సెషన్స్ జడ్జి కోర్టును శుక్రవారం రాత్రి జిల్లా జడ్జి ఎం. నాగరాజు ప్రారంభించారు. అంతకుముందు వీడియో కాన్ఫరెన్స్ లో(డిజిటల్) హైకోర్టు జడ్జి టి. వినోద్ కుమార్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అదనపు జిల్లా జడ్జీలు డి దుర్గాప్రసాద్, వి.వేణు, సబ్ జడ్జి డివిఆర్ తేజో కార్తీక్, నకిరేకల్ జూనియర్ సివిల్ జడ్జి ఎస్ కే ఆరిఫ్, బార్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు పూజర్ల శంభయ్య, మంగ సైదులు, న్యాయవాదులు నోముల మనోహర్రావు, బి నర్సింహారెడ్డి, పగడాల మదనమోహన్, నర్సింగ్ విజయ్ కుమార్, నోముల గోవిందరాజులు, ఎండి.హఫీజ్, నోముల కేశవరాజు, పేర్ల కృష్ణ కాంత్, పులి పాపయ్య, దొడ సోమయ్య, వంగాల నర్సిరెడ్డి ,తదితరులు పాల్గొన్నారు.

హైడ్రాతోనే...

అక్రమార్కులకు అడ్డుకట్ట

- అర్హులందరికీ రుణమాఫీ
- ఉదయ సముద్రం త్వరలో పూర్తి
- బస్సు డిపోను పునరుద్ధరిస్తాం
- 'నవతెలంగాణ' సమాజానికి దిక్సూచి
- నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం



నల్లగొండ జిల్లాలోని చెరువులను ఆక్రమిస్తున్న అక్రమార్కులకు అడ్డుకట్ట పడాలంటే హైడ్రా తోనే సాధ్యమని నకిరేకల్ శాసన సభ్యులు వేముల వీరేశం అన్నారు. సాంకేతిక కారణాలతో మూడు విడతల్లోనూ రుణమాఫీకి అర్హత సాధించని వారి కోసం సర్వే జరుగుతుంది. అర్హులైన ప్రతి ఒక్కరికీ రుణమాఫీ వర్తింపజేస్తాం. బ్రాహ్మణ వెల్లంల ఉదయసముద్రం ప్రాజెక్టును పూర్తి చేసి త్వరలో సాగు నీటిని అందిస్తాం. నార్కట్‌పల్లిలోని ఆర్టీసీ బస్సు డిపోను పునరుద్ధరిస్తామని ఆయన తెలిపారు. నవతెలంగాణ 9వ వార్షికోత్సవం సందర్భంగా ఎమ్మెల్యే వేముల వీరేశంతో ముఖాముఖి...

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

నవతెలంగాణ దినపత్రిక తొమ్మిదవ వార్షికోత్సవం జరుపుకుంటున్న తరుణంలో పత్రిక పని తీరుపై మీ అభిప్రాయం..

నవతెలంగాణ దినపత్రిక ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా, ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా, సమాజానికి దిక్సూచిలా, అక్షరమే ఆయుధంగా పనిచేస్తుంది. వార్షికోత్సవం సందర్భంగా సిబ్బందికి, యాజమాన్యానికి, పాఠకులకు శుభాకాంక్షలు.

రాష్ట్ర ప్రభుత్వం హైదరాబాదులో ప్రవేశపెట్టిన హైడ్రాను నల్లగొండ జిల్లాలో కూడా అమలు చేయాలని ముఖ్యమంత్రికి లేఖ రాయడంలోని ఆంతర్యం ఏమిటి?

నల్లగొండ జిల్లాలో హైదరాబాద్ -విజయవాడ జాతీయ రహదారి, అద్దంకి జాతీయ రహదారి, మాచర్ల రహదారి, చత్తీస్‌ఘడ్ వరకు వరంగల్ జాతీయ రహదారి ఉండడంతో రియల్ ఎస్టేట్ వ్యాపారం బాగా విస్తరించింది. భూముల ధరలకు రెక్కలొచ్చాయి.. జిల్లాలో సైతం కొంతమంది రాజకీయ పలుకుబడి ఉపయోగించి చెరువులను, శిఖం భూములను సైతం కబ్జా చేశారు. కేతేపల్లి, కొర్లపహాడ్ చెరువులను కబ్జా చేయడంతో భూగర్భ జలాలు పూర్తిస్థాయిలో పడిపోయి తాగడానికి నీరు అందే పరిస్థితి లేకుండా పోయింది. చెరువులను, వ్యవసాయ రంగాన్ని బతికించడం కోసం హైదరాబాదులో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన హైడ్రాను సైతం నల్లగొండలో అమలు చేయాలని, జిల్లా కలెక్టర్‌ను నోడల్ అధికారిగా ఏర్పాటు చేసి చెరువుల పరిరక్షణ కోసం చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రిని కోరాను.

ప్రభుత్వం ప్రకటించిన రెండు లక్షల రుణమాఫీలో నకిరేకల్ నియోజకవర్గంలో ఎంత మంది రైతులకు ప్రయోజనం చేకూరింది.?

నకిరేకల్ నియోజకవర్గంలో మూడు విడుతలుగా ప్రకటించిన రుణమాఫీలో అధికశాతం మంది రైతులకు ప్రయోజనం చేకూరింది. కొంతవరకు ఆధార్ కార్డులో పేరు తప్పుగా నమోదు కావడం, గత ప్రభుత్వంలో రేషన్ కార్డులు జారీ చేయకపోవడం వంటి కారణాలతో కొంతమంది రైతులు రుణమాఫీ జాబితాలో లేరు. అలాంటి వారికోసం మండల వ్యవసాయ అధికారిని నోడల్ అధికారిగా ఇప్పటికే ఏర్పాటు చేసి సర్వే ప్రారంభించాం. అర్హులైన ప్రతి రైతుకు న్యాయం చేస్తాం.

బ్రాహ్మణవెల్లంల ఉదయ సముద్రం ప్రాజెక్టు పూర్తిస్థాయిలో ఎప్పటి వరకు అందుబాటులోకి రానుంది.?

బ్రాహ్మణ వెల్లంల ఉదయ సముద్రం ప్రాజెక్టుకు వైయస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న హయాంలో ఈ ప్రాంత రైతాంగం కోసం స్థాపన చేశారు. వైయస్ మరణానంతరం ఈ ప్రాజెక్టు కావలసిన నిధులను కేటాయించకపోవడంతో కాలాపన జరిగింది. ఇప్పటికే పూర్తిస్థాయిలో పంప్ హౌస్ నిర్మాణం జరిగింది. ఇంకా కుడి, ఎడమ కాలువల నిర్మాణం పూర్తిచేయాల్సి ఉంది. ప్రస్తుతం నీటిని నింపే కార్యక్రమాన్ని ప్రారంభించాం. మొదట 60 వేల ఎకరాలకు నీరందిస్తాం. గత ప్రభుత్వాలు ఆ కాలువలకు కావలసిన భూసేకరణకు నిధులు కేటాయించలేదు. ప్రస్తుతం భూముల ధరలు విపరీతంగా పెరిగిపోయాయి. దీనితో ప్రస్తుత ప్రభుత్వంపై అధిక భారం పడుతుంది. అయినప్పటికీ కూడా రైతాంగం కోసం నిధులు కేటాయించి ప్రాజెక్టును త్వరలోనే పూర్తి చేస్తాం.

నార్కట్‌పల్లి ఆర్టీసీ బస్ డిపో పునరుద్ధరించిన క్రమంలో పూర్తిస్థాయిలో ఎప్పటి వరకు ప్రయాణికులకు సేవలు అందబోతున్నాయి.?

నార్కట్‌పల్లి ఆర్టీసీ బస్ డిపో పూర్తిస్థాయిలో విధ్వంసమై, ఎత్తివేయడానికి కుట్ర జరిగింది. డిపోను ఇప్పటికే పునరుద్ధరించి ప్రయాణికులకు సేవలందిస్తున్నాం. రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, జిల్లా మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సహకారంతో త్వరలోనే డిపోను పూర్తిస్థాయిలో ఏర్పాటు చేసి పూర్వ వైభవాన్ని తీసుకొస్తాం.

నకిరేకల్ నియోజకవర్గంలో గత ప్రభుత్వం పాత జాతీయ రహదారి పనులను, ఇతర గ్రామాల పనులను అసంపూర్తిగా వదిలేశారు. వీటిని మీరు ఎప్పటి వరకు పూర్తి చేస్తారు.?

గత ప్రభుత్వం విధ్వంసాలే తప్ప అభివృది చేసిన దాఖలాలు ఎక్కడా లేవు. వదిలేసిన పనికి విధ్వంసానికి గురైన వాటి స్థానంలో పునర్నిర్మాణానికి నిధులను అంచనా వేసి రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి పునర్నిర్మాణం చేసే పనిలో ఉన్నాం.

నియోజకవర్గంలో వైద్య రంగాన్ని బలోపేతం చేసేందుకు ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు?

నకిరేకల్‌లోని వంద పడకల ఆస్పత్రి, రామన్నపేట ఏరియా ఆస్పత్రి శిథిలావస్థలో ఉంది. గతంలో ఉన్న పాలకులు ఎలక్షన్ల ముందు శిలాఫలకాలు వేసి ఆర్భాటం చేశారు. నిధులు ఇచ్చింది లేదు, నిర్మాణం చేపట్టింది లేదు. ఇలా నిర్లక్ష్యానికి గురైన వైద్య రంగానికి పూర్తిస్థాయి న్యాయం చేయడానికి నిధులు కేటాయించి చిట్యాలతో పాటు ఇతర నియోజకవర్గంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను సైతం అభివృద్ధి చేస్తాం.

కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన ప్రజాసంక్షేమ పాలనలో నియోజకవర్గంలో ఎంతవరకు లబ్దిచేకూరింది.?

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల ప్రభుత్వం. ప్రజల కోసం ఏర్పడిన ప్రభుత్వంలో మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలందరూ ఉచితంగా బస్సు సౌకర్యం పొందుతున్నారు. ప్రతి ఇంట్లో 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు, 500 రూపాయలకే గ్యాస్ సబ్సిడీ, పేద బడుగు బలహీన వర్గాలకు లబ్ది చేకూరింది. త్వరలోనే ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కూడా ప్రారంభించుకుంటాం.

నియోజకవర్గంలో ప్రభుత్వ పాఠశాలలు ఉన్నప్పటికీ మీరు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఉద్దీపన పాఠశాల లక్ష్యం ఏమిటి?

నియోజకవర్గంలో ప్రభుత్వ పాఠశాలను బలోపేతం చేసేందుకు గత ఎనిమిది సంవత్సరాలుగా ఉద్దీపన ఫౌండేషన్ ద్వారా నిధులు కేటాయించి నాణ్యమైన విద్యను అందించడానికి కృషిచేశాం. ప్రయివేట్ పాఠశాలల హంగూ ఆర్భాటాలకు బ్రేక్ చేసే విధంగా ఈ పాఠశాలను ఏర్పాటు చేయడం జరిగింది. ఉద్దీపన పాఠశాలలో ఆంగ్ల విద్యా భోదన, సపరేట్ పాఠ్యప్రణాళిక, ప్రత్యేక భోదనా విధానాల ద్వారా నియోజకవర్గంలో ఈ పాఠశాలలను రోల్‌మోడల్‌గా తీర్చిదిద్దడమే లక్ష్యంగా నడుపుతున్నాం.

నకిరేకల్ నియోజకవర్గం అభివృద్ధి కోసం మీ ప్రణాళిక ఏంటి?

గడిచిన ఐదేళ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఈ నియోజకవర్గంలో హంగూ ఆర్భాటం చేసింది తప్ప చేసిన అభివృద్ధి ఏమీ చేయలేదు. అన్నీ విధ్వంసాలే తప్ప, ప్రణాళికాబద్ధంగా ఒక విజన్‌తో పనిచేయలేదు. పునఃనిర్మాణం ఎక్కడ జరగలేదు. ఉదాహరణకు నకిరేకల్ పట్టణంలో ఈ చివర నుంచి ఆ చివరి వరకు రోడ్డు విస్తరణ చేసి సెంట్రల్ లైటింగ్ చేస్తామని మొదలుపెట్టి మధ్యలోనే వదిలేశారు. తహశీల్దార్ కార్యాలయం, ఎంపీడీవో కార్యాలయం, పంచాయతీరాజ్ కార్యాలయం, ఫైర్ స్టేషన్ ఎక్కడుందో వెతుక్కోవలసిన పరిస్థితి సృష్టించారు. ఈ క్రమంలో నూతన కార్యాలయాలకు స్థలాల సేకరణ, నిధులు మంజూరు చేసుకుని పునర్నిర్మాణం చేసుకోవాల్సిన అవసరం ఏర్పడింది. నార్కట్‌పల్లి, కట్టంగూరు, కేతెపల్లి, చిట్యాల, రామన్నపేట మండలంలో సైతం అభివృద్ధికి తావు లేకుండా పోయింది. ఇలాంటి పరిస్థితుల్లో ఒక విజన్‌తో కార్యాలయాల పునర్నిర్మాణానికి కావలసిన ప్రణాళిక సిద్ధం చేసుకోవడం, నిధులు సమకూర్చుకొని అభివృద్ధికి బాటలు వేస్తాం.

కాంగ్రెస్ పార్టీ లోనే అత్యధికంగా నకిరేకల్ నియోజకవర్గంలో మెజార్టీ అందించి ప్రత్యేక స్థానం కల్పించిన నియోజకవర్గానికి మీరు ఏ విధంగా ప్రత్యేకత చాటుకోనున్నారు?

ప్రజలు నాపైన ఉంచిన నమ్మకాన్ని, ఇచ్చిన మెజార్టీని పూర్తిస్థాయిలో ఆదరించినందుకు గాను ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటాను. వారి సమస్యలపై స్పందిస్తూ, ప్రజలకు కావలసిన సౌకర్యాలను మెరుగుపరిచేందుకు ప్రత్యేకంగా కృషి చేస్తా. నియోజకవర్గాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతా.

తూతూ మంత్రంగా.. కేజీబీవీ తనిఖీ

- పరిశీలించిన ఎంఈఓ ఎం.నాగయ్య
- ఇంకా తేరుకొని ఉన్నతాధికారులు
- పెరుగుతున్న..అసస్థకు గురవుతున్న బాలికల సంఖ్య

నవతెలంగాణ కథనానికి స్పందన





నవతెలంగాణ-శాలిగౌరారం

మండల పరిధిలోని కేజీబీవి పాఠశాలలో మెరుగైన భోజనం పెట్టకపోవడంతో. తరచు ఫుడ్ పాయిజన్ తో బాలికలు అనారోగ్య పాలవుతున్న సంఘటనను నవ తెలంగాణ దినపత్రిక వెలుగులోకి తెచ్చిన విషయం విధితమే. కథనానికి స్పందించిన మండల విద్యాధికారి ఎం.నాగయ్య శుక్రవారం కేజీబీవీ శాలిగౌరారం పాఠశాలను సందర్శించారు. తూతూ మంత్రంగా పరిశీలించి వాతావరణ సమస్యలతో విద్యార్థినులు అనారోగ్య పాలవుతున్నట్లు తేల్చారు. రెండు రోజుల క్రితం ఆర్‌బీఎస్‌కే వైద్య బృందం పాఠశాలలో పరిశీలించినప్పటికీ ఆరుగురు బాలికలు అనారోగ్యానికి గురైన సంఘటన చోటు చేసుకున్న రెండవ రోజే మరో 12 మంది విద్యార్థినులు అనారోగ్యం పాలైనట్లు ఎంఈఓ ఎం.నాగయ్య గుర్తించారు. అస్వస్తతకు గురవుతున్న బాలికలను ప్రత్యేక గదిలో ఉంచాలని తాజాగా వండిన ఆహార పదార్థాలను వడ్డించాలని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని సూచించి వచ్చారు.

ఇంకా తేరుకొని ఉన్నతాధికారులు..

కేజీబీవీ బాలికల పాఠశాలలో ఆహార పదార్థాలు విషపూరితంగా మారడంతో బాలికలు అస్వస్థకు గురవుతున్నప్పటికీ కేజీబీవీ ఉన్నత అధికారులు వైద్యులు స్పందించకపోవడం శోచనీయమని విద్యార్థులు తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పాఠశాలలో సుమారు 200 మంది విద్యార్థులు ఉన్నారని, నిత్యం వడ్డించే ఆహారం నాణ్యత లేకపోవడం ఉన్నత అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో ఇష్టారాజ్యంగా మెనూ పాటించడంతో ఈ సమస్యలు తలెత్తుతున్నాయని విద్యార్థినుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేశారు.

పెరుగుతున్న..అసస్థకు గురవుతున్న బాలికల సంఖ్య

కేజీబీవీ పాఠశాలలో నాణ్యమైన ఆహారం అందించకపోవడంతో నిత్యం ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న వారి సంఖ్య రోజురోజుకు పెరుగుతుంది. ఉడికి ఉడకని అన్నం.. భోజనంలో పురుగులు. పరిసరాల పరిశుభ్రత లేకపోవడం బాలికలకు శాపంగా మారింది.

వాతావరణ ప్రభావంతో బాలికలకు అస్వస్థత


ఎంఈఓ నాగయ్య

వాతావరణంలో వస్తున్న మార్పుతో కేజీబీవీ బాలికల పాఠశాలలో ఆరోగ్య సమస్యలు వస్తున్నాయని మండల విద్యాధికారి నవతెలంగాణ కథనానికి స్పందించి పాఠశాలను సందర్శించి తేల్చారు. ఆహార సమస్యలు ఏమీ లేవని పేర్కొన్నారు.

ఉధృతంగా ప్రవహిస్తున్న కృష్ణమ్మ

- స్థిరంగా 26 క్రస్ట్ గేట్ల ద్వారా కొనసాగుతున్న నీటివిడుదల
- సాగర్ జలాశయానికి 3,12,097 క్యూసెక్కుల ఇన్ ఫ్లో

నవతెలంగాణ-నాగార్జునసాగర్



కృష్ణానది పరివాహక ప్రాంతాలలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు ఎగువనున్న జలాశయాలు నిండి ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. ఎగువ ప్రాజెక్టులన్ని నిండి వచ్చిన నీటిని వచ్చినట్లు దిగువకు విడుదల చేస్తున్నారు. శుక్రవారం సాయంత్రానికి శ్రీశైలం జలాశయం 10 క్రస్ట్ గేట్లను 10 అడుగులు కుడి, ఎడమ జల విద్యుత్ కేంద్రం ద్వారా విద్యుత్ ఉత్పత్తి చేపడుతూ 3,12,097 క్యూసెక్కుల నీరు నాగార్జున సాగర్ రిజర్వాయర్‌కు వచ్చి చేరుతుండటంతో ఎన్ఎస్పి అధికారులు 18 క్రస్ట్ గేట్లను 5 అడుగులు 8 క్రస్ట్ గేట్లను 10అడుగులు మొత్తం 26 క్రస్ట్ గేట్లను ఎత్తి 2,62,430 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. ఎగువనుండి వరద ప్రవాహం స్థిరంగా కొనసాగుతుండటంతో నాగార్జునసాగర్ ప్రాజెక్టు 26 గేట్లను ఎత్తి వచ్చిన నీటిని వచ్చినట్లు దిగువకు విడుదల చేస్తున్నారు. దీనితో నాగార్జునసాగర్ డ్యామ్ పూర్తిస్థాయి నీటిమట్టం 590 అడుగులకు కాగా ప్రస్తుతం 589.00 అడుగులవద్ద నీరు నిల్వవుంది. డ్యామ్ పూర్తిస్థాయి నీటి నిల్వ సామర్థ్యం 312.0450 టీఎంసీలు కాగా ప్రస్తుతానికి 309.0570 టీఎంసీల నీరు నిల్వ ఉంది.జలవిద్యుత్ కేంద్రం ద్వారా విద్యుత్ ఉత్పత్తి చేపడుతూ 29,354 క్యూసెక్కుల నీటిని,కుడి కాలువ ద్వారా 9633 క్యూసెక్కుల నీటిని, ఎడమ కాల్వద్వారా 8280 క్యూసెక్కుల నీటిని, ఎస్.ఎల్.బి.సి ద్వారా 1800 క్యూసెక్కుల నీటిని, లోలేవల్ కెనాల్ ద్వారా 600క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. రిజర్వాయర్ నుండి మొత్తం 3,12,097 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు.

1న మెగా రక్తదాన శిబిరం

నవతెలంగాణ నకిరేకల్

వాసవి క్లబ్స్ ఫౌండర్ కల్వకుంట్ల చంద్రసేన గుప్తా జయంతి సందర్భంగా నకిరేకల్ వాసవి కపుల్స్ క్లబ్ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 1న ఆదివారం స్థానిక ప్రభుత్వాసుపత్రిలో మెగా రక్తదాన శిబిరం నిర్వహిస్తున్నట్లు క్లబ్ ప్రెసిడెంట్ గుండా నరేందర్, కార్యదర్శి వీరవెల్లి రఘునాథ్, కోశాధికారి బచ్చు శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమానికి నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం ప్రారంభిస్తారని పేర్కొన్నారు.

వన్‌టౌన్ సీఐని కలిసిన కౌన్సిలర్ కొమ్ము శ్రీను

నవతెలంగాణ-మిర్యాలగూడ

మిర్యాలగూడ వన్‌టౌన్‌కు నూతనంగా బదిలీపై వచ్చిన సీఐ కరుణాకర్ ను శుక్రవారం కౌన్సిలర్ కొమ్ము శ్రీను తో పాటు మిర్యాలగూడ తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ నియోజకవర్గ ఇన్‌చార్జి మంద సైదులు కలిసి శుభాకాంక్షలు తెలుపుతూ నోటు పుస్తకాలను అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ శాంతి భద్రతల పర్యవేక్షణలో మంచి అనుభవంతో పాటు నియోజకవర్గంలో పూర్తిస్థాయిలో సమస్యల పట్ల అవగాహన ఉన్న సీఐ కరుణాకర్ రావడం అభినందనీయమన్నారు.



మానవత్వం చాటుకున్న చల్లా లక్ష్మీకాంత్

- దొరికిన రూ.35 వేల నగదును వ్యక్తికి అప్పగింత



నవతెలంగాణ-సూర్యాపేట

రోడ్డుపై దొరికిన రూ.35 వేలను పోగొట్టుకున్న వ్యక్తికి అప్పగించి చల్లా లక్ష్మీకాంత్ మానవత్వం చాటుకున్నారు. పట్టణానికి చెందిన వి రాజేష్ శుక్రవారం డబ్బులను బ్యాంకులో జమ చేయడానికి వెళుతుంటె దారిలో తన జేబులో నుండి జారీ రోడ్డు మీద పడిపోయాయి. ఈ క్రమంలో ప్రముఖ వ్యాపారస్తుడు చల్లా లక్ష్మీకాంత్ తన వర్కర్ నరేష్‌తో కలిసి తన ఆఫీస్‌కు వెళుతుండగా రోడ్డు పక్కన రూ.35 వేల నగదు దొరికాయి. నగదుతో పాటు బ్యాంక్ వోచర్ దానిపై ఫోన్ నంబర్ వుండడంతో ఆ నంబరుకు ఫోన్ చేసి బాధితునికి అప్పగించాడు. మానవత్వం ప్రదర్శించి తనకు దొరికిన నగదును పోగొట్టుకున్న వ్యక్తికి అందజేసిన చల్లా లక్ష్మీకాంత్‌ను పలువురు అభినందించారు.

ఓటర్ జాబితా మార్పులు చేర్పుల పరిశీలన


నవతెలంగాణ-ఆత్మకూర్ ఎస్



మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో గ్రామ పంచాయతీ ఎన్నికలలో భాగంగా గ్రామాలకు సంబంధించిన ఓటర్ జాబితా మార్పుచేర్పులను శుక్రవారం సూర్యాపేట జిల్లా జాయింట్ కలెక్టర్ లతా ఆకస్మికంగా తనిఖీ చేశారు. అధికారుల పనితీరు పై సంతృప్తి వ్యక్తం చేసి శుక్రవారం సాయంత్రం వరకు పూర్తి చేయాలని ఆదేశించారు. వీరి వెంట ఎంపీడీవో హసీం, తహసిల్దార్ వినోద్ కుమార్, ఎంపీఓ రాజేష్ తదితరులు ఉన్నారు.

మంత్రి పదవికి.. అర డజన్ ఎమ్మెల్యేలు పోటీ

- క్యాబినెట్ విస్తరణకు ఢిల్లీలో సీఎం రేవంత్ చర్చలు
- త్వరలోనే మంత్రి పదవుల భర్తీ ప్రక్రియ
- ఉమ్మడి జిల్లాకు మరో మంత్రి పదవి దక్కే అవకాశం
- మంత్రి పదవి ఆశావహ ఎమ్మెల్యేలు సీఎంకు విజ్ఞప్తులు
- పదవి వరించేది ఎవరికో ?
- ఆసక్తిగా మారిన రాజకీయాలు



నవతెలంగాణ-సూర్యాపేట

ఉమ్మడి నల్గొండ జిల్లాలో కాంగ్రెస్ పార్టీకి చెందిన అరడజన్ మంది ఎమ్మెల్యేలు మంత్రి పదవి కోసం పడుతున్న పోటీ ప్రస్తుత రాజకీయ వాతావరణంలో ఆసక్తికరంగా మారింది. తెలంగాణ రాష్ట్రంలో 2023లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల తర్వాత డిసెంబర్ 7న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన విషయం తెల్సిందే. నల్గొండ జిల్లా రాజకీయంగా ఎప్పుడూ కాంగ్రెస్ పార్టీకి ఒక పటిష్టమైన కేంద్రంగా నిలిచింది. గత ఎన్నికలలో పార్టీకి మెజారిటీ సాధించడంలో ఈ జిల్లాకు కీలక పాత్ర ఉందని చెప్పుకోవచ్చు. ఈ క్రమంలో నల్గొండ జిల్లా కాంగ్రెస్ పార్టీకి చారిత్రాత్మక ప్రాధాన్యత కలిగిన ప్రాంతం. ఈ ప్రాంతం నుంచి పార్టీకి విశేష మద్దతు లభించింది. 12 నియోజకవర్గాల్లో 11 స్థానాలను పార్టీ కైవసం చేసుకుంది. దీంతో మంత్రి వర్గంలో జిల్లాకు తొలి విడతలోనే నల్గొండ ఎమ్మెల్యే కోమటిరెడ్డి వెంకటరెడ్డికి రోడ్లు మరియు భవనాలు, సినిమాటోగ్రఫీ కేబినెట్ మంత్రిగా ప్రాధాన్యత పదవి ఇవ్వగా.. హుజుర్‌నగర్ ఎమ్మెల్యే నల్లమాద ఉత్తమ్ కుమార్ రెడ్డికి నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి పదవి కేటాయించిన విషయం తెల్సిందే.

క్యాబినెట్ విస్తరణకు ఢిల్లీలో సీఎం చర్చలు..

ప్రభుత్వం ఏర్పడి ఎనిమిది నెలలు దాటుతున్న నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి క్యాబినెట్‌ను విస్తరించేందుకు ఢిల్లీలో చర్చలు జరిపారు. త్వరలోనే మంత్రి పదవుల భర్తీ ప్రక్రియ మొదలవుతుంది. దీంతో ఉమ్మడి నల్గొండ జిల్లాలో మంత్రి పదవి కోసం ఎమ్మెల్యేలు వేర్వేరుగా తమ తమ ప్రయత్నాలను ముమ్మరం చేశారు. ఉమ్మడి నల్గొండ జిల్లాలో పలు కీలక నియోజకవర్గాలు ఉన్నాయి. వీటి నుంచి గెలుపొందిన కాంగ్రెస్ ఎమ్మెల్యేలు తమ సామర్థ్యం, ప్రజాప్రతినిధులుగా చేసిన కృషిని ఆధారంగా చేసుకుని మంత్రి పదవుల కోసం పోటీ పడుతున్నారు. ఎన్నికల ప్రచారంలో తమ అనుభవంతో, ప్రజలకు అందించిన సేవల ద్వారా మంచి పేరు సంపాదించుకున్న ఎమ్మెల్యేలు మంత్రి వర్గంలో స్థానం సంపాదించేందుకు కృషి చేస్తున్నారు.

మంత్రి పదవికి ఆశావహ ఎమ్మెల్యేల విజ్ఞప్తులు..

మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మొదటి నుంచి కూడా మంత్రి పదవి తనకే దక్కుతుందనే నమ్మకంతో ఉన్నారు. ఇటీవల జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో చామల కిరణ్ కుమార్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించుకొని ముఖ్యమంత్రితో పాటు అధిష్టానం వద్ద మెప్పు పొందిన విషయం తెల్సిందే. ఇక మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తన భార్య కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతికి మంత్రి పదవి ఇవ్వాలని ఆయన నేరుగా సోనియా, రాహుల్ గాంధీలకే విజ్ఞప్తి చేసినట్లు తెలుస్తోంది. ఇదిలావుండగా ఎస్సీ సామాజిక వర్గానికి మంత్రి పదవి కేటాయించాలని నకిరేకల్, తుంగతుర్తి ఎమ్మెల్యేలు వేముల వీరేశం, మందుల సామెల్‌లు నేరుగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికే వినతిపత్రం అందజేశారు. అదేవిధంగా ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య కూడా తనకు మంత్రి పదవి ఇవ్వాలని సీయంకు విజ్ఞప్తి చేసిన విషయం తెల్సిందే. ఇక ఎస్టీ కోటాలో తనకే మంత్రి పదవి దక్కుతుందని దేవరకొండ ఎమ్మెల్యే బాలునాయక్ ఫుల్ భరోసాతో ఉన్నారు. ఈ రకంగా ఎవరికి వారే మంత్రి పదవి కోసం లాబీయింగ్‌లు మొదలుపెట్టారు.

అయితే కాంగ్రెస్ పార్టీ నాయకత్వం మంత్రి పదవుల కేటాయింపులో జాతి, ప్రాంతీయ సమీకరణాలను సమర్థవంతంగా పరిగణలోకి తీసుకుంటోంది. ముఖ్యంగా నల్గొండ జిల్లాలో ఉన్న అనేక సామాజిక వర్గాల ప్రాతినిధ్యం, వాటి మధ్య సమతుల్యత కాపాడడం కీలకం. ఈ క్రమంలో ఎమ్మెల్యేలు తమ శక్తి సామర్థ్యాలతో మంత్రి పదవులు దక్కించుకునేందుకు ప్రయత్నిస్తున్నారు. కాంగ్రెస్ ఈ ప్రాంతంలో తన శక్తిని మరింత పెంచుకోవడానికి, పార్టీలో సమైక్యతను కాపాడడానికి కృషి చేస్తోంది. అధికారం దక్కినప్పటి నుండి పార్టీపై ఉన్న ప్రజల ఆశలను నిలబెట్టుకోవడంలో నేతల పోటీని సవ్యంగా నిర్వహించడంలో కీలకమైన పాత్ర పోషిస్తోంది. దీంతో ఎమ్మెల్యేలు మంత్రి పదవుల కోసం పోటీ పడుతున్నారు. రాజకీయ చర్చలు, సవాళ్లు, అవకాశాలు పెరిగాయి. పార్టీలో మంత్రి పదవుల కోసం ఉధృత పోటీ మొదలైంది. ఉమ్మడి నల్గొండ జిల్లా పార్టీకి ముఖ్యమైన స్థావరం కావడం వల్ల, ఈ ప్రాంతంలోని ఎమ్మెల్యేలు కీలక మంత్రి పదవుల కోసం ప్రయత్నాలు ముమ్మరం చేస్తున్నారు. అందువల్ల మంత్రి వర్గంలో కూడా ఈ జిల్లా ఎమ్మెల్యేలకు ప్రాధాన్యత ఇవ్వాల్సిందేననే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

ఎమ్మెల్యేలు మంత్రి పదవులు దక్కించుకోవడం ద్వారా తమ నియోజకవర్గాలకు మరింత అభివృద్ధి చేకూర్చాలన్న ఆశతో ఉన్నారు. మంత్రి పదవులు కేవలం రాజకీయ పదవులు కాకుండా, సామాజిక మార్పును తీసుకొచ్చే సాధనంగా చూసే ఈ నాయకులు తమ సామర్థ్యాలను ప్రదర్శించేందుకు సిద్ధంగా ఉన్నారు. పార్టీ శ్రేణులు ఉత్సాహంగా ఉన్నప్పటికీ, మంత్రి పదవుల కేటాయింపులో ఉత్కంఠ భరిత పరిస్థితులు నెలకొన్నాయి. ప్రత్యేకించి ఉమ్మడి నల్గొండ జిల్లాలో కాంగ్రెస్ ఎమ్మెల్యేల మధ్య పోటీ హాట్ టాపిక్‌గా మారింది. మంత్రి పదవుల కోసం చేసే ఈ పోటీ పార్టీ అగ్రనేతలకు కాస్త సవాల్‌గానే నిలవొచ్చు. ప్రభుత్వంలో ఈ జిల్లాకు ఎంత ప్రాధాన్యత కల్పిస్తారన్నది ఆసక్తికరంగా మారింది. అభివృద్ధి, సామాజిక సమీకరణాలను దృష్టిలో ఉంచుకొని తీసుకునే నిర్ణయాలు ఈ నాయకులకు ఎంతవరకు కలిసి వస్తాయన్నది వేచి చూడాల్సిందే. తుదిలో ఎవరు ఎంపిక అవుతారన్నది ఆసక్తికరంగా మారింది. నాయకత్వం తీసుకునే నిర్ణయాలు, ఎమ్మెల్యేలు చేసే ప్రతిపాదనలు పార్టీలోని భవిష్యత్తు మార్గదర్శకతను నిర్ణయిస్తాయి. ఈ పోటీలో ఎవరికి మంత్రి పదవి దక్కుతుందన్నది కాంగ్రెస్ శ్రేణులు, రాజకీయ వర్గాలు ఆసక్తిగా ఎదురు చూస్తున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న రాజకీయ సమీకరణాలు, నాయకత్వం తీసుకునే నిర్ణయాలు ఈ జిల్లాకు ఎంత ప్రాధాన్యత ఇస్తాయన్నది ఆసక్తిగా మారింది. రాజకీయ విశ్లేషకులు, ప్రజలు ఈ పోటీపై కళ్లేసి ఉన్నారు. తదుపరి పరిణామాలు పార్టీ భవిష్యత్తును నిర్ణయించవచ్చు.

ఆరోగ్యం పట్ల అవగాహన కల్పించాలి



- డీఎంహెచ్‌ఓ కోటాచలం

నవతెలంగాణ-అర్వపల్లి

గ్రామాల్లో ప్రజలకు ఆరోగ్యం పట్ల అవగాహన కల్పించాలని, ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఆరోగ్య కార్యక్రమాలపై ప్రత్యేక దృష్టి కల్పించాలని డిఎంహెచ్వో కోటాచలం అన్నారు. శుక్రవారం ఆయన మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రికార్డులను పరిశీలించి మాట్లాడారు. ప్రస్తుత సీజన్లలో ప్రతి గ్రామంలో, పాఠశాలలో వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత, దోమల ద్వారా వ్యాపించే డెంగ్యూ, చికెన్ గున్యా, మలేరియా,బోధ వ్యాధి, మెదడు వాపు,వ్యాధుల గురించి, నీరు, కలుషితమైన ఆహారం తినడం వలన వచ్చే టైఫాయిడ్, నీళ్ల విరేచనాల, బంక విరేచనాల, కామెర్ల వ్యాధులు గురించి అవగాహన కలించాలని తెలిపారు.విధులలో ఎవరైనా ఆరోగ్య సిబ్బంది నిర్లక్ష్యం వహించిన వారి శాఖ పరమైన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మణిదీప్, సి హెచ్ ఓ మాలోతు బిచ్చునాయక్, సూపర్ వైజర్ లలిత పాల్గొన్నారు.

క్రీడా ప్రాంగణాన్ని పరిశీలించిన ఎంఈఓ

నవతెలంగాణ-తిరుమలగిరి



మండల స్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ క్రీడాకారుల ఎంపిక కోసం శుక్రవారం మండల విద్యాధికారి ఇట్టమల్ల శాంతయ్య జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రాంగణాన్ని పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 2024-25 సంవత్సరానికి గాను స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ మండల స్థాయి క్రీడాకారుల ఎంపిక సెప్టెంబర్ 3న బాలికలకు, 4న బాలురకు కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ విభాగాలలో క్రీడాకారుల ఎంపికలు ఉంటాయని తిరుమలగిరి కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు దామర శ్రీనివాస్ తెలియజేశాడు. వివరాల కోసం స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ మండల బాధ్యులు ఫిజికల్ డైరెక్టర్ కురిమెళ్ళ మహేష్ 9640453456ను సంప్రదించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పిఈటీలు వెంకన్న రాజీవ్‌లు పాల్గొన్నారు.

చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించాలి

- సీఐ శ్రీను నాయక్, ఎంఈఓ బోయిని లింగయ్య



నవతెలంగాణ-తుంగతుర్తి

విద్యార్థులు చదువుతోపాటూ క్రీడల్లోనూ రాణించాలని సీఐ శ్రీను నాయక్, ఎస్సై ఏడుకొండలు, మండల విద్యాశాఖ అధికారి బోయిని లింగయ్య అన్నారు. మండల పరిధిలోని వెంపటి ప్రాథమిక ఉన్నత పాఠశాల ఆవరణలో పానుగంటి సుమతి దేవి స్మారకర్థం దాయం రాజిరెడ్డి చారిటబుల్ సౌజన్యంతో స్కూల్ గేమ్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రీడలను గురువారం ఎమ్మెల్యే మందల సామెల్ ముఖ్యఅతిథిగా హాజరై క్రీడలను ప్రారంభించగా, శుక్రవారం చారిటబుల్ ట్రస్ట్ చైర్మెన్ దాయం ఝాన్సీ రాజిరెడ్డి విద్యార్థులతో కబడ్డీ ఆడి రెండవ రోజు ఆటలు ప్రారంభించి మాట్లాడారు. క్రీడల్లో రాణించినట్లయితే భవిష్యత్తులో ప్రతి ఒక్కరికి ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని పేర్కొన్నారు. ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ తన తాత దాయం రాజిరెడ్డి స్మారకార్థం తన తండ్రి దాయం విక్రం రెడ్డి కొన్ని సంవత్సరాలుగా జిల్లా స్థాయి క్రీడలను వెంపటి గ్రామంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ క్రీడలకు ఫిజికల్ డైరెక్టర్ ఎస్‌జిఎఫ్ మండల కార్యదర్శి కొండగడుపుల యాకయ్య వ్యవహారకులుగా ఉన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు చిత్తలూరి వెంకట రామ నర్సమ్మ పాల్గొన్నారు.

విషజ్వరాల నిర్మూలనలో ప్రభుత్వం విఫలం



- సీపీఐ(ఎం) మండల కార్యదర్శి పోసనబోయిన హుస్సేన్

నవతెలంగాణ-హుజూర్‌నగర్‌రూరల్

ప్రజలు అంటూ వ్యాధులు, విషజ్వరాల బారిన పడుతున్నా. వాటి నివారణకు చర్యలు తీసుకోవడంలో రాష్ట్ర ప్రభుత్వం వైఫల్యం చెందిందని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి పోసనబోయిన హుస్సేన్ విమర్శించారు. హుజూర్‌నగర్ శుక్రవారం మండల పరిధిలోని అమరవరం గ్రామంలో విష జ్వరాలు సమస్యలపై ప్రజలను అడిగి తెలుసుకొని ఆ గ్రామంలో నిరసన తెలియజేస్తున్న హుస్సేన్ మండల వ్యాప్తంగా అంటూ వ్యాధులు విషజ్వరాల భారీ నుండి ప్రజా ఆరోగ్యాన్ని రక్షించాలని డిమాండ్ చేశారు. పీహెచ్‌సి సెంటర్లోట 24 గంటలు వైద్యం అందేలా చూడాలన్నారు. అన్ని గ్రామాలలో వైద్య, ఆరోగ్య సిబ్బందిని పంపించి వైద్య బృందాల ద్వారా ప్రజలందరికి వైద్యం అందేలా చర్యలు చేపట్టాలని కోరారు. అన్ని గ్రామాలకు పారిశుద్ధ్య నిధులు కేటాయించి వ్యాధులు ప్రభలకుండా ప్రతిష్ట చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో శాఖ కార్యదర్శి షేక్ ఖాసీం, షేక్ సైదా సీతారాములు; గోవిందు, పున్నయ్య, మహేష్, సౌభాగ్యము, వెంకన్న పాల్గొన్నారు.

కూలే దశలో.. ప్రఖ్యాత పురాతన ఇల్లు

నవతెలంగాణ-మునగాల



మండల కేంద్రంలో సుమారు 135 సంవత్సరాల క్రితం నిర్మించిన పురాతన భవనం నేలమట్టం కానుందా అంటే అవుననే సంకేతాలే బలంగా వినిపిస్తున్నాయి. ఈ భవనానికి ప్రత్యేక చరిత్ర వుందనే చెప్పవచ్చు. నాటి బ్రిటిష్ పాలకులు గెస్ట్‌హౌస్ కోసం 1889లో ఈ భవన నిర్మాణం చేపట్టారు. విజయవాడ-హైదరబాద్ జాతీయ రహదారి వెంట వున్న ఈ పెంకుటిల్లు భవంతి పరగణా ప్రజలకు ఒక ప్రత్యేక ఆకర్షణగా వుండేది. బ్రిటీష్‌లు దేశం విడిచి పెట్టిన వెళ్ళిన తర్వాత ఈ భవనంలో ప్రభుత్వ సివిల్ ఆసుపత్రిగా మార్చారు. సుమారు ఆరు దశాబ్దాలకు పైగానే ప్రజలకు ఈ భవనంలోనే వైద్య సేవలందించారు.ఈ భవనం శిథిలావస్థకు చేరిందని జిల్లా యంత్రాంగం కూల్చి వేసేందుకు రంగం సిద్ధం చేస్తుంది. ఎంతో చరిత్ర కలిగిన కట్టడాలను కూల్చివేయటం ఎంత వరకు సమంజసమని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఈ భవనం వర్షానికి కురవ కుండా తిరిగి పై కప్పు వేసి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చే రోగులకు వైద్య క్యాంపులు 108 షెల్టర్‌కు ఉపయోగపడే విధంగా చూడాలని పలువురు కోరుతున్నారు.

ప్రజాసమస్యల పరిష్కారంలో తోడుగా నిలబడాలి



- తెలంగాణ జనసమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధర్మార్జున్

నవతెలంగాణ-సూర్యాపేట

ప్రతి తెలంగాణ జన సమితి కార్యకర్త ప్రజాసమస్యల పరిష్కారంలో ప్రజలకు తోడుగా ఉంటూ ప్రభుత్వం ద్వారా రావలసిన అన్ని సంక్షేమ పథకాలు అందేట్లుగా చూడాలని తెలంగాణ జన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధర్మార్జున్ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. శుక్రవారం పార్టీ స్థానిక పట్టణ కార్యాలయంలో జరిగిన నియోజకవర్గ సమన్వయ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. పార్టీ నిర్ణయం మేరకు సెప్టెంబర్ 1 నుండి 25లోపు నియోజకవర్గంలో పెద్ద ఎత్తున సభ్యత కార్యక్రమాన్ని చేపట్టి బలమైన పార్టీ నిర్మాణానికి కృషి చేయాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా పార్టీ అధ్యక్షులు గట్ల రమాశంకర్, యువజన సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు రైతు జన సమితి జిల్లా అధ్యక్షులు పానుగోటి సూర్యనారాయణ, పార్టీ మండలాల అధ్యక్షులు కొల్లు కృష్ణారెడ్డి, సుమన్ నాయక్, పలికి రాజు, ఎస్సీ సెల్ జిల్లా కన్వీనర్ బచ్చుల కొర గోపి, లీగల్ సెల్ నాయకులు శ్రీనివాస్,సతీష్, విద్యార్థి జనసమితి జిల్లా అధ్యక్షులు బొమ్మగాని వినయ్ గౌడ్, పట్టణ మైనార్టీ సెల్ కన్వీనర్ ఫరీరుద్దీన్, ఎస్టీ సెల్ జిల్లా కార్యదర్శి మల్సూర్ నాయక్, శ్రీను నాయక్, మధుసూదన్ రెడ్డి గోపి, యాకూబ్ రెడ్డి, జగన్ పాల్గొన్నారు.

పుస్తక ప్రదర్శనశాలను సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-కోదాడరూరల్

పట్టణంలోని పబ్లిక్ క్లబ్ ఆడిటోరియంలో ఏర్పాటు చేసిన నవతెలంగాణ పుస్తక ప్రదర్శనశాలను సద్వినియోగం చేసుకోవాలని బుక్ హౌస్ ఉమ్మడి నల్గొండ జిల్లా ఇన్‌చార్జ్ రఘువరన్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పుస్తక ప్రదర్శనశాల సెప్టెంబర్1 తేదీ వరకు ఉంటుందని తెలిపారు. ప్రతిభ బ్లూమ్స్ హైస్కూల్ స్టూడెంట్స్ పుస్తక ప్రదర్శనను సందర్శించారు. పుస్తక ప్రదర్శనశాలలో సాహిత్యానికి సంబంధించిన పుస్తకాలు, తెలంగాణ ఉద్యమ చరిత్ర, స్వాతంత్ర సమరయోధుల చరిత్రలు, అనేక పుస్తకాలు సరసమైన ధరలకు విక్రయిస్తున్నట్లు తెలిపారు. కావున ఈ పుస్తక ప్రదర్శన శాలనూ పట్టణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ షేక్ అలీ, టీచర్స్, పుస్తక ప్రదర్శనశాలను తిలకించారు.

విజృంభిస్తున్న విష జ్వరాలు

నవతెలంగాణ-మునగాల

గత నెల రోజులుగా మండలంలో విషజ్వరాలు విజృంభిస్తున్నాయి. వేలది మంది రోగాలు పాలైనా పట్టించుకునే దిక్కే లేకుండా పోయిందని బాధిత రోగులు ఆరోపిస్తున్నారు. తూతూ మంత్రంగా ఫీవర్ సర్వేలు నిర్వహించి చేతులు దులుపు కుంటున్నారానే విమర్శలు వినిపిస్తున్నాయి. మండల వ్యాప్తంగా ప్రతి ఇంటిలో జ్వరం పీడుతున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. నేటి వరకు జిల్లా అధికారులు గ్రామాల ను సందర్శించక పోవటం ఏమిటి ప్రశ్నిస్తున్నారు. రేపాల మునగాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ఆధ్వర్యంలో గ్రామాలలో వైద్య శిబిరాలు ఏర్పాటుచేసి ఆర్ఎంపి వైద్యుల భారీన పడకుండా చూడాలని తెలుపుతున్నారు. తక్షణమే గ్రామాల్లోని ప్రత్యేక అధికారులు స్పందించి వైద్య శాఖ ఆధ్వర్యంలో మండల వ్యాప్తంగా వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.

జీపీ కార్మికులకు పెండింగ్ వేతనాలుచెల్లిచాలి

నవతెలంగాణ-మఠంపల్లి

గ్రామపంచాయతీ కార్మికుల పెండింగ్ ఇతను చెల్లించాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీలం శ్రీను అన్నారు. శుక్రవారం పెదవీడులో గ్రామపంచాయతీ కార్మికుల మండల కమిటీ జరిగింది. కే సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో పారిశుద్ధ్య పనులు వేతనాలు రాక దుర్భర జీవితాన్ని గడుపుతున్నారన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోను కార్మికుల సమస్యలు తీరలేదు అన్నారు.ఈసమావేశంలో సిఐటి జిల్లా కమిటీ సభ్యుడు షేక్ రన్మియా, భూక్యా సైదా నాయక్, మామిడి అంజయ్య, గురవారెడ్డి, దేవానందం,ఇంటి రవి,సంతోష్, నాగలక్ష్మి , పాండు నాయక్, బాల సూరి, సత్తయ్య ,కోటేశ్వరావు,నాగుల మేర, కోటేశ్వరి ,రహీం తదితరులు పాల్గొన్నారు.

సెప్టెంబర్ 9న సింహగర్జన సభ

నవతెలంగాణ-చివ్వెంల

గిరిజనుల రిజర్వేషన్లు రక్షించాలని సెప్టెంబర్ 9న హైదరాబాదులోని ఇందిరాపార్కు వద్ద జరిగే గిరిజన సింహగర్జన సభను విజయవంతం చేయాలని సేవలాల్ సేన రాష్ట్రకో కన్వీనర్ ధరావత్ రాజేష్ నాయక్ జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్య నాగు నాయక్ పిలుపునిచ్చారు. శుక్రవారం మండల కేంద్రంలో సభ కరపత్రాలను విడుదల చేసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బద్రు నాయక్, ధరావత్ శివరాం నాయక్, భూక్య వెంకన్న నాయక్, సేవ్య నాయక్, రాజశేఖర్ నాయక్, హరీష్ నాయక్, రవి నాయక్, రాజేష్ నాయక్, దేవేందర్ నాయక్, పవన్ నాయక్, మహేష్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

రోగులకు బ్రెడ్లు, పండ్లు పంపిణీ

నవతెలంగాణ-తిరుమలగిరి

తెలంగాణ ఉద్యమకారుడు డాక్టర్ చెరుకు సుధాకర్ పుట్టినరోజును పురస్కరించుకొని శుక్రవారం తిరుమలగిరి మున్సిపల్ కేంద్రంలోని భవాని నర్సింగ్‌హోమ్‌లో రోగులకు బ్రెడ్ మరియు పండ్లను పంపిణీ చేశారు. ఈ సంధర్భంగా చెరుకు సుధాకర్ యువసేన నాయకులు బొడ్డు రమేష్ మాట్లడారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు పొరెళ్ళ విప్లవ కుమార్ పాల్గొన్నారు.

ఓటర్ నమోదులో తప్పుల్లేకుండా చూడాలి

- ఆర్డీవో వేణుమాధవ్



నవతెలంగాణ-పెన్ పహాడ్

ఓటర్ నమోదులో తప్పులు లేకుండా చూడాలని ఆర్డీవో వేణుమాధవ్ అన్నారు. మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఓటర్ లిస్టు వార్డుల సవరణ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ గ్రామపంచాయితీ ఎన్నికల సందర్భంగా సెప్టెంబర్ 6 డ్రాప్ ఓటర్ లిస్ట్ తయారుచేసి వార్డుల క్రమంలో విభజన చేసి ఆన్లైన్ ప్రక్రియ పూర్తి చేయాలని బిఎల్ఓలకు, పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. నూతనంగా ఓటరుగా నమోదు చేసుకున్న వారి పేర్లు గతంలో వారి కుటుంబ సభ్యుల స్థానంలో వార్డులో ఉండే విధంగా చూసుకోవాలని ఆయన అన్నారు. పెరిగిన ఓటర్లను గతంలో ఉన్న వార్డులలో సవరణ చేయాలని ఓటర్ లిస్టు ఆన్లైన్లో పొందు పరచే క్రమంలో ఎలాంటి పొరపాట్లు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి తహసిల్దార్ ధరావతు లాలునాయక్, ఎంపిడిఓ జంజనాల వెంకటేశ్వర్లు, ఎంపీఓ దాసరి సంజీవ్, అన్ని గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, బిఎల్వోలు పాల్గొన్నారు.

విద్యుద్ఘాతంతో విద్యార్థినులకు అస్వస్థత

- త్రుటిలో తప్పిన ప్రమాదం

నవతెలంగాణ-తుంగతుర్తి

విద్యుత్ షాక్‌కు గురై గిరిజన గురుకుల బాలికలు అస్వస్థతతో ప్రభుత్వ ఆసుపత్రిలో చేరిన ఘటన మండల కేంద్రంలో శుక్రవారం చోటుచేసుకుంది. మండల కేంద్రంలోని గిరిజన గురుకుల బాలికల పాఠశాలలో ఏడవ తరగతి చదువుతున్న సాయి లహరి, ఐదవ తరగతి చదువుతున్న సాయి ప్రసన్నలు మధ్యాహ్నం రూమ్‌కి ఉన్న ఇనుప డోర్‌కు విద్యుత్ వైరు ఫెయిల్ అయి తగలడంతో విద్యుత్తు ప్రసారమైంది. విషయం తెలియని బాలికలు డోరును ముట్టుకోగానే ఇద్దరికీ విద్యుత్ షాక్ తగిలింది. దీంతో అక్కడే ఉన్న కరెంటు మెకానిక్‌తో పాటు పలువురు హుటా హుటున వెళ్లి వారిని రక్షించారు. దీంతో వారికి పెను ప్రమాదం తప్పింది. వెంటనే వారిని చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. వీరు ఇరువురు మండల పరిధిలోని దేవుని గుట్ట తండాకు చెందినవారు. ప్రస్తుతానికి వారికి ఎలాంటి ప్రమాదం లేదని వైద్యులు తెలిపారు. ఇటీవల పాఠశాలలో పలు మరమ్మతుల కోసం ప్రభుత్వం రూ.30 లక్షలు మంజూరు చేసింది. కాంట్రాక్టర్, ప్రిన్సిపాల్ నిర్లక్ష్యం వల్లనే ఈ ప్రమాదం జరిగిందని ఆరోపణలు వస్తున్నాయి.

గల్లంతైన వ్యక్తి ఆచూకి లభ్యం

నవతెలంగాణ-మునగాల



మునగాల సమీపంలో సాగర్ ఎడమ కాల్వలో కొట్టుకుపోయిన వ్యక్తి ఆచూకి లభించినట్లు ఎస్ఐ ప్రవీణ్ కుమార్ తెలిపారు. శుక్రవారం ఘటనకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. సూర్యాపేట జిల్లా ఆత్మకూరు(ఎస్) మండల కేంద్రానికి చెందిన గొట్టెముక్కల గోపాల్ రెడ్డి (42) లారీ ఓనర్ దీంతో ఆయన నివాసం కృష్ణా జిల్లా జగ్గయ్యపేటకు మార్చారు. అంతకు ముందు10 సంవత్సరాల పాటు కోదాడలో వున్నారు. ఈ నెల 28న తన స్వంత ఊరైన ఆత్మకూరుకు స్కూటిపై వెళ్ళాడు. తిరిగి మరునాడు జగ్గయ్యపేట వెళ్ళేందుకు బయలు దేరాడు. మార్గమధ్యంలో మునగాల వద్దకు రాగానే కాళ్ళు చేతులు ముఖం కడుగుకునేందుకు కాల్వలోకి దిగాడు. ప్రమాదవశాత్తు కాలు జారీ కాల్వలో కొట్టుకు పోయాడు. బంధువులు గాలింపు చర్యలు చేపట్టారు. శుక్రవారం చాకిరాల బ్రిడ్జి వద్ద మృతుడు తేలటం కనిపించింది. మృతునికి ఇద్దరు కుమార్తెలు వున్నారు. భార్య సరస్వతి పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ చెప్పారు.

టాడీ కార్పొరేషన్‌ను బలోపేతం చేయాలి

- కేజీకేఎస్ రాష్ట్ర అధ్యక్షుడు మేకపోతుల వెంకటరమణ



నవతెలంగాణ-సూర్యాపేట

కల్లుగీత కార్మికుల సంక్షేమం కోసం ఏర్పడిన టాడి కార్పొరేషన్‌కు తగిన నిధులు కేటాయించి ఉపాధి అవకాశాలు మెరుగుపరచాలని కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు మేకపోతుల వెంకటరమణ అన్నారు. శుక్రవారం స్థానిక టీఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యాలయంలో ఆ సంఘం జిల్లా అధ్యక్షులు ఎల్గూరి గోవిందు అధ్యక్షతన జరిగిన రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడారు. కల్లుగీత వృత్తిలో ప్రమాదాల నివారణకు ప్రభుత్వం చేస్తున్న కృషి అభినందనీయం అన్నారు. అయితే టాడి కార్పొరేషన్‌కు నిధుల కేటాయింపు సరిగా లేకపోవడంతో నిర్వీర్యమౌతుందన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లాలోనీ నందనంలో కోట్లాది రూపాయలు ఖర్చు పెట్టి తెచ్చిన యంత్రాలు, కట్టిన భవనం నిరుపయోగంగా ఉంటుందన్నారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రాష్ట్రంలోని వృత్తి చేసే వారందరికీ ప్రమాద నివారణకు సేఫ్టీ కిట్టులు త్వరగా అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. అక్టోబర్‌లో గీత కార్మికులతో రాష్ట్ర సదస్సు హైదరాబాదులో నిర్వహిస్తామన్నారు. అనంతరం కల్లుగీత కార్మిక సంఘం కండువాలు, జెండాలు సీనియర్ నాయకులు చింతల మల్లేశం గౌడ్ అన్ని జిల్లాల వారికి ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి మడ్డి అంజిబాబు, రాష్ట్ర ఉపాధ్యక్షులు వి. వెంకట నరసయ్య, గౌని వెంకన్న, గాలి అంజయ్య, రాష్ట్ర కార్యదర్శులు యస్ రమేష్ గౌడ్, బూడిద గోపి, బండ కింది అరుణ్, గాలి అంజయ్య, బోడపట్ల సుదర్శన్, కొండ వెంకన్న ,రాగి కృష్ణయ్య, యమగాని వెంకన్న, గౌని వెంకన్న, గుణగంటి మోహన్, వీరస్వామి, లచ్చన్న, అబ్బగాని బిక్షం, తుమ్మల సైదయ్య, గుణగంటి కృష్ణ, ఉయ్యాల నగేష్, బత్తుల జనార్ధన్, బాలగాని రేణుక ,కొండ కర్ణాకర్ ,అంబాల శ్రీనివాస్ ,బట్టిపల్లి నాగ మల్లయ్య, కారింగుల సైదమ్మ ,బోడ సైదులు, గుండగాని శ్రీనివాస్ పాల్గొన్నారు.

పాముకుంట ఉన్నతపాఠశాలలో వైద్యశిబిరం

నవతెలంగాణ-రాజపేట

రాజపేట మండలం పాముకుంట ఉన్నత పాఠశాలలో హైదరాబాద్‌కు చెందిన అశ్రయ్-అకృతి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులందరికీ చెవి, ముక్కు, గొంతుకు సంబంధించి వినికిడి పరీక్షలు, ఇతర ఆరోగ్యపరీక్షలు శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎస్, పీఎస్ పాముకుంట, పీఎస్ కాషాగూడ విద్యార్థులందరికీ పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఈఎన్‌టి నిపుణులు , ఆడియాలజిస్టులు, మానసికవైద్యులు పాల్గొన్నారు.



గుట్టలో సామూహిక వరలక్ష్మీవ్రతం

నవతెలంగాణ-యాదగిరిగుట్ట

యాదగిరి శ్రీలక్ష్మీనరసింహస్వామి దేవస్థానం ఆధ్వర్యంలో సామూహిక వరలక్ష్మీ వ్రతాలను శుక్రవారం నిర్వహించారు.ఆలయ చైర్మెన్ నరసింహమూర్తి, ఈవో భాస్కర్‌రావు.ప్రత్యేక పూజలు చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. సుమారు 200 మంది మహిళా భక్తులు వరలక్ష్మీవ్రతాలు నిర్వహించుకుని మొక్కులు చెల్లించుకున్నారు.



ఉమ్మడి నల్లగొండ జిల్లాను సస్యశ్యామలం చేస్తా

- రాష్ట్ర భారీ నీటిపారుదల, సివిల్ సప్లై శాఖల మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్



భువనగిరి పార్లమెంటు నియోజకవర్గ పరిధిలో, ఉమ్మడి జిల్లాలో సాగునీటి కాలువలను పూర్తి చేసి సస్యశ్యామలం చేస్తామని రాష్ట్ర నీటి పారుదల శాఖ, సివిల్ సప్లై శాఖల మంత్రి ఎన్.ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. శుక్రవారం భువనగిరిలో జరిగిన భువనగిరి పార్లమెంటు నియోజకవర్గ స్థాయి నీటిపారుదల శాఖ పనులపై ఆయన రాష్ట్ర రెవెన్యూ సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తో కలిసి హాజరయ్యారు. హెలిపాడ్ వద్ద మంత్రులకు ప్రభుత్వ విప్, ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య, భువనగిరి ఎంపీచామల కిరణ్‌కుమార్‌రెడ్డి, ఎమ్మెల్సీ చింతపండు నవీన్‌కుమార్, భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్‌రెడ్డి, జనగాం శాసనసభ్యులు పల్లా రాజశేఖర్‌రెడ్డి, తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్, నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం, మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మల్రెడ్డి రంగారెడ్డి, కలెక్టర్ హనుమంతు కే.జెండగే, డిప్యూటీ పోలీస్ కమిషనర్ రాజేష్ చంద్ర, మున్సిపల్ కమీషనర్ పోతాంశెట్టి వెంకటేశ్వర్లు స్వాగతం పలికారు. అనంతరం అనాజిపురం శివారులోని బునాదిగాని కాలువను మంత్రి శాసనసభ్యులతో కలిసి పరిశీలించారు. పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా భువనగిరి పార్లమెంట్ పరిధిలోని సాగునీటి పారుదల ప్రాజెక్టుల పనులను వివరించారు. అనంతరం నిర్వహించిన సమీక్షా సమావేశంలో మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మాట్లాడారు.బునాదిగాని కాలువకు రూ.269 కోట్లు, పిల్లాయిపల్లి కాలువకు రూ.86 కోట్లు, ధర్మారెడ్డికాలువకు రూ.133 కోట్ల అవసరమన్నారు. సాగునీటి ప్రాజెక్టుల కోసం అవసరమైన భూసేకరణను శాసనసభ్యులు పూర్తి చేయాలని కోరారు.పదేండ్లలో అనాలోచిత విధానాలతో లక్షా80 వేల కోట్లు ఖర్చు చేశారని, మన ప్రభుత్వం వచ్చాక పాత కొత్త కాలువల విభేదాలు లేకుండా అన్ని ప్రాజెక్టులను తక్కువ ఖర్చుతో ఎక్కువ ఆయకట్టు సాగులోనికి వచ్చే విధంగా చేస్తామన్నారు. బునాదిగాని, పిల్లయిపల్లి, ధర్మారెడ్డి కాలువలకు ఖచ్చితమైన హామీ ఇస్తున్నామని, ఎన్ని నిధులైన మంజూరు చేస్తామన్నారు.ముఖ్యమంత్రి ఆలోచన మేరకు హైదరాబాద్ మూసి ప్రక్షాళన చేస్తామని అన్నారు. శాసనసభ్యులు భూసేకరణ వెంటనే చేస్తే ఒక సంవత్సరంలో పనులు పూర్తి చేయవచ్చని అన్నారు. దేవాదుల ప్రాజెక్టుపై సమీక్షించామన్నారు.భవిష్యత్‌లో భువనగిరి ప్రాంతానికి దేవాదుల నుండి లక్షల ఎకరాలకు సాగునీళ్లు వస్తాయని, దేవాదుల ప్రాజెక్టుకు అధిక ప్రాధాన్యత ఇచ్చి రెండేళ్లలో పూర్తి చేస్తామని తెలిపారు. మేడిగడ్డ కూలడం అతి పెద్ద దుఃఖపూరిత విషయమని, మేడిగడ్డ, సుందిళ్ల, అన్నారం ప్రాజెక్టుల పరిస్థితి భవిష్యత్తులో ప్రశ్నార్థకంగా ఉందని అన్నారు. లిఫ్ట్ ఇరిగేషన్లు, చెక్ డాములు పూర్తి చేస్తామని తెలియజేస్తూ చెరువులను ఆక్రమిస్తే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు.మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ.. ఇందిరమ్మ రాజ్యం వచ్చి 8 ఎనిమిది నెలలు పూర్తయ్యాయన్నారు.2026 మార్చి నాటికి దేవాదుల ప్రాజెక్టును పూర్తి చేసి సోనియా గాంధీతో ప్రారంభోత్సవం చేసి జాతికి అంకితం చేస్తామన్నారు.రాబోయే 45 రోజుల లోపు రాష్ట్రంలో ఇందిరమ్మ ఇండ్లకు నిర్మాణానికి ముగ్గుబోయడం జరుగుతుందని తెలిపారు. ధరణి ప్రక్షాళన చేస్తామని, ల్యాండ్ రెవెన్యూ చట్టాన్ని దేశంలోనే రోల్ మోడల్ గా చేస్తామని అన్నారు.ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మాట్లాడుతూ సాగునీటితో ఆలేరు, భువనగిరి ప్రాంతాలను అభివృద్ధి చేయాలని కోరారు. గత పది ఏళ్లలో ఏ ప్రాంతానికి కూడా నీళ్లు ఇవ్వలేదని, గంధమల్ల, బునాదిగాని కాలువ, దేవాదుల, టపాస్ పల్లి కాలువలు త్వరితగతిన పూర్తి చేయాలి. 54,000 ఎకరాలకు నీరు అందించే 1.4 టీఎంసీల నిలువ కలిగిన గంధమల్లను 575కోట్లతో, నవాబ్ పేట కాలువ 148 కోట్లతో పూర్తి చేయాలని, టపాస్ పల్లికి నీరు అందిస్తే రాజపేట సస్యశ్యామలం అవుతుందన్నారు. కొండపోచమ్మ సాగర్ ద్వారా ఇంకా 20 చెరువులు నింపే అవకాశం ఉందని, ఆ పనులు చేపట్టాలని, యాదగిరిగుట్ట గండి చెరువుకు కూడా నీరివ్వాలని కోరారు.భువనగిరి ఎంపీ చామలకిరణ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ ఈ మూడు కాలువలకు సంబంధించి చివరి వరకు కాలువలు పెంచితే దీర్ఘకాలం ఉపయోగకరంగా ఉంటాయని, భూసేకరణ జరిగితేనే ప్రాజెక్టులు ఫలిస్తాయని, అందుకోసం భూసేకరణకు శాసనసభ్యులు కలిసి కృషి చేయాలని కోరారు.శాసనమండలి సభ్యులు చింతపండు నవీన్ కుమార్ మాట్లాడుతూ... ప్రధానంగా గంధమళ్ల ప్రాజెక్టుకు నిధులు కేటాయించినందుకు మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. ఫ్లోరైడ్ ఇంకా ఉన్నదని నివేదికలు చెబుతున్నాయని, మూసి వ్యర్థాల వలన అనారోగ్యాలు, మానవాళికి ముప్పు వస్తున్నదని, గంగా ప్రక్షాళన తైపులో మూసి ప్రక్షాళన చేయాన్నారు.భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ ఈ మూడు కాలువలకు సంబంధించి నిధులు మంజూరు చేసినందుకు మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. కాలువల పనులు వెడల్పు చేస్తున్నారని, తద్వారా ఏడు రెట్ల నీళ్లు అధికంగా వచ్చే అవకాశం ఉందని, మంచి కాంట్రాక్టర్లను నియమించి పనులను త్వరగా పూర్తి చేయాలని, అలీనగర్, భీమలింగం కెనాల్, బొల్లెపల్లి వంటి చిన్న కాలువలు కూడా చేపట్టాలని కోరారు. బస్వాపూర్ 90 శాతం పూర్తి అయిందని, దాని కింద తిమ్మాపూర్, బస్వాపూర్ నిర్వాసితులకు ఆర్‌ఓఆర్ కింద నష్టపరిహారం నిధులు ఇవ్వాలని కోరారు.మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ నేను గతంలో ఎంపీగా ఉన్నప్పుడు రైతాంగం మేలు కోసం అనేక పనులు చేశానన్నారు. గత ప్రభుత్వం పదేండ్లకాలంలో కాళేశ్వరం ప్రాజెక్టు పేరు మీద రూ.లక్ష కోట్లు ఖర్చు చేయడం జరిగిందని, కానీ ఒక్క రూపాయి కూడా ఈ ప్రాంతానికి ఖర్చు పెట్టలేదని ఆరోపించారు. ఈ ప్రాంతానికి కృష్ణా, గోదావరి లేదని, బస్వాపూర్ ద్వారా గోదావరి జలాలు వస్తే రైతులకు న్యాయం చేసిన వారమవుతామని తెలిపారు.మూసి వలన ఇక్కడ కాలుష్యం పెరిగిందని, ఈ ప్రాంత ప్రజల ఆరోగ్యం దృష్టిలో ఉంచుకొని మంత్రిగారు వ్యక్తిగతంగా సాగునీటికి కృషి చేయాలని కోరారు. కాలువల వెడల్పు పనుల ద్వారా పిల్లాయిపల్లి కాలువ 56వేల ఎకరాలకు, అలాగే ధర్మారెడ్డి కాలువను 30 వేల ఎకరాలకు పెంచవచ్చని అన్నారు. ఇందుకోసం దూరదృష్టితో తిరిగి డిజైన్లను తయారు చేయాలని, బునాదిగాని కాలువ, ధర్మారెడ్డి కాలువల వెడల్పు, లైనింగ్ స్ట్రక్చర్స్ చేస్తే ఎక్కువ మంది రైతులకు న్యాయం కలుగుతుందని అన్నారు. మూసి వలన ఈ ప్రాంత వాసులు నష్టపోతున్నారని, దీనికి చర్యలు తీసుకోవాలని, గత ప్రభుత్వంలో 10 శాతం పనులు కూడా కాలేదన్నారు.డిండి లిఫ్ట్ ద్వారా మునుగోడుకు నీరు అందించాలని కోరారు.ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మల్రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ.. శివన్నగూడెం ప్రాజెక్టు ద్వారా నాలుగు మండలాలకు సంబంధించిన సాగునీటి పనులు పూర్తి చేయాలని కోరారు.నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం మాట్లాడుతూ నకిరేకల్ నియోజకవర్గం 80 శాతం మూసీకిందనే ఉందని, ధర్మారెడ్డి, పిల్లాయిపల్లి, రాచకొండ కాలువలే ఆధారమన్నారు.ఇప్పటివరకు సరైన వర్షాలు కూడా పడలేదని, ఐటిపాముల లిఫ్టు పనులు రూ.100 కోట్లతో చేపట్టాలని, బ్రాహ్మణవెల్లెంల ప్రాజెక్టు ద్వారా 61వేల ఎకరాలకు నీరందుతుందన్నారు.అందుకు రూ.250 కోట్లు అవసరమని తెలిపారు. పానగల్లు నుండి ఐటిపాములకు నీళ్లు వస్తే చెరువులు నింపవచ్చని, కాబట్టి సాగు నీరు విడుదల చేయాలని కోరారు.తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు మాట్లాడుతూ బునాదిగాని కాలువ పనులకు రూ.269 కోట్లు కేటాయించినందుకు మంత్రికి ధన్యవాదాలు తెలిపారు. ఆసిఫ్ నహర్ కాలువకు 5 కోట్లు కేటాయించాలని, ఎస్.ఆర్.ఎస్.పి కాలువ వదిలి చెరువులు నింపాలని కోరారు.కేతిరెడ్డి ప్రాజెక్ట్ కాలువ తీస్తే 8 గ్రామాలలో 30 వేల ఎకరాలకు సాగునీరు వస్తుందన్నారు.అమ్మనబోలు నుండి చిత్తలూరు వరకు 5 చెక్ డ్యాములు ఏర్పాటు చేస్తే దాదాపు లక్ష ఎకరాలు సాగులోకి వస్తుందన్నారు. రుద్రమచెరువును రిజర్వాయర్ చేయాలని,శాలిగౌరారం, మాదారం, ఇటికిలపాడు ప్రాజెక్టు పనులను పూర్తి చేయాలి. ఎస్సారెస్పీ 27 కిలోమీటర్ల లైనింగ్ కూడా పూర్తి చేయాల్సి ఉంది. రైతు క్షేమం కోరే ప్రభుత్వానికి అండగా రైతుల నుండి భూసేకరణకు శాసనసభ్యులమంతా కృషి చేస్తామన్నారు.జనగామ శాసనసభ్యులు పల్లా రాజేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ ధర్మసాగర్ నుండి గండిరామారం లిఫ్ట్ పనులు చేయాలని, 90 వేల ఎకరాలకు నీళ్లు వస్తాయని,రూ. 207 కోట్లతో పనులు చేయవచ్చునని, 500 చెరువులను కూడా నింపవచ్చని, నిధులను మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ హనుమంతు కే.జెండగే, డీసీపీ రాజేష్‌చంద్ర, ఇరిగేషన్ శాఖ అధికారులు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

అంబేద్కర్ విగ్రహానికి ఘనంగా భూమి పూజ

నవతెలంగాణ-రాజపేట



మండలంలోని పారుపల్లి గ్రామంలో భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి జై భీమ్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం భూమిపూజ నిర్వహించారు.అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలని, ఆయన నడిచిన మార్గంలోనే పయనించాలని సమావేశానికి హాజరైన వక్తలు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో స్థానిక తాజా మాజీ సర్పంచ్ ఎడ్ల స్వరూప రామచంద్రారెడ్డి, తాజా మాజీ ఎంపీటీసీ రాపోలు కవిత తిరుపతిరెడ్డి, బీసీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జూకంటి ప్రవీణ్‌కుమార్, మోత్కుపల్లి ప్రవీణ్, జై భీమ్ యూత్ అధ్యక్షులు మోత్కుపల్లి నవీన్ కుమార్, పాల చైర్మన్ జూకంటి వీరయ్య, సీతాలవీరయ్య, కాల నర్సింహులు, బాలయ్య, భూపతి వెంకటేష్, బాలరాజు, కిషన్,టీ.రాజు, సుధాకర్, మహేందర్, మహేష్, బాలరాజ్, సిద్దులు భాను , శ్రీకాంత్, పరమేష్, తదితరులు పాల్గొన్నారు.

పేద విద్యార్థులకు ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-రామన్నపేట



తొలి, మలి తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమ నాయకుడు,బీఆర్ఎస్ మాజీ రాష్ట్ర పొలిట్ బ్యూరో సభ్యులు డాక్టర్ చెరుకు సుధాకర్ 64వ జన్మదినాన్ని పురస్కరించుకొని శుక్రవారం మండల కేంద్రంలోని సీపీఎస్(బాలురప్రాథమిక పాఠశాల) పేద విద్యార్థులకు తెలంగాణ ఉద్యమ నేత, బీఆర్ఎస్ జిల్లా ఉపాధ్యక్షులు ఎస్.కె చాంద్ అందజేశారు. ఈ సందర్భంగా చెరుకు సుధాకర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎం.సైదులు, డి.నర్సింహ, సురేఖ, స్నేహలత తదితరులు పాల్గొన్నారు.

ప్రయాణికుల సౌకర్యార్థం పలు రైళ్లు నిలపాలి

- ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి

నవతెలంగాణ-ఆలేరుటౌన్



ప్రయాణికుల సౌకర్యార్థం ఆలేరు జనగామ భువనగిరి స్టేషన్లలో పలు రైలును ఆపాలని కోరుతూ భువనగిరి ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్‌తో సమావేశమయ్యారు.పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని ఆలేరు, జనగామ, భువనగిరి స్టేషన్ లలో అదనపు హాల్టింగులు ఫ్రీక్వెన్సీ ని పెంచాలని చామల అభ్యర్థించారు.భువనగిరి లోక్‌సభ నియోజకవర్గ పరిధిలో ట్రైన్స్ హాల్టింగ్‌లు ఫ్రీక్వెన్సీని పెంచాలని, రైలు నం 12764 పద్మావతి ఎక్స్‌ప్రెస్ జిల్లాకేంద్రమైన భువనగిరిలో ఆగాలని, ఈ రైలును అందుకోవడానికి చాలా మంది ప్రజలు ప్రయాణికులు 70 కి.మీ ప్రయాణించాల్సి వస్తుందని కోరారు. మచిలీపట్నం నుండి బీదర్ రైలునెంబరు 12749 ఆగదు (మచిలీపట్నం ఎక్స్‌ప్రెస్) భువనగిరి, ఆలేరు, జనగామ స్టేషన్‌లలో నిలపాలని, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని వివరించారు. కాకతీయ ట్రైన్ భువనగిరి స్టేషన్ ఉదయం 8 గంటలకు చేరుకోవడానికి పాత సమయం కావాలని,ప్రస్తుతం 3 స్టేషన్లకు (జనగామ, ఆలేరు, భువనగిరి) ఉదయం 10 నుంచి 11 గంటల మధ్య వస్తుంది, ఈ మూడు స్టేషన్లకు ఉదయం 7–8 గంటలకు రావాలని కోరారు. రైలు నం: 67264 సికింద్రాబాద్ నుండి వరంగల్ వరకు పుష్‌పుల్ రైలును పొడిగించాలని విజ్ఞప్తి చేశారు.

ఆలేరు బ్లాక్ జాయింట్ మండల లెవెల్ బ్యాంకర్ కమిటీ సమావేశం

నవతెలంగాణ-యాదగిరిగుట్టరూరల్



యాదగిరిగుట్ట ఎంపీడీఓ కార్యాలయంలో శుక్రవారం, ఆలేరు బ్లాక్ జాయింట్ మండల లెవెల్ బ్యాంకర్ కమిటీ సమావేశం నిర్వహించారు. లీడ్ బ్యాంక్ యాదాద్రి భువనగిరి మేనేజర్ శివ రామకృష్ణ అధ్యక్షతన నిర్వహించారు.లీడ్ బ్యాంక్ మేనేజర్ శివ రామకృష్ణ మాట్లాడుతూ పంట రుణమాఫీకి సంబంధించిన గాని ప్రజాప్రయోగ ప్రభుత్వ పథకాలకు సంబంధించిన ప్రయోజనాలను అర్హులైన లబ్దిదారులకు సకాలంలో అందించే ప్రయత్నం చేయాలని సూచించారు. డీపీఎహెచ్‌ఓ జేడీకృష్ణ, అడిషనల్ డీఆర్‌డీఓ శ్రీనివాస్ వివిధ ప్రభుత్వ పథకాలకు సంబంధించిన అంశాలను వివరించారు.ఈ సమావేశంలో నాబార్డ్ డీడీఎం వినయ్‌కుమార్, ఎస్‌సీ కార్పొరేషన్ ఈడీ శ్యాంసుందర్, ఎంపీడీఓ నవీన్‌కుమార్, అడిషనల్ డీఆర్‌డీఏ శ్రీనివాస్, ఏడీఏ శాంతి నిర్మల,అన్ని బ్యాంకర్లు, అధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

మహిళా సంక్షేమానికి పెద్దపీట

- ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

నవతెలంగాణ-బొమ్మలరామారం



మహిళలను అన్ని రంగాల్లో అభ్యున్నతి పొందడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు.మండలంలోని గోవింద్‌తండాలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు ధీరావత్ రాజేష్‌నాయక్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత కుట్టుమిషన్ శిక్షణాకేంద్రాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. మనుషుల్లో సేవగుణం అవలంబించుకోవాలని రాజేష్‌నాయక్ లాంటి సేవాగుణం అన్ని గ్రామాల్లో తండాల్లో ప్రతి ఒక్కరూ అవలంబించుకోవాలన్నారు.సుమారు రూ.1.50లక్షల వ్యయంతో పది కుట్టుమిషన్లను తీసుకొచ్చి తండాల్లో ఉన్న నిరుద్యోగ మహిళలకు ఉచిత శిక్షణా కార్యక్రమం నిర్వహించడం సంతోషకరమన్నారు.అనంతరం ఎంపీడీఓ కార్యాలయంలో వికలాంగులకు ఉచిత బస్‌పాస్‌లను అందజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు మల్లేశం, వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీరాములనాయక్ , మహిళా అధ్యక్షురాలు సునీత,మాజీ జెడ్పిటిసి చీర్ల రాజేశ్వర్ యాదవ్, రాజు నాయక్, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ రామిరెడ్డి, శ్రీ కృష్ణ యాదవ సంఘం మండల అధ్యక్షులు ఈశ్వర్ యాదవ్, రాజేష్ పైలెట్, చీర సత్యనారాయణ,నాయకులు హనుమంత్ సుర్వి, భిక్షపతి,రమేష్, రవీందర్, సీతారాం, లచ్చీరాం, రవీందర్, సుర్వినాయక్, మంగి, సురేష్, ముని పాల్గొన్నారు.

జిల్లాలో హైడ్రాను అమలు చేయాలని వినతి

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

జలవనరుల ఆక్రమణలను తొలగించేందుకు రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ఏర్పాటు చేసిన హైడ్రాను యాదాద్రి భువనగిరి జిల్లాలో అమలు చేయాలని కోరుతూ శుక్రవారం జిల్లాకేంద్రంలోని ఓ ప్రైవేట్ పాఠశాల ఆవరణలో జరిగిన భువనగిరి పార్లమెంట్ పరిధిలోని కాలువ పనుల సమీక్ష సమావేశం అనంతరం భువనగిరి మాజీ మున్సిపల్ చైర్మెన్ బర్రె జహంగీర్ రాష్ట్ర ఇరిగేషన్, భారీ నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అక్రమ కట్టడాలను కూల్చివేస్తూ, ప్రభుత్వ స్థలాలను కాపడుతున్న హైడ్రా పనితీరు చాలా బాగుందని పేర్కొన్నారు. ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తుందని, హైడ్రాను ఏర్పాటు చేసినందుకు ప్రజలు స్వాగతిస్తున్నారన్నారు. భవిష్యత్ తరాల కోసం, ప్రభుత్వ స్థలాల పరిరక్షణ, చెరువులు, కుంటలు కబ్జా కాకుండా జాగ్రత్తలు తీసుకునేందుకు జిల్లాకేంద్రంతో పాటు నియోజకవర్గాల్లోని ఉన్న అన్ని గ్రామాల్లోనూ హైడ్రాను ఏర్పాటు చేయాలని కోరారు.



విద్యుద్దీపాలు ఏర్పాటు చేయాలి

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు మండలం కొలనుపాక గ్రామం 7 వ వార్డు ఉప్పుగడ్డ ,ముదిరాజు స్టాచ్ దగ్గరలో మూడు నెలలుగా విద్యుద్దీపాలు వెలగడం లేదని కాలనీవాసులు తెలిపారు.శుక్రవారం వారు విలేకర్లతో మాట్లాడారు.గ్రామ కార్యదర్శి, అధికారులు విద్యుద్దీపాలను ఏర్పాటు చేసి, సమస్యను పరిష్కరించాలని కోరారు.

సమర్థవంతమైన కార్యవర్గాన్ని ఏర్పాటు చేస్తాం

- పద్మశాలీ సంఘం రాష్ట్ర అధ్యక్షులు వల్లకాటి రాజ్‌కుమార్

నవతెలంగాణ-ఆలేరుటౌన్



పద్మశాలీల హక్కుల సాధనకు సమాజవంతమైన రాష్ట్ర కార్యవర్గాన్ని ఎన్నుకుంటామని తెలంగాణ పద్మశాలి సంఘం రాష్ట్ర అధ్యక్షులు వల్లకాటి రాజ్‌కుమార్ అన్నారు. మండల కేంద్రంలో శుక్రవారం కేజేఎస్ గార్డెన్‌లో పద్మశాలి సంఘం పట్టణ కమిటీ నూతన కార్యవర్గంతో తెలంగాణ చేనేత ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు రాపోలు వీరమోహన్‌తో కలిసి ప్రమాణ స్వీకారోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా పద్మశాలి సంఘం గ్రామ, మండల, పట్టణ, జిల్లా కమిటీల ఎన్నికలు నిర్వహిస్తామన్నారు.ప్రతి ఒక్కరూ సభ్యత్వంతీసుకోవాలని కోరారు. ప్రతి గ్రామంలో ప్రతి వార్డులో వార్డు సభ్యులుగా సర్పంచులుగా, ఎంపీటీసీలుగా పద్మశాలీలు పోటీలో నిలవాలన్నారు.భవిష్యత్‌లో పద్మశాలీల సమస్యల పరిష్కారం కొరకు ప్రభుత్వం కార్పొరేట్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. సమస్యల పరిష్కారం కోరుతూ ధర్నాలు, రాస్తారోకోలకు పిలుపునిస్తామన్నారు.పూర్వపు అధ్యక్షులు బింగి నరసింహులు నాలుగో ఘనంగా సన్మానించారు. పద్మశాలి సంఘం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్ర, జిల్లా అధ్యక్షులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. పద్మశ్రీ అవార్డు గ్రహీత చింతకింది మల్లేశం, సంఘ ప్రముఖులు పలువురు మాట్లాడారు.సమావేశానికి పద్మశాలి సంఘం రాష్ట్ర నాయకులు ఆడెపు బాలస్వామి అధ్యక్షత వహించారు. పట్టణ పద్మశాలి సంఘం ఆలేరు నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవం పట్టణ పద్మశాలి సంఘం, పద్మశాలి యువజన సంఘం నూతన కార్యవర్గ కమిటీ పట్టణ పద్మశాలి సంఘం నూతన అధ్యక్షులు పాశికంటి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి చిక్క శ్రవణ్‌కుమార్, కార్యవర్గ సభ్యులు అభివృద్ధికి సంఘటితంగా పనిచేద్దామని ప్రమాణం చేశారు.నూతన కార్యవర్గానికి ప్రముఖ ఆధ్యాత్మికవేత్త డాక్టర్ వంగపల్లి అంజయ్యస్వామి,పుట్టావ్ బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు పుట్ట మల్లేశం, పత్తి వెంకటేష్ పలువురు నాయకులు శుభాకాంక్షలు తెలుపుతూ శాలువా కప్పి అభినందించారు.ఈ సమావేశంలో బింగి నరసింహులు, బేతి రాములు, ఆడెపు బాలస్వామి, కందగట్ల నరేందర్, ఎలగందుల సురేష్, గుజ్జ అశోక్, భేతి శ్రీనివాస్, చిట్టిమల్ల వెంకటేశం, చింతకింది సిద్దులు, రేగోటి వెంకటేశం, మెరుగు కృష్ణ, మంగళపల్లి వెంకటేష్ , దూడం లక్ష్మీనారాయణ, మెరుగు శ్రీధర్ పాసికంటి శ్రీనివాస్, గిరి, ఆడెపు రాములు, బేతి బాలరాజు, కటకం మల్లేష్, చింతకింది మార్కండేయ, ఆడెపు పురుషోత్తం, దూడంమధు, భోగ సంతోష్, భోగ శివ, కటకం లక్ష్మణ్, రచ్చ కావ్యశ్రీ, పాము అనిత, చింతకింది కీర్తి,శైలజ, రేగోటి కళావతి, మంజుల, రేణుక, కవిత, లాస్య పాల్గొన్నారు.

విషజ్వరాలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నా పట్టించుకోరా..?

నవతెలంగాణ-మోత్కూర్

డెంగ్యూ, మల్లేరియా, విషజ్వరాలతో మారుమూల ప్రాంతంలో తల్లడిల్లుతున్నారని,అయినా ప్రభుత్వం ఎందుకు పట్టించుకోవడం లేదని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బొల్లు యాదగిరి ప్రశ్నించారు.శుక్రవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ జ్వరాలతో బాధపడుతున్న ప్రజల్ని కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోవట్లేదన్నారు. వెంటనే మారుమూల ప్రాంత గ్రామాలలో హెల్త్ క్యాంపులు ఎమర్జెన్సీగా నిర్వహించాలన్నారు.ప్రభుత్వాస్పత్రుల్లో డాక్టర్లు వైద్యం సక్రమంగా లేకపోవడం, మందులు లేకపోవడంతో ప్రజలు నానాఇబ్బందులు పడుతున్నారన్నారు.

డయాగ్నోస్టిక్ సేవలపై ఒక్కరోజు శిక్షణ

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ 14 రకాల డయాగ్నోస్టిక్‌సేవలలో భాగంగా జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో శుక్రవారం ఒక్కరోజు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డిప్యూటీ డీఎంహెచ్‌ఓ డాక్టర్ శిల్పిని మాట్లాడారు.ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ ప్రోగ్రాంలో భాగంగా ఈ ఒక్కరోజు శిక్షణా కార్యక్రమం నిర్వహించామన్నారు.హెచ్ఐవీ, ఎయిడ్స్ వ్యాధిగ్రస్తుల రోగుల స్క్రీనింగ్, కౌన్సిలింగ్ సేవలు అందించడానికి, జిల్లాలోని అన్ని పల్లె దవాఖానలలో పనిచేస్తున్న మీడ్ లెవెల్ హెల్త్‌ప్రొవైడర్లు, డాక్టర్లకు సూచనలు అందజేశారు.సెప్టెంబర్ ఒకటవ తేదీ నుంచి అక్టోబర్ 31వ తేదీ వరకు ఈ కార్యక్రమం కొనసాగుతుందని తెలిపారు. హెచ్ఐవి పాజిటివ్ అని తేలితే జిల్లాలోని వాలంటరీ కౌన్సిలింగ్ టెస్టింగ్ సెంటర్ కు రేఫర్ చేస్తారని, అవసరమైన వారికి యాంటీ రిట్రో వైరల్ ట్రీట్‌మెంట్ ఇప్పిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ గంగాధర్, అడిషనల్ పబ్లిక్ హెల్త్‌ఆఫీసర్ డాక్టర్ మనోహర్, జిల్లా ఇమ్యూనేషన్ అధికారి డాక్టర్ రామకృష్ణ, ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ వీణ పాల్గొన్నారు.



చిన్న పరిశ్రమలే దేశానికి వెన్నెముక

నవతెలంగాణ-భువనగిరిఅర్బన్



చిన్న తరహా పరిశ్రమలే దేశానికి వెన్నెముకగా నిలిచి, దేశ సర్వతో ముఖాభివృద్ధికి తోడ్పడుతాయని నవభారత్ డిగ్రీ అండ్ పీజీ కళాశాల ప్రిన్సిపాల్ చిక్కా ప్రభాకర్‌గౌడ్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని ఆ కళాశాలలో కేంద్ర ప్రభుత్వం 'స్కిల్ ఇండియా' సహకారంతో ఏర్పాటు చేసిన విద్యార్థుల శిక్షణా,అవగాహన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో 2021 నుండి ప్రతిఏడాది ఆగస్టు 30న జాతీయ చిన్న పరిశ్రమల దినోత్సవం జరుపుకుంటున్నామని ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ రీసోర్స్‌పర్సన్ ఎర్ర శివరాజ్, నవభారత్ కళాశాల అధ్యాపకులు పూల్‌చంద్, సంతోష్‌కుమార్, రీసోర్స్‌పర్సన్లు వగ్గు క్రిస్టోఫర్, కొడారి వెంకటేష్, మాటూరి దశరథ, మహిపాల్, హరిబాబు, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

'ప్రతి విద్యార్థీ చదువులో రాణించాలి'



నవతెలంగాణ-చౌటుప్పల్

ప్రతి విద్యార్థి ఉన్నత స్థాయికి ఎదగాలంటే చదువులో రాణించాలని జనసేన మండల అధ్యక్షులు పర్నె శివారెడ్డి అన్నారు. శుక్రవారం చౌటుప్పల్ మున్సిపల్ పరిధిలోని లింగోజిగూడెం గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏడో తరగతి చదువుతున్న వెంకట్ అనే విద్యార్థి ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ చిత్రాన్ని గీసి చూపించారు. ప్రతిభ కనబర్చిన వెంకట్‌కు పర్నె శివారెడ్డి రూ.5వేల నగదు అందజేశారు. పదో తరగతి విద్యార్థులకు డ్రాయింగ్ కిట్స్ అందజేశారు. పాఠశాల ఉపాధ్యాయులు కూరెళ్ల శ్రీనివాస్ చిత్రకారుడు కావడంతో విద్యార్థులందరూ డ్రాయింగ్ నైపుణ్యాన్ని ప్రదర్శిస్తున్నారు. చెక్కతో తయారుచేసిన డ్రాయింగ్ స్టాండ్‌ను ఉపాధ్యాయులు శ్రీనివాస్‌కు అందజేశారు.ఈ కార్యక్రమంలో జనసేన పట్టణ అధ్యక్షులు తొర్పునూరి లింగస్వామిగౌడ్, మండల నాయకులు పెద్దగోని లింగస్వామిగౌడ్, బత్తిని గణేశ్, బంగారు అంజి, పర్నె కృష్ణారెడ్డి, నన్నూరి శివారెడ్డి, శేఖర్, తొర్పునూరి రంజిత్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

చెరువులో ఇండ్ల నిర్మాణాలు చేసినవారిపై చర్యలు తీసుకోవాలని వినతి

నవతెలంగాణ-మోత్కూర్

మోత్కూర్ చెరువులో ఇండ్ల నిర్మాణాలు చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని విద్యార్థుల రాజకీయ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా విద్యార్థుల రాజకీయ పార్టీ జిల్లా అధ్యక్షుడు ఎడ్ల నరేష్ మాట్లాడుతూ చెరువుకు సంబంధించిన భూమి 96 ఎకరాల 11 గుంటలు ఉందన్నారు.దీంటో వాటర్ బాడీ 8 ఎకరాల 34 గుంటలు,బఫర్ జోన్12 ఎకరాలకు పట్టా కలిగి ఉందన్నారు. పట్టా కలిగియున్న బఫర్ జోన్‌లో నిర్మాణాలు చేయాలంటే బఫర్ జోన్ కి 60 మీటర్ల దూరంలో కన్‌స్ట్రక్షన్ చేసుకోవాలన్నారు.ఇవన్నీ కాకుండా బఫర్‌జోన్ దాటి వాటర్‌బాడీలో నిర్మాణాలు జరుగుతున్నాయని ఆరోపించారు.ఎఫ్‌టీఎల్ కోఆర్డినేట్ ఫిక్స్ చేసి ప్రొహిబిటెడ్ కన్‌స్ట్రక్షన్‌బోర్డులు నాటాలని డిమాండ్ చేశారు.వినతిపత్రం అందజేసిన వారిలో కోమటి జనార్దన్, గుండు శ్రీనివాస్ దండ కల్యాణ్,పంజాల శ్రీను, బండారు చిరంజీవి, శేఖరాచారి, జంపాల సాయి తదితరులు ఉన్నారు.



పురుగుల మందు తాగి ట్రైనింగ్ కానిస్టేబుల్ మృతి

నవతెలంగాణ-చింతపల్లి



పురుగుల మందు తాగి ట్రైనింగ్ కానిస్టేబుల్ మృతి చెందిన సంఘటన శుక్రవారం చోటు చేసుకుంది. చింతపల్లి మండల కేంద్రానికి చెందిన పాలకూరల అంజనేయులు 25 హైదరాబాదులోని గోషామాల్ ట్రైనింగ్ సెంటర్లో ట్రైనింగ్ తీసుకుంటూ సెలవులపై మూడు రోజుల క్రితం తన స్వగ్రామమైన చింతపల్లికి వచ్చాడు. శుక్రవారం ఉదయం 11 గంటల సమయంలో తన వ్యవసాయం బావి వద్దకు వెళ్లాడు. చాలా సమయం అయినప్పటికీ తన కుమారుడు ఇంకా రాలేదని గ్రహించి తండ్రి పాలకూరల సత్తయ్య వ్యవసాయ భావి వద్దకు వెళ్లి చూశాడు. అక్కడ ఉన్న పురుగుల మందు తాగినాడని గమనించి వెంటనే మాల్ లోని పీపుల్స్ హాస్పిటల్ కి తీసుకువెళ్లగా ప్రాణాపాయ స్థితిలో ఉన్నాడని వైద్యులు తెలపగా బంజర హిల్స్‌లోని కేర్ హాస్పిటల్ కు వెళ్ళగా చనిపోయాడని. వైద్యులు తెలిపారు. తండ్రి సత్తయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ బి.యాదయ్య తెలిపారు.

108 వాహనంలో మహిళ ప్రసవం

నవతెలంగాణ-గరిడేపల్లి



108లో ఓ మహిళ ఆడబిడ్డకు జన్మనిచ్చింది. వివరాల్లోకి వెళితే మండల పరిధిలోని కుతుబ్షాపురం గ్రామానికి చెందిన మమత చెట్లము కుందాపురం గ్రామానికి చెందిన దశరథను వివాహం చేసుకుంది. మొదటి కాన్పు కావడంతో తల్లి ఇంటి వద్దే ఉంటోంది. శుక్రవారం ఉదయం పురిటి నొప్పులు రావడంతో 108కి కాల్ చేశారు. వెంటనే అక్కడికి చేరుకున్న108 సిబ్బంది సూర్యాపేట ఏరియా ఆసుపత్రికి తరలిస్తుండగా దురాజ్ పల్లి వద్ద నొప్పులు ఎక్కువవ్వడంతో డాక్టర్ సూచనలతో ఈఎంటీ నాగేశ్వరరావు, పైలట్ రషీద్‌లు డెలివరీ చేశారు. వెంటనే వారిని సూర్యాపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. తల్లి బిడ్డ క్షేమంగా ఉన్నారని, చాకచక్యంగా వ్యవహరించిన 108 సిబ్బందిని పలువురు అభినందించారు.

ప్రభుత్వ పథకాలకు నోచుకోని కమ్మరులు

- 50 ఏండ్ల నుండి గుడిసెలలోనే జీవిస్తున్న వైనం

నవతెలంగాణ-ఆలేరుటౌన్

పేద,బడుగు,బలహీన వర్గాల ప్రజల అభ్యున్నతి కోసం ప్రభుత్వము అభివృద్ధి సంక్షేమ పథకాలు అమలుచేస్తున్నామని చెబుతున్నప్పటికీ 50 ఏండ్ల నుండి అభివృద్ధికి నోచని బయటి కమ్మర్ల దీనస్థితి, ప్రభుత్వం ఒకవైపు అధికారులు మరోవైపు ఎన్నో అభివృద్ధి సంక్షేమపథకాలు పేదలకు అందజేస్తున్నామని చెబుతుంటారు. అభివృద్ధిఫలాలకు ఆమడ దూరంలో ఆలేరు మండలం కొల్లూరు గ్రామంలో బయటి కమ్మరులు జీవిస్తున్నారు. గత ప్రభుత్వాలు సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి, అమలు చేస్తున్నప్పటికీ, పథకాలు నోచుకోని కమ్మర్లు నేటికీ ఉన్నారు. 50 ఏండ్ల నుండి ఇలాంటి ప్రభుత్వ పథకాలు నోచుకోక, అయా కష్టం చేసుకుని అడవినే నమ్ముకుంటూ, గొర్రెలు, మేకలు చాడుకుంటూ నేటికీ కవర్లతో గుడారాలు వేసుకుని జీవనం సాగిస్తున్న వారు యాదాద్రి భువనగిరి జిల్లాలో వందల సంఖ్యలో కుటుంబాలు ఉన్నాయి.



ఆలేరు మండలం కొల్లూరు గ్రామంలో 50 ఏండ్ల నుండి ప్రభుత్వ పథకాలు నోచుకోక జీవనం సాగిస్తున్న బయటి కమ్మరులు దాదాపు 20 కుటుంబాలు ఉన్నాయి. ఇందులో ఎస్సీలు రెండు ఎస్టీలు, రెండు బయట కమ్మర్లు 16 కుటుంబాలు ఉన్నాయి. వీరికి ఓటు హక్కు ఉన్నప్పటికీప్రభుత్వ పథకాలు మాత్రం అందడం లేదు. ప్రభుత్వం వీరికి ఎలాంటి రుణ సదుపాయం కూడా అందించలేదు. బయటికి కమ్మరి కుటుంబాలు గొర్లు, మేకలు సాకడంతో పాటు, కూలినాలి పనులు చేస్తారు. బయటి కమ్మర్ల పూర్వపు వృత్తి కొడవళు ,గొడ్డళ్లు, ఇతర వ్యవసాయ పనిముట్లు తయారు చేస్తారు. ఓట్ల పండుగ వచ్చినప్పుడే పాలకులకు వీరు గుర్తొస్తారు. మీకు అది చేస్తాం..ఇది చేస్తామని, ఆ ప్రభుత్వ పథకాలు..ఈ ప్రభుత్వ పథకాలు ఇప్పిస్తామని మాయమాటలు చెబుతూ ఓట్లు వేయించు కుంటారు. బయట కమ్మర్ల కుటుంబాలకు చెందిన 40 ఓట్లు వీరు ఎస్టీ సామాజికవర్గానికి చెందుతారు.ఎస్సీల ఓట్లు 10 ఉంటాయి.ఎస్టీ ఎరుకలకు చెందిన కుటుంబాలు రెండు ఉన్నాయి. వీరి ఓట్లు 8 నుండి 10 ఓట్లు దాదాపు ఉంటాయి.ఈ తెగలకు చెందినవారు గ్రామంలో వారి అమూల్యమైన ఓటు, ఎటు వేస్తే ఆ వ్యక్తి గెలిచే పరిస్థితి ఉంటుంది. వీరి గుడిసెలు 50 ఏండ్ల నుండి ఊరు బయట ఎస్సీకాలనీ అవతల తూర్పుగూడెం రోడ్డు మట్టి రోడ్డులో ఉన్నాయి. ప్రధాని ఇందిరాగాంధీ పేదలకు భూములు పంచిన సమయంలో సైతం, వీరి కుటుంబాలకి భూపంపిణీ పంపిణీ పథకం వర్తించలేదు. ఇందిరమ్మఇండ్లకు నోచుకోలేదు.బయట కమ్మరి సామాజికవర్గానికి చెందిన కుటుంబాలు ఉమ్మడినల్లగొండ జిల్లాలోని తిరుమలగిరి, మహబూబాబాద్ జిల్లా పోచారం, కమ్మలుపల్లి, నెల్లికుదురు, జనగామ జిల్లా బాణాజీపేటలో నివసిస్తూ వివిధ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. మీరు అడవిని నమ్ముకునే జీవనం సాగిస్తున్నారు.బయట కమ్మరి కుటుంబాలు చదువుకు సైతం దూరంగా ఉన్నారు. ఉపాధిఅవకాశాలు తగ్గినప్పుడు, ఇతరప్రాంతాలకు వలస వెళ్లి పొట్ట పోసుకుంటారు. వీరికి స్నానాలు చేద్దామన్న , అరు బయటకు వెళ్దామన్నా సౌకర్యాలు శూన్యం. మండలంలో కొల్లూరు గ్రామంలో నివసిస్తున్నప్పటికీ జాతీయ ఉపాధిహామీ చట్టంలోనూ వీరికి ఉపాధి పని లేదు.పక్కా ఇండ్లు కట్టిస్తామని, పెన్షన్ ఇస్తామని ,ప్రభుత్వ పథకాలు వర్తించేలా చేస్తామని చెబుతూ ఓట్లు వేయించుకుంటారని, అంతో ఎంతో ఉన్నోరికే పనులు చేస్తారని బయటి కమ్మరి కులస్తులు వాపోతున్నారు. 50 ఏండ్ల నుండి ఎమ్మెల్యేలుగా, జెడ్పీటీసీలు, ఎంపీటీసీలు, సర్పంచులుగా ఓట్లు వేయించుకొని తమను పట్టించుకోలేదని బయటికి కమ్మరి కులస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.బీర్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఇటీవల తమ గుడిసెలకు కవర్లు, నీళ్ల క్యాన్లు పంపిణీ చేశారని తమకు ఎవరి సొమ్ము అందలేదని, ప్రభుత్వ పథకాలకు తమ పూర్తిగా అర్హులమని, ఇంటి స్థలాలు ఇవ్వడంతో పాటు పక్కనే నిర్మించి ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారు.ఉపాధిహామీచట్టంలో తమ పేర్లు చేర్చాలని తమకు పని కల్పించాలని ప్రభుత్వాన్ని, అధికారులను కోరుతున్నారు.

కమ్మరులకు ప్రభుత్వపథకాల అమలులో ప్రాధాన్యత కల్పించాలి



సీపీఐ మండల సహాయ కార్యదర్శి-తెడ్డు ఆంజనేయులు

మండలంలోని కొల్లూరు గ్రామంలో 50 ఏండ్లుగా నివసిస్తున్న కమ్మరికులస్తులకు ఇంటిస్థలంతో పాటు ఇండ్లు నిర్మించి ఇవ్వాలి.ఉపాధిహామీ పనులలో ప్రాధాన్యత కల్పిస్తూ జాబ్‌కార్డు, అందజేసి పని కల్పించాలి.ఆర్థికంగా ఎదిగేందుకు ప్రభుత్వం ఎస్సీ,ఎస్టీలకు అందజేస్తున్న పథకాలలో వెంటనే ప్రాధాన్యత కల్పించాలి.

ప్రభుత్వాలు మారినా పథకాలు అందడం లేదు



నాయక్ నర్సింహ

50 ఏండ్ల నుండి గుడిసెల్లోనే నివసిస్తున్నాం. మా తాతలకు గాని, తండ్రులకు గాని, మాకు గాని ఇలాంటి ప్రభుత్వపథకాలు అందలేదు. మేమూ నోచుకోలేదు. ఓట్ల సమయంలోనే నా యకులకు, మేము గుర్తుకొస్తాం .రెక్కాడితే గానీ డొక్కాడని పరిస్థితి మాది.

వరదకాలువ డి-40 నీటితో చెరువులను నింపుతాం

- నల్లగొండ పార్లమెంటు సభ్యుడు కుందూరు రఘువీర్ రెడ్డి

నవతెలంగాణ-మాడుగులపల్లి



వరదకాలువ డి-40 కాలువా నీటితో మాడ్గులపల్లి మండల పరిధిలోని చెరువులు,కుంటలను నింపేందుకు అవసరమైన అన్నిచర్యలు తీసుకుంటున్నా మని నల్లగొండ పార్లమెంట్ సభ్యుడు కుందూరు రఘువీర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ కార్యాలయంలో ముఖ్య నాయకులు కార్యకర్తలు రైతులతో ముచ్చటించారు. వరద కాలువకు ప్రస్తుతం రెండు మోటార్లతో నీటిని లిఫ్ట్ చేస్తున్నారని,మరో మోటార్‌తో హైదరాబాద్ అవసరాలకు నీటిని లిఫ్ట్ చేస్తున్నారన్నారు. ఇంకొక రెండు మూడు రోజులలో మరో మోటర్‌ను నడిపించి వరద కాలువ నీటి ప్రవాహాన్ని పెంచి వరద కాలువ పరిధిలో ఉన్నటువంటి అనధికార తూములను మూసివేసి నీటిపారుదల శాఖ అధికారుల ప్రత్యేక పర్యవే క్షణలో వరద కాలువ చివరన ఉన్నటువంటి చెరువులు, కుంటలను నింపేందుకు యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకోవాల్సిందిగా సంబంధిత శాఖ ఎస్ఈని ఆదేశించడం జరిగిందన్నారు. చెరువులు నింపే విషయంలో రైతులు ఆందోళన చెందకుండా ఆలోచనతో నీటిపారుదల అధికారులను సమన్వయం చేసుకొని చెరువులు కుంటలు నింపే వరకు ఎక్కడి రైతులు అక్కడ స్వీయ పర్యవేక్షణ చేయాలని ఆయన కోరారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న 2 లక్షల రుణమాఫీ పొందని రైతులు ఆందోళన పడకుండా తమ ఇంటి ముందుకు వచ్చే వ్యవసాయ అధికారులకు అవసరమైన సమాచారాన్ని అందించాలన్నారు.అర్హులైన రైతులందరి రుణాలను మాఫీ చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. మాడ్గులపల్లి మండల కేంద్రానికి చెందిన వ్యాపారి అధిక వడ్డీ ఆశ చూపి సన్న చిన్న కారు రైతుల నుంచి అధిక మొత్తంలో డబ్బులు తీసుకొని పారి పోయిన విషయంలో తమకు న్యాయం చేయాలని బాధిత రైతులు ఎంపీ రఘువీర్ రెడ్డిని మొరపెట్టుకోవడంతో వ్యాపారిని నమ్మిమోసపోయిన రైతులకు న్యాయం చేసేందుకు తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు కేతావత్ శంకర్ నాయక్, కాంగ్రెస్ మండల అధ్యక్షులు గడ్డం వేణుగోపాల్ రెడ్డి, గాజుల శ్రీనివాస్, మాజీ జెడ్పీటీసీ పుల్లెంల సైదులు, డీసీసీ ఉపాధ్యక్షుడు బట్టు మాధవరెడ్డి, మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ పుల్లెంల నరసింహ, కట్టా సిద్ధార్థరెడ్డి, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు ఎరుకల వెంకన్న, వెంకట్ రెడ్డి, బక్కయ్య, జానయ్య, యాదగిరి, ముకుంద, తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రాన్ని నెం.1 పర్యాటక కేంద్రంగా మార్చుతాం

- రాష్ట్ర పర్యాటక అభివృద్ధి కార్పొరేషన్ చైర్మెన్ పటేల్ రమేష్ రెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేట



రాష్ట్ర ముఖ్యమంత్రి ఆధ్వర్యంలో దేశంలోనే నెంబర్.1గా తెలంగాణ రాష్ట్రాన్ని పర్యాటక కేంద్రంగా మార్చుతామని తెలంగాణ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్‌రెడ్డి అన్నారు. శుక్రవారం హైదరాబాద్‌లో పర్యాటక అభివృద్ధిపై అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఎక్సైజ్ అండ్ పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, తెలంగాణ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డిలతో కలిసి వారు మాట్లాడారు. రాష్ట్రంలో టూరిజం అభివృద్ధికి కొత్త పాలసీ రూపొందించాలని అధికారులను సీఎం ఆదేశించారని తెలిపారు. ఇతర రాష్ట్రాల్లోని బెస్ట్ పాలసీలను అధ్యయనం చేయాలని,హెల్త్, ఎకో, టెంపుల్ టూరిజంపై దృష్టి పెట్టాలని మంత్రితో పాటు రమేష్ రెడ్డికి సియం సూచించినట్టు తెలిపారు. హైదరాబాద్ బయట మరో జూపార్క్ అభివృద్ధికి ప్రణాళికలు రూపొందించాలని అదేవిధంగా అవసరమైన చోట పీపీపీ విధానం అవలంబించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉన్నతాధికారులు, ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

నవతెలంగాణ-చిలుకూరు

మండల కేంద్రంలోని విద్యుత్ వినియోగదారులు కరెంటు నిలుపుదలకు సహకరించాలని చిలుకూరు మండల ఏఈ సైదులు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని సబ్ స్టేషన్ వద్ద విలేకరులతో మాట్లాడుతూ నేడు(శనివారం) ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు ట్రాన్స్ఫార్మర్ మరమ్మతులు చేపడుతున్నందున విద్యుత్ నిలిపివేస్తున్నామన్నారు. కావున విద్యుత్ వినియోగదారులు కరెంటు డిపార్ట్మెంట్కు సహకరించాలని కోరారు.

పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలి

- టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర కన్వీనర్ నల్ల నరసింహ

నవతెలంగాణ-మర్రిగూడ



రెండేండ్లుగా పెండింగ్‌లో ఉన్న ఉపాధ్యాయుల నాలుగు డీఏ బకాయిలు వెంటనే విడుదల చేయాలని టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర సాంస్కృతిక కమిటీ కన్వీనర్ నల్ల నరసింహా ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రంలోని ఎంజేఆర్బీఈడీ కళాశాలలో ఆ సంఘం మండల అధ్యక్షులు పి.పరమేశ్వరి అధ్యక్షతన జరిగిన మండల మహాసభలో ఆయన మాట్లాడారు. ఉపాధ్యాయులు తమకు రావాల్సిన హక్కులకు పోరాడుతూ సంఘ కార్యక్రమాల్లో బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కోరారు. సంఘ నియమాలకు లోబడి క్రమశిక్షణ, నిబద్ధతతో పని చేయాలని,ప్రభుత్వ విద్యా రంగ పరిరక్షణకు తమ వంతు కృషి చేయాలని అన్నారు. సంఘం జిల్లా కార్యదర్శి కాశిరెడ్డి కృష్ణారెడ్డి మాట్లాడుతూ మోడల్ స్కూల్ ఉపాధ్యాయుల బదిలీల షెడ్యూల్‌ను వెంటనే ప్రకటించాలని కోరారు. అనంతరం నూతన మండల కమిటీని ఎన్నుకున్నారు. మండల అధ్యక్షులుగా మహేశ్వరం వెంకటేశ్వర్లు, ప్రధానకార్యదర్శిగా పున్న కృష్ణయ్య, ఉపా ధ్యక్షులుగా నాగవరం శ్రీనివాసరావు, మహిళా ఉపా ధ్యక్షురాలుగా పోతుగంటి స్వప్న, కోశాధికారిగా బండారు గోవర్ధన్ ఎన్నికయ్యారు. అదేవిధంగా మండలం నుండి ఇతర మండలాలకు బదిలీ, పదోన్నతి పై వెళ్లిన కుటుంబ సంక్షేమనిధి సభ్యులకు మెమెంటో, శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సమావేశంలో యూటీఎఫ్ సీనియర్ నాయకులు జి.బుచ్చయ్య, ప్రధానోపాధ్యాయులు, జిల్లా కార్యదర్శి కె.యాదగిరి, కొండమల్లేపల్లి మండల అధ్యక్షులు జి.శ్రీరాములు, చింతపల్లి మండల అధ్యక్షులు జి. సత్యనారాయణ, జిల్లా ప్రతినిధి పరంగి, దీవంత, బద్దెలకృష్ణయ్య, ఉపేందర్, వెంకటేష్, వేణు, పరంగి, బత్తుల యాదయ్య, సులేమాన్ శ్రావణ్‌కుమార్, మంజుశ్రీ, నిర్మల, నవనీత, నాగమణి, ఉజ్వల, హన్మంతు, సుజాత, వసిమున్నిసా, తదితరులు పాల్గొన్నారు.

బెల్లి యాదయ్యకు ఉదారి నాగదాసు పురస్కారం

నవతెలంగాణ-నకిరేకల్



ప్రఖ్యాత తత్వకవి ఉదారి నాగదాసు స్మారక కవితా అవార్డును 2024 సంవత్సరానికి ప్రముఖ కవి డా బెల్లి యాదయ్యకు ప్రకటించారు. మూడు దశాబ్దాలకు పైగా సాహిత్యరంగంలో ఉంటూ ప్రామాణిక రచనలు చేస్తూ ప్రభావశీల కవిత్వం రాస్తున్న తెలుగు కవుల్లో ప్రతి ఏటా ఒకరిని ఎంపిక చేసి ఇచ్చే అవార్డుకు ప్రముఖ కవి, అసోసియేట్ ప్రొఫెసర్, ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రధానాచార్యులు డా బెల్లి యాదయ్యను ఎంపిక చేసినట్టు అవార్డు కమిటీ అధ్యక్షులు డా ఉదారి నారాయణ తెలిపారు. సెప్టెంబర్15న అదిలాబాదులో ఈ అవార్డును ప్రధానం చేయనున్నట్లు తెలిపారు. అవార్డుకు ఎంపికైన డా బెల్లి యాదయ్యను స్థానిక శాసన సభ్యులు వేముల వీరేశం, మహాత్మా గాంధీ యూనివర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య అలువాల రవి, నాగార్జున సాగర్ మాజీ శాసన సభ్యులు నోముల భగత్, రాష్ట్ర బిసి ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ పూజర్ల శంభయ్య రాష్ట్ర షీప్ & గోట్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ డా దూదిమెట్ల బాలరాజు యాదవ్, ప్రపంచ ఉపాధ్యాయ సంఘాల సమాఖ్య సెక్రెటరీ జనరల్ ఎం.వి.గోనారెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు నూక సత్తయ్య యాదవ్, మహాకవి గింజల నర్సింహారెడ్డి, విశ్రాంత చరిత్ర అధ్యాపకులు డా.సూర్యకుమార్ అభినందిచారు.

కొనసాగుతున్న రుణమాఫీ నిర్ధారణ సర్వే

నవతెలంగాణ-మిర్యాలగూడ రూరల్

మండలంలోని అన్నారం గ్రామంలో రుణమాఫీకి సంబంధించిన రైతు కుటుంబ సభ్యుల నిర్ధారణ సర్వే శుక్రవారం కొనసాగింది. ఈ సందర్భంగా ఎంఏవో సైదానాయక్ మాట్లాడుతూ ప్రత్యేక యాప్ ద్వారా ఇంటింటికి వెళ్లి రుణమాఫీ నిర్ధారణ సర్వే చేయడం జరుగుతుందన్నారు. రుణమాఫీ సంబంధించి రైతు కుటుంబసభ్యుల వివరాలు, ఆధార్‌కార్డు జీరాక్స్‌లను జతపరిచి పంచాయతీ కార్యదర్శిచే ధృవీకరించబడిన దరఖాస్తులను ప్రత్యేక యాప్‌లో అప్‌లోడ్ చేయడం జరుగుతుందన్నారు. కార్యక్మరంలో ఎంఈవో రమేష్, రైతులు కాంతారెడ్డి, భిక్షమాచారి, సైదిరెడ్డి పాల్గొన్నారు.

సర్వేల్‌లో చదివిన వారంతా ప్రపంచస్థాయిలో ఉన్నారు

- ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి

నవతెలంగాణ-చౌటుప్పల్



సంస్థాన్‌నారాయణపురం మండలం సర్వేల్ గురుకుల పాఠశాలలో చదివిన వారు ప్రపంచంలో మంచిస్థాయిలో ఉన్నారని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అన్నారు. శుక్రవారం చౌటుప్పల్ మున్సిపల్ పరిధిలోని తంగడపల్లిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న మోటెసత్తయ్య ఉద్యోగవిరమణ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేశారు. సత్తయ్య దంపతులను పూల మాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నేడు సమాజంలో ఉన్నత స్థాయిలో ఉన్న వారందరూ ఒకప్పుడు ప్రభుత్వ పాఠశాలల్లోనే చదివిన వారని గుర్తుచేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెంచేందుకు ప్రతి ఒక్కరూ కృషిచేయాలన్నారు. విద్య అనేది వ్యాపారం కాదు.. సేవ అని నిరూపించాలన్నారు. ప్రతి విద్యార్థి కష్టపడి చదివి ఉన్నత శిఖరాలు అధిరో హిం చాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ వెన్‌రెడ్డి రాజు, డీసీసీబీ చైర్మెన్ కుంభం శ్రీనివాస్‌రెడ్డి, సింగిల్‌విండో చైర్మెన్ చింతల దామోదర్‌రెడ్డి, మున్సిపల్ వైస్‌చైర్మెన్ బత్తుల శ్రీశైలంగౌడ్, మాజీ జెడ్పీటీసీ చిలుకూరి ప్రభాకర్‌రెడ్డి, కాంగ్రెస్ మునుగోడు నియోజకవర్గ ఇన్‌చార్జి పబ్బు రాజుగౌడ్, కౌన్సిలర్లు ఉబ్బు వరమ్మవెంకటయ్య, అంతటి విజయలక్ష్మి బాలరాజుగౌడ్, కొయ్యడ సైదులుగౌడ్, బండమీది మల్లేశం, కాంగ్రెస్ బ్లాక్, మున్సిపల్ అధ్యక్షులు ఆకుల ఇంద్రసేనారెడ్డి, సుర్వి నర్సింహాగౌడ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రైతులు నుంచి దరఖాస్తుల స్వీకరణ

నవతెలంగాణ-మునగాల

రుణ మాఫీ కోసం రేషన్ కార్డు లేని రైతుల నుంచి దరఖాస్తు స్వీకరించామని మండల వ్యవసాయ అధికారి బుంగారాజు తెలిపారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. గ్రామాలవారీగా షెడ్యూల్లో భాగంగా ఈరోజు ఆకుపాముల, కోదండరామాపురం, నరసింహపురం గ్రామాల్లోని రైతుల నుంచి 52 దరఖాస్తుల సేకరించామని తెలిపారు. శనివారం ముకుందాపురం, బారాత్‌గూడెం, కృష్ణానగర్, గ్రామాల నుంచి రుణ మాఫీ కొరకు రేషన్‌కార్డు లేని రైతుల నుంచి దరఖాస్తులు స్వీకరించనున్నట్లు తెలిపారు. ఎ ఓ వెంట ఆకుపాముల వ్యవసాయ విస్తరణాధికారి ఉశ్రీ వున్నారు.

క్రీడలను ప్రారంభించిన మున్సిపల్ చైర్మెన్

నవతెలంగాణ-నేరేడుచర్ల

స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నేరేడుచర్ల, పాలకవీడు మండలాల ఉన్నత పాఠశాలల విద్యార్థులకు మండల స్థాయి క్రీడలను నేరేడుచర్ల మున్సిపల్ చైర్మెన్ బచ్చలకూరి ప్రకాష్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించి మాట్లాడారు. విద్యార్థులు క్రీడల్లో రాణించి జాతీయ అంతర్జాతీయ స్థాయికి ఎదగాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఏ అశోక్ రెడ్డి, స్థానిక బీసీ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్, నేరేడుచర్ల హై స్కూల్ హెచ్ఎం బట్టు మధు, పెంచికల్ దిన్న హెచ్ఎం ఎల్ శ్రీనివాసరావు, పాలకవీడు హై స్కూల్ హెచ్ఎం ఇంజమూరి కాటయ్య, జానపహాడ్ హై స్కూల్ హెచ్ఎం లింగయ్య, మరియానంద స్కూల్ కరస్పాండెంట్ పి లూకాస్, ఎస్జీఎఫ్ మండల కార్యదర్శి పిడి ఎం యాదగిరి, ఏసుపాదం, శ్రీనివాస్, భాస్కర్, కవిత ఉపాధ్యాయులు శ్రీరామ్‌రెడ్డి, సైదులు పాల్గొన్నారు.

కష్టమర్లకు నాణ్యమైన సేవలందించాలి

నవతెలంగాణ-హుజూర్‌నగర్

పట్టణంలోని బూర్ల ప్రతాప్ కాంప్లెక్స్ నందు శుక్రవారం కీర్తన గోల్డ్ లోన్ ఫైనాన్స్ బ్రాంచ్‌ని మున్సిపల్ చైర్మెన్ గెల్లి అర్చన రవి వైస్ చైర్మన్ కోతి సంపత్ రెడ్డి లు ప్రారంభించి మాట్లాడారు. కష్టమర్లకు నాణ్యమైన నమ్మకమైన సేవలు అందించాలన్నారు. కష్టమర్ల అభిమానాన్ని చూరగొన్నప్పుడే ఇటువంటి సంస్థలు మన సమాజంలో ఎక్కువ కాలం మన గలుగుతాయన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ ఓరుగంటి నాగేశ్వరరావు బ్రాంచ్ మేనేజర్ నంది రెడ్డి రమణి నాగేల్ల శ్రీకాంత్ లక్ష్మణ్ పార్వతి గోపి పాల్గొన్నారు.

మద్యం మత్తులో జీవితాలు చిత్తు: సీఐ

నవతెలంగాణ-పెన్‌పహాడ్



మద్యం మత్తులో పడి యువత తమ బంగారు జీవితాన్ని చిత్తు చేసుకోవద్దని మండలంలోని భక్తాలపురం గ్రామానికి చెందిన కొత్తూరు సీఐ వాడపల్లి నర్సింహారావు అన్నారు. భక్తాలపురం చైతన్య వేదిక ఆధ్వర్యంలో గురువారం రాత్రి నెమ్మాది వెంకటేశ్వర్లు అధ్యక్షతన మద్యపానీయాలు యువతపై ప్రభావం అనే అంశంపై నిర్వహించిన చర్చాగోష్టి కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. దేశంలోనే అత్యధిక సైబర్ నేరాలు తెలంగాణా రాష్ట్రంలో జరుగుతున్నాయని, మద్యం మత్తులో యువత బెట్టింగ్ లాంటి సైబర్ నేరాలకు పాల్పడుతున్నారని అయన తెలిపారు. సూర్యాపేట పట్టణ ఐఎంఏ మాజి కార్యదర్శి డాక్టర్ రమేష్ చంద్ర మాట్లాడుతూ పేద వర్గాల నుంచి వచ్చిన మెరిట్ విద్యార్థులకు, ఉద్యోగార్థులకు చైతన్య వేదిక ద్వారా అన్ని రకాల సహకారాన్ని అందించేందుకు సూర్యాపేట పట్టణంలోని సుప్రజా హాస్పిటల్ ఎల్లప్పుడూ ముందు ఉంటుందన్నారు. వెటర్నరీ డాక్టరు యర్రంశెట్టి కిరణ్ కుమార్ మాట్లాడుతూ చెడు వ్యసనాలకు అలవాటు పడి బ్రతుకు మీద విరక్తితో ఆత్మహత్యలకు పాల్పడి కుటుంబాలకు తీరని బాధలకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం మాజీ ఎంపీటీసీ చింతం వెంకటేశ్వర్లు, చైతన్య వేదిక సభ్యులు జుట్టుకోండ గణేష్ మాట్లాడి యువతతో కలిసి ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో బుస్సా రామయ్య నెమ్మాది అడివయ్య, బాధే వీరేష్, మురళీ, మచ్చ సైదులు, జ్యోతిబస్, సతీష్, నెమ్మాది ప్రజానాట్య మండలి కళాకారులుప్రవీణ్, సోమన్న వీరబాబు, యాకూబ్ పాల్గొన్నారు.

ఆరోగ్య మిత్రులను డేటా ప్రాసెసింగ్ ఆఫీసర్లుగా గుర్తించాలి

నవతెలంగాణ-మిర్యాలగూడ

రాజీవ్‌ఆరోగ్యశ్రీ పథకంలో భాగంగా విధులు నిర్వహిస్తున్న తమను డేటా ప్రాసెసింగ్ ఆఫీసర్లుగా గుర్తించాలని ఆరోగ్య మిత్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ప్రభుత్వ ప్రైవేటు హాస్పిటల్లో విధులు నిర్వహిస్తున్న ఆరోగ్యశ్రీ ఉద్యోగులు శుక్రవారం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు పదవరోజు ఏరియా హాస్పిటల్ ఎదుట నల్ల బ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం గానీ ఆరోగ్యశ్రీ అధికారుల నుంచి ఎలాంటి తమ సమస్యల పరిష్కారానికి ఎలాంటిహామీ రాకపోవడంతో నిరసనకు దిగాల్సిన పరిస్థితి నెలకొంది అన్నారు చాలీచాలని వేతనాలతో గత 17 సంవత్సరాలుగా విధులు నిర్వహిస్తున్న తమకు డేటా ప్రాసెసింగ్ ఆఫీసర్ హోదా కల్పించి వేతనాన్ని 22,750కి పెంచాలని డిమాండ్ చేశారు. లేని పక్షాన సెప్టెంబర్ 2,3తేదీల్లో హైదరాబాద్ ట్రస్ట్ కార్యాలయం ఎదుట నిరసన దీక్షలు చేపట్టనున్నట్లు వారు తెలిపారు కార్యక్రమంలో చెన్నబోయిన సుజాత, రామగిరి సుధాకర్, చందాల ఇందిరా రాణి, కందుల సాలయ్య ,పేరెల్లి శేఖర్, కంపసాటి నాగరాజు, బసిరుద్దిన్, జుబేదా, సునీత, కృష్ణ పాల్గొన్నారు.

ఒత్తిడిని జయించేందుకు మానసికఆరోగ్యం ముఖ్యం

నవతెలంగాణ-యాదగిరిగుట్ట



ఒత్తిడిని జయించేందుకు మానసిక ఆరోగ్యం ఎంతో ముఖ్యమైనదని డాక్టర్ ప్రీతి స్వరూప్ అన్నారు.శుక్రవారం పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో రాష్ట్ర కుటుంబ ఆరోగ్య శాఖ తెలంగాణ ఇంటర్మీడియట్ బోర్డ్ ఆధ్వర్యంలో వ్యక్తిత్వ వికాసం ఒత్తిడి నివారణ అంశంపై అవగాహనా సదస్సు నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు శారీరకఆ రోగ్యంతో పాటు మానసిక ఆరోగ్యం కూడా ముఖ్యమన్నారు.జిల్లా విద్యాశాఖ ఎక్స్ టెన్షన్ ఆఫీసర్ ఇస్తారి మాట్లాడుతూ విద్యార్థులు మంచిగా చదువుకోవాలని ఆత్మ విశ్వాసంతో పరీక్షలకు ప్రణాళిక ప్రకారం సిద్ధం కావాలన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ మంజుల మాట్లాడుతూ విద్యార్థులు అవగాహనా కార్యక్రమాలు వినియోగించుకుని ఒత్తిడి నుండి బయ టపడాలన్నారు. విద్య పట్ల దృష్టి నిలపాలని విద్యార్థుల సమస్యలు ఎదురైతే టోల్ ఫ్రీ నెంబర్ 15416కు సంప్రదించాలన్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు ఇతర సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

జేవీవీ జిల్లా మహాసభలను జయప్రదం చేయండి

నవతెలంగాణ-నకిరేకల్

నల్లగొండలోని ఎస్‌బీఆర్ గార్డెన్స్‌లో సెప్టెంబర్1న జరిగే జేవీవీ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర కమిటీ సభ్యులు కనుకుంట్ల విద్యాసాగర్‌రెడ్డి కోరారు. శుక్రవారం నకిరేకల్ పట్టణంలో జిల్లా మహాసభల పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాస్త్రీయ విద్య, అందరికీ ఆరోగ్యం, పర్యావరణ పరిరక్షణ, సుస్థిర అభివృద్ధి తో పాటు సామాజిక అసమానతలు లేని సమాజం కోసం జెవివి నిరంతరం కృషి చేస్తుందన్నారు. ప్రజల కోసం సైన్స్, ప్రగతి కోసం సైన్స్ నినాదంతో గత 35 సంవత్సరాలుగా జన విజ్ఞాన వేదిక పని చేస్తుందన్నారు. ఈ మహాసభలో భవిష్యత్తు కార్యాచరణ రూపొందించుకోవడం జరుగుతుందని, ప్రతినిధులందరూ సకాలంలో హాజరు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో జెవివి ప్రతినిధులు పాల్గొన్నారు.

జేవీవీ నియోజకవర్గస్థాయి కమిటీ ఎన్నిక

జన విజ్ఞాన వేదిక నకిరేకల్ నియోజకవర్గస్థాయి కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు జేవీవీ రాష్ట్ర కమిటీ సభ్యులు కనుకుంట్ల విద్యాసాగర్ రెడ్డి తెలిపారు. గౌరవ అధ్యక్షులుగా డాక్టర్ రవి కిరణ్, అధ్యక్షులుగా గంగాధరి భద్రయ్య, ఉపాధ్యక్షులుగా భూపతి వెంకటయ్య, కురుమిళ్ళ శ్రీనివాస్, కె. కోకిల, ప్రధాన కార్యదర్శిగా సమ్మెటి తిరుమలేష్, కార్యదర్శులుగా జి. శంకరయ్య, ఎం చంద్రశేఖర్, ఆర్ శ్రీనివాస్, రవి, జి రవీంద్రచారి, ఈ. సురేందర్, బి సుధాకర్, పి దామోదర్, వి. విజయలక్ష్మీ, కోశాధికారిగా చల్లోజు శ్రీనివాస్ ఎన్నికైనట్లు తెలిపారు.

ఎమ్మెల్యే చొరవతో తాగునీటి సమస్య పరిష్కారం

నవతెలంగాణ-చింతపల్లి



దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలునాయక్ చొరవతో గత నెల 15 రోజుల నుండి ఉన్న తాగు నీటి సమస్యను ఎవరు పట్టించుకోని సమయంలో మండలంలోని ప్రశాంతిపురి తండాలోని హరిచంద్ర తండా కు మిషన్ భగీరథ నీళ్ల రాక 15 రోజుల నుండి తాగునీటి కష్టాలు పడుతున్నారు. ఈ సమస్యపై కాంగ్రెస్నాయకులు, సామాజిక నేత కేతావత్ కిషన్ నాయక్ తాగునీళ్లను బిందెలతో మోసుకుపోతున్న తండావాసులు గమనించి వారిని ఫోటోలు తీసి, దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలునాయక్‌కు వాట్సప్ ద్వారా పంపించి, ఫోన్లో మాట్లాడారు., తక్షణమే నీటి సమస్యను పరిష్కారం దిశగా దేవరకొండ డీ.ఈ.ఆర్డబ్ల్యూఎస్ . నగేష్ ని పంపించి సమస్యను తక్షణమే పరిష్కరించవలసినదిగా ఆదేశాలు ఇవ్వగా ప్రశాంత్ పూరి తండాకు చేరుకొని అక్కడి నీటి సమస్యను చేతిపంపులను పరిశీలించారు. మిషన్ భగీరథ ఓర్ హెడ్ ట్యాంక్‌ని నింపేందుకు అధికారులతో మాట్లాడి సాగర్ హైవే పై రోడ్డు తవ్వి పైప్ లైన్ వేయడానికి పర్మిషన్ కోసం మాట్లాడి రెండు మూడు రోజులు పని మొదలు పెడతామని తెలిపారు. ప్రస్తుతానికి మిషన్ భగీరథ నీటిని పూర్తిగా నింపి అక్కడ తండావాసులకు నీటి సమస్య లేకుండా తాత్కాలిక పరిష్కారం దొరికింది. అదేవిధంగా కరెంటు సమస్యలతో ఇబ్బంది పడుతున్న వారికి ట్రాన్స్ఫార్మర్ను వేపించిన ఘనత ఎమ్మెల్యే బాలు నాయక్‌కు చెందుతుందని కాంగ్రెస్ నాయకులు కేతావత్ కిషన్ నాయక్, తండావాసులు ఎమ్మెల్యేకు ధన్యవాదాలు తెలిపారు.

సమస్యను సత్వరమే పరిష్కరించే మనస్తత్వం

ఎమ్మెల్యేది కేతావత్ కిషన్ నాయక్ ..



ఎలాంటి సమస్య అయినా సత్వరమే పరిష్కరించే మనస్తత్వం దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలునాయక్ అని తండావాసి కాంగ్రెస్ నేత కేతావత్ కిషన్ నాయక్ అన్నారు. పేదల పెన్నిధి ఆపదలో నేనున్నానంటూ అభయమిచ్చే ఏకైక వ్యక్తి నేనావత్ బాలునాయక్ అని అన్నారు.

పద్మశాలి విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు

పద్మశాలి సేవా సమాజ ట్రస్ట్ అధ్యక్షులు పెండెం చంద్రశేఖర్

నవతెలంగాణ-సూర్యాపేట

పద్మశాలి విద్యార్థులకు సెప్టెంబర్ 1న ప్రతిభ పురస్కారాలు అందజేయనున్నట్లు పద్మశాలి సేవా సమాజ ట్రస్ట్ అధ్యక్షులు పెండెం చంద్రశేఖర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. 2023-24 విద్యా సంవత్సరంలో 10వ తరగతి, ఇంటర్ రెండో సంవత్సరంలో మెరిట్ మార్కులు సాధించిన 20 మందికి 1500/ల చొప్పున ప్రతిభా పురస్కారాలు ఇస్తున్నట్లు ఆయన తెలిపారు. అలాగే 6 వ తరగతి నుంచి ఇంటర్ రెండో సంవత్సరం వరకు చదువుతున్న విద్యార్థులకు నోట్ పుస్తకాలు, పెన్నులు, క్లాత్ బ్యాగులు ప్రముఖ పద్మశాలీల చేతులమీదుగా సెప్టెంబర్ 1న ఉదయం 10గంటలకు జిల్లా కేంద్రంలోని పద్మశాలి భవన్ లో పంపిణీ చేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు. తమ పేర్లను పద్మశాలిభవన్ లో గాని, 9393510919 లేదా 7893661102 నెంబర్ల కి ఫోన్ చేసి పేర్లని నమోదు చేసుకోవచ్చున్నారు. ఈ కార్యక్రమంను పద్మశాలి కుల బంధువులు, విద్యార్థుల తల్లిదండ్రులు సకాలంలో హాజరై జయప్రదం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

క్రీడలతో మానసికోల్లాసం: ఎస్ఐ

నవతెలంగాణ-పెన్ పహాడ్

క్రీడలతో మానసికోల్లాసం పొందవచ్చని ఎస్ఐ పెరిక రవీందర్ అన్నారు. మండల కేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ ఆధ్వర్యంలో శుక్ర, శనివారాల్లో రెండు రోజులపాటు జరగనున్న మండలస్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ క్రీడలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను జిల్లాస్థాయి పోటీలకు ఎంపిక చేస్తారని మండల విద్యాధికారి రవి తెలిపారు. ఈ సందర్భంగా వారిరువురూ మాట్లాడుతూ క్రీడలు దేహదారుఢ్యాన్నీ, చదువులపై ఏకాగ్రతను, విశిత పరిశీలనా శక్తిని పెంపొందించడంలో పాటు విద్యార్థులను చక్కని క్రమశిక్షణ, బాధ్యతగల ఉత్తమ భావి భారత పౌరులుగా తొల్చి దిద్దుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో నోడల్ అధికారి వస్రాంనాయక్, కోకన్వీనర్లు మల్లారెడ్డి, ప్రభాకర్, ఫిజికల్ డైరెక్టర్లు రవికుమార్, సునిత, ప్రమీల వివిధ కమిటీల బాధ్యులుగా హైస్కూలు ఉపాధ్యాయ బృందము రఫియా, రాములు, వెంకటేశ్వర్లు, భిక్షం, మహబూబ్ అలి, పవిత్ర, పద్మ, రాజ్యలక్ష్మి, విజయకుమారి, నాగమణి, శ్రీధర్, హన్మంతు, ఆనందభూషర్, మనోహర్ కృష్ణయ్య, ఆయా పాఠశాలలనుండి విద్యార్థుల కేర్ టేకర్ ఉపాధ్యాయులు వీరేంద్ర, మంజూర్, వహీద్, జనార్ధనాచారి, సుదర్శన్, నాగు, సాగర్ ఉన్నారు.

ఎల్ఆర్ఎస్ ప్రక్రియను వేగవంతం చేయాలి

- **సెప్టెంబర్ 1 నాటికి ఓటరు జాబితా మెర్జింగ్,మ్యాపింగ్ పూర్తి కావాలి**
- **కలెక్టర్ సి.నారాయణరెడ్డి**

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్



అన్ని మున్సిపాలిటీలు, మండలాలలో ఎల్ఆర్ఎస్ ప్రక్రియను వేగవంతం చేయాలని, వచ్చేవారం నాటికి ప్రతి మున్సిపల్ కమిషనర్ కనీసం 50 దరఖాస్తులైన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి ఆదేశించారు. శుక్రవారం అయన జిల్లా కలెక్టర్ కార్యాలయం నుండి వివిధ అంశాలపై జిల్లా మండల స్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. వీడియో కాన్ఫరెన్స్‌కు హాజరుకాని దేవరకొండ మున్సిపల్ కమిషనర్, నకిరేకల్ మున్సిపల్ కమిషనర్, టిపిఓ ఇంజనీర్ రెవిన్ ఇన్స్పెక్టర్లకు మెమో జారీ చేయాలని ఆదేశించారు. అన్ని మున్సిపాలిటీలు, మండలాలలో ఎల్ ఆర్ ఎస్ ప్రక్రియ వేగవంతం చేయాలని, మున్సిపల్ కమిషనర్లు, ఎంపిడివోలు ఎల్ఆర్ఎస్ బృందాలతో సమన్వయం చేసుకొని ఎక్కువ దరఖాస్తులు పరిష్కరించేలా చూడాలని చెప్పారు. ఫిబ్రవరి 9 నుండి ఇప్పటి వరకు ఓటరు జాబితాలో తొలగింపులు, చేర్పుల వివరాలు సేకరించాలన్నారు. సెప్టెంబర్ 4 నుండి పోలింగ్ కేంద్రాలను గుర్తించడం జరుగుతుందని, నాలుగు నుండి పది వరకు ఎంపీడీవోలు పోలింగ్ కేంద్రాలను పరిశీలించాలన్నారు.. సెప్టెంబర్ 15 నాటికి ముసాయిదా పోలింగ్ కేంద్రాల జాబితాను తనకు పంపించాల్సిందిగా ఆదేశించారు.

సీజనల్ వ్యాధుల నియంత్రణలో భాగంగా జిల్లాలో ఇంకా వైరల్ ఫీవర్స్ తో పాటు, డెంగ్యూ వంటి కేసులు నమోదు అవుతున్నాయని, మున్సిపల్ కమిషనర్లు ఎంపిడివోలు వైరల్ ఫీవర్ల పట్ల అప్రమత్తంగా ఉండాలని అన్నారు. పారిశుద్యంలో భాగంగా అన్ని గ్రామాలు, మున్సిపాలిటీలలో గడ్డి మొక్కలు తొలగించే యంత్రాలు, ఫాగింగ్ మిషన్లను తప్పనిసరిగా కొనుగోలు చేయాలని, గ్రామంలో ఎక్కడ పిచ్చి మొక్కలు కనిపించరాదని, దోమల నివారణకై ఫాగింగ్ విస్తృతంగా నిర్వహించాలని, శానిటేషన్ స్పెషల్ డ్రైవ్ ఏర్పాటు చేయాలని, ఫాగింగ్ తో పాటు, స్ప్రేయింగ్ ను, అలాగే మొక్కలు తొలగించే కార్యక్రమాన్ని తీవ్రతరం చేయాలని ఆదేశించారు.

మంగళవారం నుండి ఆడిట్ బృందాల పరిశీలన.....

వచ్చే మంగళవారం నుండి జిల్లా వ్యాప్తంగా శానిటేషన్, ప్లాంటేషన్ పై ఆడిట్ బృందాలు గ్రామాలు, మున్సిపాలిటీలలో పరిశీలన జరపనున్నాయని, ఈ పరిశీలనలో ఎక్కడైనా పారిశుధ్య లోపం కనపడిన, మొక్కలు లేనట్లు తేలిన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.జిల్లాలో ఇప్పటివరకు వనమహోత్సవం కింద మొక్కలు నాటే కార్యక్రమం 99 శాతం పూర్తయిందని, అన్ని సంస్థలు, పల్లె ప్రకృతి వనాలు, బృహత్ పల్లె ప్రకృతి వనాలలో నాటిన మొక్కలన్నింటిని పరిశీలించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ టి పూర్ణచంద్ర, జెడ్పీ సీఈవో ప్రేమ్ కరణ్‌రెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి మురళి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి పుట్ల శ్రీనివాస్, జిల్లా సంక్షేమ అధికారి సక్కుబాయితో పాటు, ఆర్డీవోలు మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు, ఇరిగేషన్ ఏఈలు పాల్గొన్నారు.

అనసూయమ్మ మృతి పార్టీకి తీరనిలోటు

- **సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు చెరుకుపల్లి సీతారాములు**

నవతెలంగాణ-మునగాల



సీపీఐ(ఎం) నాయకురాలు ముదిరెడ్డి అనసూర్యమ్మ మరణం పార్టీకి తీరని లోటని సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు చెరుకుపల్లి సీతారాములు అన్నారు. శుక్రవారం నర్సింహులగూడెంలో నిర్వహించిన అనసూయమ్మ దశదినకర్మ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. నమ్మిన సిద్ధాంతం కోసం ఆమె కడవరకు కమ్యూనిస్టుగా పనిచేశారన్నారు. గ్రామంలో పార్టీ అభివృద్ధికి ఎంతో కృషి చేశారని తెలిపారు. అనసూయమ్మ కుటుంబం పార్టీకి చేసిన త్యాగం మరువలేనిదన్నారు. గ్రామంలో అరాచక కాంగ్రెస్ దాడులను దౌర్జన్యాలను ఎదుర్కొంటూ పార్టీ ఎదుగుదల కోసం అనసూయమ్మ కృషి చేశారన్నారు. తన ఇద్దరు కుమారులు ముదిరెడ్డి ఆదిరెడ్డి, ముదిరెడ్డి శ్రీనివాసరెడ్డి దారుణ హత్యకు గురైన బెదర కుండా ధైర్యంతో నిలబడి కమ్యూనిస్టు పార్టీని నిలబెట్టారని చెప్పారు. కార్యకర్తలను కాపాడటంలో అనసూర్యమ్మ కీలకపాత్ర పోషించారన్నారు. నేటికీ అనసూయమ్మ చూపిన బాటలో వారి మిగతా కుటుంబ సభ్యులు కూడా అదే ఎర్రజెండా నీడలో పనిచేయడం అభినందనీయమన్నారు. రాజకీయాలు వేగంగా మారుతూ కుటుంబ సభ్యుల్లో వేరువేరు పార్టీలో పని చేస్తున్న టువంటి ఈ రోజుల్లో కూడా సీపీఐ(ఎం) సిద్ధాంతం పట్ల అచంచలమైన విశ్వాసంతో పార్టీ కోసం కుటుంబ సభ్యులు పనిచేయడం హర్షించదగ్గ విషయమని పేర్కొ న్నారు. అనసూయమ్మ భౌతికంగా దూరమైన వారి ఆశయాల సాధన కోసం ఉద్యమాలు ఉధృతం చేయాలని పిలుపునిచ్చారు. అనసూర్యమ్మ మరణం పట్ల వారి కుటుంబానికి సీపీఐ(ఎం) తెలంగాణ రాష్ట్ర కమిటీ తరపున ప్రగాఢ సంతాపం సానుభూతి తెలిపారు. అంతకు ముందు ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జునరెడ్డి, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు, కోట గోపి, సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు దేవరం వెంకటరెడ్డి, పల్లె వెంకట రెడ్డి,వట్టెపు సైదులు, మిట్టగడుపుల ముత్యాలు, పార్టీ మండల కార్యదర్శి చందా చంద్రయ్య, పార్టీ అనంతగిరి మండల కార్యదర్శి రాపోలు సూర్యనారా యణ, గ్రామ మాజీ సర్పంచ్ జూలకంటి కొండారెడ్డి, మాజీ ఎంపీటీసీ జూలకంటి విజయలక్ష్మి పాల్గొన్నారు.

రేషన్ కార్డులు లేని రైతుల వివరాల సేకరణ

నవతెలంగాణ-చిట్యాల

మండలంలోని సుంకనపల్లి గ్రామంలో రేషన్ కార్డు లేని రైతుల వివరాలను సేకరించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి పగిడిమర్రి గిరి బాబు నోడల్ ఆఫీసర్‌గా నియమితులై రేషన్ కార్డు లేని రైతులకు కుటుంబ నిర్ధారణ చేసి రుణమాఫీ యాప్‌లో వివరాలను అప్లోడ్ చేశారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా వ్యవసాయ అధికారి శ్రావణ్‌కుమార్ పరిశీలించిన అనంతరం మాట్లాడుతూ రేషన్ కార్డు లేకుండా రుణమాఫీ రాని రైతులందరికీ ప్రతి గ్రామంలో సర్వే చేసి రైతు కుటుంబాల వివరాలు సేకరించి ఈ యాప్‌లో అప్లోడ్ చేసి రుణమాఫీ వర్తించేటట్లుగా చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు వీణకుమారి, కృష్ణకుమారి పాల్గొన్నారు.

చిన్నారులకు వైద్య పరీక్షలు

నవతెలంగాణ-మర్రిగూడ

మండల కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో శుక్రవారం ఐసిడిఎస్ ఆధ్వర్యంలో గర్భిణి స్త్రీలకు, చిన్నారులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. చిన్నపిల్ల తల్లులకు పౌష్టికాహార లోపం వల్ల వచ్చే అనారోగ్య సమస్యలు, గర్భిణీ స్త్రీలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పౌష్టికాహారం పట్ల అవగాహన కల్పించారు.వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ దీపక్, డా అరుణతార డా శాలిని, ఐసిడిఎస్ సూపర్వైజర్ యశోద, శ్రీలత అంగన్వాడి రమాదేవి, లక్ష్మి, విమలాదేవి పాల్గొన్నారు.

పోలీసు అధికారులకు సన్మానం

నవతెలంగాణ-క్లాక్‌టవర్

పోలీస్ శాఖలో విధులు నిర్వర్తిస్తూ పదవీ విరమణ పొందిన హెడ్ కానిస్టేబుల్స్ బసవయ్య, రంజిత్ సింగ్, పాలన విభాగంలో పనిచేస్తున్న సీనియర్ అసిస్టెంట్ మహబూబ్ అలీని ఈరోజు జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ ఘనంగా సత్కరించి వారు చేసిన సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ సుదీర్ఘ కాలంగా పోలీస్ శాఖలో పనిచేస్తూ ప్రజలకు సేవలు అందించి పూర్తి ఆరోగ్యంతో నేడు పదవి విరమణ పొందడం అభినందనీయమన్నారు. అదేవిధంగా జిల్లాలో పనిచేస్తున్న ఇద్దరు మహిళా హెడ్ కానిస్టేబుళ్ల కు ఏ.యస్.ఐ లుగా ఒక కానిస్టేబుల్‌కి, హెడ్ కానిస్టేబుల్‌గా పదోన్నతలు పొందారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ రాములు నాయక్, ఎస్బి డిఎస్పీ రమేష్,ఏ.ఓ శ్రీనివాస్, జిల్లా పోలీసు అధికారుల సంఘం అధ్యక్షులు జయరాజు, సోమయ్య, తదితరులు పాల్గొన్నారు.

పండుగలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి-ఎస్సై ప్రసాద్

నవతెలంగాణ-త్రిపురారం

పండుగలు, ఉత్సవాలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి ఎస్సై ప్రసాద్ కోరారు. పోలీస్ స్టేషన్ నిర్వహించిన పీస్ కమిటీ సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ రానున్న వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలకు. పోలీస్ వారి ముందస్తు అనుమతి తీసుకోవాలి అన్నారు. మండపాలా వద్ద ఉత్సవ కమిటీ సభ్యులు తప్పనిసరిగా ఉండాలని డీ జె లు అనుమతి లేదు అని ఎవరైనా డీ జె లు పెట్టినట్లు అయితే సీజ్ చేస్తామని తెలిపారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులూ లేకుండా నిమజ్జనం కూడా చేస్కోవాలి అని కోరారు. శాంతి భద్రతలకు ఎలాంటి నష్టం కలగకుండా పండగలు జరుపుకోవాలి అని కమిటీ సభ్యులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కమిటీ పెద్దలు, మాజీ సర్పంచ్ అనుముల శ్రీనివాస్ రెడ్డి, వెంకట్ రెడ్డి, దస్తగిరి, భైరం కృష్ణ, నగిరి శ్రీను, బీజేపీ నాయకులు, కటకం మల్లికార్జున్ యువత మాజీ ప్రజాప్రతినిధులు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న పరిశ్రమలను మూసివేయాలి

- **డీవైఎఫ్ఐ మల్లం మహేష్**

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్



నిత్యం ప్రమాదాలతో ఎటువంటి సేఫ్టీ పరికరాలు వినియోగించకుండా కార్మికుల, ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న రసాయన పరిశ్రమలను మూసివేయాలని డీవైఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్లం మహేష్ డిమాండ్ చేశారు. నిబంధనలను పాటించకుండా ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న రసాయన పరిశ్రమలను మూసివేయాలని కోరుతూ డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శుక్రవారం చిట్యాల మండలం గుండ్రంపల్లి గ్రామంలో శ్రీపతి ల్యాబ్‌లో రియాక్టర్‌పేలి ప్రమాదం సంభవించిందని, గతంలో వెలిమినేడు గ్రామంలో రసాయన పరిశ్రమంలలో అనేక ప్రమాదాలు జరిగి కార్మికులు చనిపోయిన ఎవరు పట్టించుకోలేదని ఆరోపించారు. ఇప్పటికే చిట్యాల మండలంలోని వెలిమినేడు, గుండ్రంపల్లి పరిసర గ్రామాలలో కాలుష్యంతో ప్రజలు అనేక రకాల రోగాలతో ఇబ్బంది పడుతుంటే మళ్లీ తరచు ప్రమాదాలతో ఎప్పుడు ఏం జరుగుతుందో అనే భయంతో ప్రజలు జీవనం కొనసాగిస్తున్నారని ఆవేదన చెందారు. గతంలో విశాఖలో జరిగిన ఘటనను తలుచుకొని ఈ ప్రాంతంలో కూడా ఎప్పుడు ఎ కంపెనీ రియాక్టర్లు పేలి మా ప్రాణాలు పోతాయని ప్రజలు బిక్కు బిక్కుమని జీవిస్తున్నారని పేర్కొన్నారు. కావున జిల్లా కలెక్టర్ ప్రమాదాలకు కారణమవుతున్న రసాయన పరిశ్రమలు మూసి వేసే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ నల్గొండ జిల్లా ఉపాధ్యక్షులు గుండాల నరేష్, డివైఎఫ్ఐ జిల్లా నాయకులు మాదాసు రావణ్, లింగస్వామి పాల్గొన్నారు.

బుద్ధవనం సందర్శనకు థాయిలాండ్ బౌద్ధ బిక్షువుల ఆసక్తి

- **బుద్ధవనం అధికారి శివనాగిరెడ్డి**
- **థాయిలాండ్ బౌద్ధ భిక్షువులకు ఆహ్వానం**

నవతెలంగాణ-నాగార్జునసాగర్



థాయిలాండ్ రాజధాని బ్యాంకాక్‌లోని వాట్ త్రిమిట్‌లో ఉన్న ప్రబుద్ధ మహా సువర్ణ ప్రతిమాకర బౌద్ధాలయ భిక్షులను, బుద్ధవనం బుద్ధిష్ట్ ఎక్స్పర్ట్ కన్సల్టెంట్ మరియు సీఈఓ, ప్లీచ్ ఇండియా ఫౌండేషన్, డా.ఈమని శివనాగిరెడ్డి ఆహ్వానించారు. స్థానిక మహారాణి సిరికిటి నేషనల్ కన్వెన్షన్ సెంటర్లో జరుగుతున్న పసిఫిక్ ఆసియా ట్రావెల్ ఏజెన్సీ (పాటా) 50వ సమావేశానికి ఆయన తెలంగాణ పర్యాటకశాఖ ప్రతినిధిగా హాజరయ్యారు. పాటా సమావేశ ప్రదర్శనశాలలో తెలంగాణ పర్యాటక శాఖ, పర్యాటక అభివృద్ధి సంస్థ వెల్కమ్ టు బుద్ధవనం పేరిట ఏర్పాటు చేసిన స్టాల్ ను తెలంగాణ పర్యాటక శాఖా మాత్యులు జూపల్లి కృష్ణారావు ప్రారంభించారని, తెలంగాణ స్టాల్ ను ఇప్పటివరకు 800 మంది అంతర్జాతీయ పర్యాటక సంస్థల ప్రతినిధులు సందర్శించారని, వారికి తెలంగాణ పర్యాటక కేంద్రాలతో పాటు, నాగార్జునసాగర్ లో ప్రతిష్టాత్మకంగా నిర్మించిన బుద్ధవనం ప్రాజెక్ట్ ప్రత్యేకతలను శివనాగిరెడ్డి వివరించారు. సదస్సులో భాగంగా స్థానిక బౌద్ధాలయాలను సందర్శించిన ఆయన, గోల్డెన్ బుద్ధ ఆలయంలోని బౌద్ధ భిక్షులకు కలిసి ఆచార్య నాగార్జునుడు నడియాడిన ప్రదేశంలో నిర్మించిన బుద్ధవనం బ్రోచర్ ను వారికందించి, సందర్శించవలసిందిగా ఆహ్వానించారు. గోల్డెన్ బుద్ధ ఆలయ వాస్తు, శిల్పానికి మంత్రముగ్ధుడైన శివనాగిరెడ్డి మాట్లాడుతూ క్రీ.శ 13వ శతాబ్దిలో సుఖతోయ్ రాజులు నిర్మించిన ఈ బంగారు బుద్ధుని విగ్రహం భారతీయ ప్రతిమా లక్షణాలతో అలరారుతుందని అన్నారు. క్రీ.శ. 1403లో బ్యాంకాక్ ప్రాంతానికి ఈ విగ్రహం తరలించబడిందనీ, బర్మా దేశీయుల దాడి నుంచి కాపాడుకోవడానికి స్థానిక ఆయుత్థాయ రాజవంశీయులు ఈ బంగారు విగ్రహంపై సున్నపు గారను పూసి, ఆయుత్థాయ బౌద్ధారామ శిథిలాల్లో దాచి పెట్టారన్నారు. క్రీ.శ. 1891లో మొదటి రామునిగా బిరుదాంకితుడైన బుద్ధ యోధ చూలలోకే అనే సియాం రాజు, బ్యాంకాక్ నగరానికి తరలించగా, ఆ విగ్రహాన్ని మూడో రాముడు ఆసియాటిక్ ప్రాంతానికీ, 1935లో తర్వాతి పాలకులు ప్రస్తుత ఆలయ ప్రాంగణానికి తరలించి, సున్నపు గారను తొలగించి, మళ్లీ బంగారు ప్రతిమను, నగిసషీగావించారని చెప్పారు. బంగారు బుద్ధ ఆలయ సందర్శనలో తెలంగాణ పర్యాటక శాఖ ప్రతినిధులు మహేష్, ఎస్ఈ సరిత, ప్రభాకర్ పాల్గొన్నట్టు శివనాగిరెడ్డి తెలిపారు.

ఆలేరు ఎస్ఐగా కె.రజనీకర్

నవతెలంగాణ-ఆలేరుటౌన్



ఆలేరు ఎస్ఐ గా కె. రజనీకర్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు.ఆయన ఇంతకుముందు ఉమ్మడి రంగారెడ్డి జిల్లా మంచాల ఎస్ఐగా పదవి బాధ్యతలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన్ను ఆలేరు మండల, పట్టణానికి చెందిన పలువురు రాజకీయ పార్టీల సభ్యులు, యువకులు, జర్నలిస్టులు మర్యాదపూర్వకంగా కలుసుకొని శుభాకాంక్షలు తెలియజేశారు.

'దూర విద్య ద్వారా ఉన్నత లక్ష్యాలను చేరుకోవచ్చు'

నవతెలంగాణ హుజూర్ నగర్

వివిధ కారణాలతో చదువుకు ఉన్నత విద్యకు దూరమైన వారు విద్యాపరంగా వెనకబడిన వారు దూర విద్య ద్వారా ఉన్నత లక్ష్యాలను సులభంగా చేరుకోవచ్చని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ డైరెక్టర్ ధర్మానాయక్ అన్నారు హుజూర్ నగర్ లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల లోని ఓపెన్ యూనివర్సిటీ స్టడీ సెంటర్లో డాక్టర్ సునీతతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు ప్రభుత్వ ప్రైవేట్ ఉద్యోగస్తులు వ్యాపారస్తులు దూర విద్య ద్వారా తమ లక్ష్యాలను సాధించుకోవచ్చు అన్నారు తక్కువ ఫీజుతో ఉన్నత విద్యను పొందే అవకాశం ఉందన్నారు ఎస్సీ ఎస్టీ బీసీ దివ్యాంగ విద్యార్థులకు స్కాలర్ షిప్ ల ను త్వరలో ఇప్పించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామన్నారు నాణ్యమైన విద్య బోధన కు స్టడీ సెంటర్ కో ఆర్డినేటర్ కృషి చేయాలన్నారు యూనివర్సిటీ రిజిస్టర్ సుధారాణి ఫోన్ ద్వారా కళాశాలలో వసతులను గురించి అడిగి తెలుసుకున్నారు ఈ సమావేశంలో ప్రిన్సిపల్ శ్రీనివాస్ కోఆర్డినేటర్ బాలరాజు సైదానాయక్ ప్రియాంక డాక్టర్ నగేష్ నాగార్జున శ్రీనివాస్ లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

ఆరోగ్య మిత్రలను ట్రస్టు ఉద్యోగులుగా గుర్తించాలి

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

ప్రయివేటు ఏజెన్సీ విధానం రద్దు చేసి రాజీవ్ ఆరోగ్యశ్రీ ట్రస్ట్ ఉద్యోగులుగా గుర్తించాలని ఆరోగ్య మిత్రలు డిమాండ్ చేశారు. నల్లగొండ ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో ఆరోగ్య మిత్రుల హక్కుల కోసం చేస్తున్న నిరసన శుక్రవారం పదవరోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా పలువురు ఆరోగ్య మిత్రలు మాట్లాడుతూ ఆరోగ్య మిత్రలకు డిపిఓ కేడర్ కల్పించి వేతనాలను పెంచి ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. 17 ఏండ్లుగా వివిధ ప్రభుత్వ, ప్రయివేటు ఆసుపత్రుల్లో పని చేస్తున్న ఆరోగ్య మిత్రలు చాలీచాలని వేతనాలతో కుటుంబాలు గడవక ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. హాస్పిటల్ కు ప్యాకేజీలు 5 లక్షల నుంచి 10 లక్షల పెంచిన ప్రభుత్వం ఆరోగ్య మిత్రల వేతనాలు పెంచకపోవడం శోచనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆరోగ్యమిత్ర ప్రధాన కార్యదర్శి బూరుగు సైదులు, ఎ గోవింద్ రెడ్డి, కే నరేష్, చెరుకు మల్లయ్య, ఆవుల వేణు, రామలింగయ్య, భరత్ రెడ్డి, వినోద, కరి మునిసాబేగం, వద్ది నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

జిల్లా హ్యాండ్ బాల్ జట్టు ఎంపిక

నవతెలంగాణ-నకిరేకల్

నల్లగొండ జిల్లా హ్యాండ్ బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 2న మండలంలోని మంగళపల్లి జిల్లా పరిషత్ హైస్కూల్ ఆవరణలో ఉమ్మడి నల్లగొండ జిల్లా సబ్ జూనియర్స్ బాలుర హ్యాండ్ బాల్ జట్టుకు సెలక్షన్స్ నిర్వహించనున్నట్లు ఉమ్మడి నల్లగొండ జిల్లా హ్యాండ్ బాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి చింతకాయల పుల్లయ్య తెలిపారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈ సెలక్షన్స్‌లో పాల్గొనే క్రీడాకారులు జనవరి 1, 2009 తర్వాత పుట్టిన వారై ఉండాలన్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా హాండ్ బాల్ జట్టుకు ఎంపికైన క్రీడాకారులు సెప్టెంబర్ 14 నుండి 16 వరకు వరంగల్ జిల్లా కేంద్రంలోని జవహర్ లాల్ నెహ్రూ స్టేడియంలో జరిగే 38వ తెలంగాణ రాష్ట్ర స్థాయి సబ్ జూనియర్స్ బాలుర హ్యాండ్ బాల్ ఛాంపియన్ షిప్‌లో పాల్గొంటారని తెలిపారు. సెలక్షన్స్‌కి వచ్చే క్రీడాకారులు తమ ఆధార్ కార్డు, బోనఫైడ్ సర్టిఫికెట్స్ ను వెంట తీసుకొని రావాలని కోరారు.

విజ్ఞాన శాస్త్రాలకు మూలం గణితం


నవతెలంగాణు-నార్కట్‌పల్లి

విజ్ఞాన శాస్త్రాలకు మూలం గణితం అని ఐఐటి (ఐఎస్ఎం) ధన్బాద్ ప్రొఫెసర్. పెంట్యాల శ్రీనివాస్ రావు పేర్కొన్నారు. మహాత్మా గాంధీ విశ్వ విద్యాలయం లోగణిత విభాగాధిపతి డాక్టర్ మద్దిలేటి పసుపుల అధ్యక్షతన ' ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, మిషన్ లెర్నింగ్‌లో గణితం పాత్ర-ప్రపంచం ఎదుర్కొంటున్న సవాలు' అంశం పై శుక్రవారం జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ విద్యారంగంలో, వైద్యరంగంలో, విజ్ఞాన శాస్త్ర పరిజ్ఞానంలో, డాటా సైన్స్‌లో ఏ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, మిషన్ లెర్నింగ్ పాత్రను వివరిస్తూ మూలం గణితం అని అన్నారు. భవిష్యత్తులో ఐఐటి, ఎన్ఐటిలో పీజీ, ఇంజనీరింగ్ విద్యార్థులకు ఉండే పరిశోధన , ప్రాజెక్టు అసిస్టెంట్ అవకాశాలను వివరించారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ సైన్స్ కాలేజ్ ప్రిన్సిపాల్ డాక్టర్ కొర్రిపల్లి ప్రేమ్ సాగర్, బి ఓ ఎస్ చైర్మన్ డాక్టరు ఉపేందర్ రెడ్డి, అధ్యాపకులు డాక్టర్ ఏ శ్రీనివాస్, డాక్టర్ ఎన్ కిరణ్ కుమార్, డా ఎం రామచంద్రుడు, డా భిక్షమయ్య, ఇంజనీరింగ్ కంప్యూటర్ సైన్స్, ఫిజిక్స్, మ్యాథమెటిక్స్ విద్యార్థులు పాల్గొన్నారు.

వికలాంగుల పెన్షన్లలో కేంద్ర ప్రభుత్వం వాటా రూ.5వేలకు పెంచాలి

ఎన్‌పీఆర్డీ జిల్లా ప్రధాన కార్యదర్శి వనం ఉపేందర్

నవతెలంగాణ-భూదాన్ పోచంపల్లి



దేశంలో తిండి లేక 10 కోట్ల మంది అల్లాడుతుంటే కేంద్ర ప్రభుత్వం ఎందుకు పట్టించుకోవడం లేదని,వికలాంగుల పెన్షన్లలో కేంద్ర ప్రభుత్వం వాటా రూ.5000కు పెంచాలని ఎన్‌పీఆర్డీ జిల్లా ప్రధాన కార్యదర్శి వనం ఉపేందర్ డిమాండ్ చేశారు.శుక్రవారం పిలాయిపల్లి.గ్రామ కమిటీ కాసుల మల్లేశం అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోడీ పాలనలో నిరుద్యోగం పెరిగిందన్నారు.నిత్యావసర సరకుల ధరలు 300 శాతం పెంచి పేద, మధ్యతరగతి ప్రజలను ఇబ్బందులకు గురించేస్తున్నారని తెలిపారు.జీఎస్టీ తీసుకువచ్చి ప్రజలపై భారలు వేసి సంపన్నులకు రూ.లక్షల కోట్ల రాయితీ ఇచ్చే హక్కు మోడీకి ఎక్కడిదని ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వ రంగా సంస్థల్లో ఖాళీగా ఉన్న వికలాంగుల బ్యాక్ లాక్ పోస్టులు భర్తీ చేయడం లేదన్నారు. రైల్వేలో రాయితీ పాసులు రద్దు చేయడానికి కుట్రలు చేస్తుందని విమర్శించారు. దేశవ్యాప్తంగా జిల్లా కేంద్రాల్లో మానసిక వికలాంగులకు హోమ్స్ నిర్మించాలని కోరారు. 2017 మెంటల్ హెల్త్ కేర్ చట్టంలో ఉంది కానీ అమలు చేయడం లేదని విర్శించారు.పెన్షన్ రాకపోవడం వలన ఆసరా లబ్దిదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నా ప్రభుత్వానికి కనిపించడం లేదా అని ప్రశ్నించారు.ఈ సమావేశంలో పిలాయపల్లి గ్రామఅధ్యక్షులు కాసుల మల్లేశం, ప్రధానకార్యదర్శి ఆముదాల సుజాత ,ఉపాధ్యక్షురాలు జుర్రిపద్మకోశాధికారి శ్యామల, సహాయకార్యదర్శి సురేష్, అందెలజ్యోతి,కుడిశాల శంకరయ్య, బంధారపు సురేష్,బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

తిమ్మాపురం భూ నిర్వాసితులను ఆదుకోవాలని వినతి

నవతెలంగాణ-భువనగిరికలెక్టరేట్

బస్వాపురం ప్రాజెక్టులో ముంపుకు గురవుతున్న బీఎన్.తిమ్మాపురం గ్రామ భూనిర్వాసితులను ఆదుకోవాలని కోరుతూ శుక్రవారం నీటిపారుదల శాఖ మంత్రి నల్లమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి తిమ్మాపురం మాజీ ఎంపీటీసీ ఉడుత శారద ఆంజనేయులుయాదవ్ వినతిపత్రం అందజేశారు.పట్టా భూములకు, సీలింగ్ భూములకు, ఎక్సెస్ భూములకు పూర్తి నష్టపరిహారం చెల్లించాలని కోరారు. 18 ఏండ్లు నిండిన ప్రతి ఒక్కరికి ఆర్అండ్ఆర్ ప్యాకేజీ వర్తింపజేయాలని కోరారు. ఇండ్లకు పూర్తిగా నష్టపరిహారం ఒకేసారి చెల్లించి, ఇండ్లు నిర్మించుకోవడానికి 2013 భూసేకరణ చట్ట ప్రకారం రూ.4 లక్షల పైచిలుకు చెల్లించాలనికోరారు. సర్వే అయ్యి ఇప్పటికి సుమారు ఐదేండ్లవుతున్నప్పటికీ ఇప్పటివరకు పూర్తి నష్టపరిహారం అందలేదని వాపోయారు. పూర్తి నష్టపరిహారం ఒకేసారి చెల్లించి, ముంపు గ్రామాన్ని ఆదుకోవాలని కోరారు.

కుటుంబ సర్వేను పరిశీలించిన జిల్లా వ్యవసాయ అధికారి

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు మండలం శారాజీపేట గ్రామంలో రైతు రుణమాఫీ కుటుంబ సర్వే కార్యక్రమాన్ని, జిల్లా వ్యవసాయ అధికారి బి. గోపాల్ శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతు రుణమాఫీ 2024 లో భాగంగా కుటుంబ సభ్యుల నిర్ధారణ జరగకపోవడం వల్ల రుణమాఫీ జరగని రైతుల యొక్క కుటుంబ సర్వేను వ్యవసాయ శాఖ చేపట్టిందని రైతు, కుటుంబ సభ్యులకు వివరించారు.కుటుంబ సభ్యుల నిర్ధారణ వ్యవసాయ శాఖ అధికారుల వద్ద చేయించుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయఅధికారి ఎస్.శ్రీనివాస్, ఏఈఓలు నాగార్జున,శివకుమార్ గ్రామపంచాయతీ కారోబార్ సోమయ్య రైతులు మంత్రి దేవేందర్,మొరిగాడి ఆగయ్య పాల్గొన్నారు.



యాదగిరిగుట్ట రూరల్: యాదాద్రి భువనగిరి జిల్లా వ్యవసాయ అధికారి గోపాల్ రేషన్ కార్డ్ లేక రుణమాఫీ కానీ రైతుల కుటుంబ సభ్యుల నిర్ధారణ ప్రక్రియను యాదగిరిగుట్ట మండలం చిన్నకందుకూర్‌లో పరిశీలించారు. మండల వ్యవసాయాధికారిణి సుధారాణి మండలంలోని రేషన్ కార్డు లేక రుణమాఫీ కాని రైతు కుటుంబాల నిర్ధారణ చిన్నకందుకూరు గ్రామంలో నమోదు చేశారు. రేషన్ కార్డు లేక రుణమాఫీ కానీ రైతుల ఇంటింటికీ వెళుతూ ప్రత్యేక యాప్‌లో రైతుల వివరాలు నమోదు చేస్తూ వారి కుటుంబ సభ్యులతో సెల్ఫీ ఫోటో దిగి యాప్‌లో అప్‌లోడ్ చేశారు.కుటుంబధృవీకరణ పత్రం కూడా తీసుకొని యాప్‌లో నమోదు చేశారు.ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ అధికారి గోపాల్ మాట్లాడుతూ కుటుంబ నిర్ధారణ ప్రక్రియను రైతులకు ఇబ్బంది కలగకుండా చేయాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఏఈఓ సుధరాణి, ఏఈఓ మౌన్యరెడ్డి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

శ్రీపతి ల్యాబ్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ-చిట్యాల

చిట్యాల మండలంలోని గుండ్రాంపల్లి గ్రామంలో ఉన్న శ్రీపతి ల్యాబ్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని సీపీఐ(ఎం) మండల కమిటీ సభ్యులు కత్తుల లింగస్వామి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారంగుండ్రాంపల్లి గ్రామంలో శ్రీపతి ల్యాబ్ కంపెనీలో జరిగిన సంఘటనను ఉద్దేశించి మాట్లాడుతూ శ్రీపతి ల్యాబ్ కంపెనీలోా-3 బ్లాక్‌లో రియాక్టర్ వద్ద పెద్ద ఎత్తున మంటలు రావడం మూలంగా విపరీతమైన పొగ రావడంతో అందులో పనిచేస్తున్న ముగ్గురు కార్మికులు బయటకి ఊరికి రావడం జరిగిందని ఒక కార్మికునికి నెత్తి కొంత కాలినాపెద్ద ప్రమాదం జరగకుండా బయటపడ్డారని తెలిపారు. శ్రీపతి ల్యాబ్ యాజమాన్యం నిర్లక్ష్యం మూలంగా గతంలో రెండుసార్లు రియాక్టర్లు పేలడం జరిగిందని, బీహార్‌కు సంబంధించిన కార్మికుడు మరణించినా గుట్టుచప్పుడు కాకుండా కార్మికుని కుటుంబానికి కొంత నష్టపరిహారం ఇచ్చి సమస్యను బయటకు రాకుండా చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ అనుమతుల ప్రకారం తగు జాగ్రత్తలు తీసుకోకుండా కంపెనీ యజమాన్యం కార్మికుల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారని విమర్శించారు. గుండ్రాంపల్లి గ్రామానికి కిలోమీటర్ దూరంలో ఉన్న ఈ శ్రీపతి ల్యాబ్ కంపెనీ వాళ్లు వదిలిన పొగ, దుర్వాసన గాలికి వస్తుంటే గ్రామ ప్రజల ఆరోగ్యాలు దెబ్బతింటున్నాయని అనేకసార్లు సంబంధిత అధికారులకు విన్నవించుకున్నా ఫలితం లేకుండా పోతుందని, ఇలాంటి దారుణాలు మళ్లీ కాకుండా తక్షణమే ప్రభుత్వ అధికారులు స్పందించి ఎప్పటికప్పుడు ప్రభుత్వ నిబంధనలతో సక్రమంగా సరైన మార్గంలో కంపెనీ నడుస్తుందా లేదా అని చూడాలని యాజమాన్యంపై కఠినమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

ఓపెన్ టెన్త్, ఇంటర్‌లో అడ్మిషన్లు

నవతెలంగాణ-నకిరేకల్

చదువు మధ్యలో మానివేసిన వారి కోసం తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటి అధ్వర్యంలో నిర్వహించబడే ఓపెన్ టెన్త్, ఇంటర్ లో అడ్మిషన్లు ప్రారంభం అయ్యాయని, ఆసక్తి ఉన్నవారు అడ్మిషన్లు పొందాలని స్థానిక జాయ్ ఒకేషనల్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ కె.మమత తెలిపారు. పూర్తి వివరాలకు నకిరేకల్‌లోని కళాశాల స్టడి సెంటర్ నందు, ఫోన్ నెం.9381642469, 9985927191లను సంప్రదించవచ్చని పేర్కొన్నారు.

గురుకుల విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలి

నవతెలంగాణ-మిర్యాలగూడ రూరల్

జిల్లాలో బీసీ గురుకులంలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పగిడి జీడయ్యయాదవ్ అన్నారు. శుక్రవారం బీసీ గురుకుల సొసైటీ సెక్రెటరీ సైదులుకు ఆయన వినతిపత్రం అందజేసిమాట్లాడారు. జిల్లాలోని బీసీ గురుకుల పాఠశాల, కళాశాలలు అద్దె భవనంలో నడుస్తుండడంతో విద్యార్థులు ఇరుకు గదుల్లో విద్యనభ్యసిస్తూ ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. అద్దె భవనాల్లో చాలీచాలని వసతులతో పాడుబడిన భవనాల్లో నడుస్తున్న గురుకుల పాఠశాలలో, కళాశాలలో పాములు,తేళ్లు, ఇతరత్రా పురుగులు వచ్చి విద్యార్థులు కరిచే అవకాశం ఉందన్నారు. తక్షణమే గురుకులాలన్నిటికీ సొంత భవనాలునిర్మించాలని డిమాండ్ చేశారు.రాష్ట్రవ్యాప్తంగా ఉన్నటువంటి బీసీ గురుకులాల్లో విద్యార్థుల డిమాండ్ దృష్ట్యా గురుకులాలను నియోజకవర్గానికి రెండు చొప్పున మరో 240 బీసీ గురుకులాలను ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం నాయకులు మురళియాదవ్, నాగరాజు,వెంకటేష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

గంజాయి నిర్మూలనకు ర్యాలీ

నవతెలంగాణ-మాదుగులపల్లి

మండల కేంద్రంలో శుక్రవారం గంజాయి మరే ఇతర మత్తు పదార్థాలు వినియోగించకుండా నిర్మూలించాలని మండల మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో భారీ నిర్వహించి తదనంతరం నార్కట్ పల్లి-అద్దంకి రహదారిపై మానవహారం నిర్వహించి గంజాయి మరియు ఇతర మత్తు పదార్థాలు తీసుకోవడం వలన జరిగే అనార్థాలను డీఆర్‌డీ ఏ డి పి ఎం శ్రీరామలింగయ్య వివరించారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం బాషపాక చంద్రశేఖర్, మహిళా మండలి సమాఖ్య అధ్యక్షురాలు ఉషారాణి, సీసీలు నాగయ్య, సైదులు, స్వాగత్‌రావు, నాగలక్ష్మి, పోలీస్ సిబ్బంది, ఎంఎస్ సిఓ, వివోఏలు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

గణేష్ నిర్వాహకులకు అవగాహన, సన్నాహక సమావేశం

నవతెలంగాణ-పెద్దవూర

మండలంలోని పెద్దవూర పోలీస్ స్టేషన్‌లో గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా మండప నిర్వహకులు, కాలనీవాసులతో శుక్రవారం అవగాహన, సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఎస్ఐ వీరబాబు ముఖ్య అతిథిగా మాట్లాడుతూ గణేష్ చతుర్థి పండుగను భక్తి శ్రద్ధలతో ప్రశాంత వాతావరణంలో ఎలాంటి గొడవలు, ఆటంకాలు లేకుండా జరుపుకోవాలని తెలిపారు రాత్రి సమయంలో మండపం నిర్వాహకులు మండపం వద్దనే పడుకోవాలని, డీజేలు ఎక్కువ సౌండ్ లో మోతాదులో పెట్టకూడదని, నిమజ్జనం సమయంలో పెద్ద పెద్ద వెహికల్స్, కంటైనర్స్ పెట్టరాదని సూచించారు.గ్రామస్తులకు, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలుగ కుండా సూసుకోవాలని సూ చించారు.వర్షాలు పడుతున్న నేపథ్యంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని, అనుమతి కొరకు అప్లికేషన్ ఆన్లైన్ లో సబ్మిట్ చేసి సమాచారం లోకల్ పోలీస్ వారికి ఇవ్వాలని తెలిపారు.వివాదాలు ఉన్న ప్రజలకు ఇబ్బంది కలిగించే స్థలాలలో ఎలాంటి విగ్రహాలు పెట్టరాదని, బలవంతపు చందాలు వసూలు చేయరాదని, నిమజ్జనం సమయంలో చెరువుల దగ్గర ,లేక్స్ దగ్గర నదుల దగ్గర తగిన జాగ్రత్తలు తీసుకుంటూ నిమజ్జనం చేయాలని కోరారు.

విస్తృతంగా బీజేపీ సభ్యత్వ నమోదు చేయాలి

నవతెలంగాణ-చండూరు

బీజేపీ పార్టీ జాతీయ నాయకత్వ ఆదేశాల మేరకు రాబోయే రోజుల్లో పార్టీ ప్రాథమిక సభ్యత్వ నమోదు కార్యమాన్ని ప్రతి బూతులో నిర్వహించాలని బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు డా. గంగిడి మనోహర్ రెడ్డి కోరారు. శుక్రవారం పార్టీ పట్టణ, మండల అధ్యక్షులు పందుల సత్యంగౌడ్ ముదిగొండ ఆంజనేయులు ఆధ్వర్యంలో చండూరులొ నిర్వహించిన సభ్యత్వ నమోదు కార్యశాల కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మనోహర్ రెడ్డి మాట్లాడుతూ ప్రపంచంలోనె అతిపెద్ద పార్టి అయిన బిజెపిలో చేరడానికి ప్రజలు పెద్ద ఎత్తున ఎదురుచూస్తున్నారని, కావున నాయకులు కార్యకర్తలు బిజెపి నినాదం అయిన సర్వ వ్యాప్తి, సర్వ స్పర్శి నిస్ఫూర్తిగా తీసుకొని పనిచేయాలని పిలపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎరెడ్ల శ్రీనివాస్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు సోమ నరసింహ, జిల్లా కార్యదర్శి చిలువేరు దుర్గయ్య, జిల్లా అధికార ప్రతినిధి నకిరేకంటి లింగస్వామి, సింగిల్ విండో డైరెక్టర్ బోడ ఆంజనేయులు, జిల్లా నాయకులు సముద్రాల వెంకటేశ్వర్లు, యువ మోర్చ రాష్ట్ర నాయకులు పిన్నింటి నరేందర్ రెడ్డి, భూతరాజు శ్రీహరి, యువ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పేర్ల గణేశ్, యువమోర్చ జిల్లా ఉపాధ్యక్షులు సోమ శంకర్, మండల ప్రధాన కార్యదర్శి పడసనబోయిన శ్రీను, పాల్గొన్నారు.

2న కలెక్టరేట్ ఎదుట ధర్నా

నవతెలంగాణ-మునుగోడు

మోడీ పాలనలో పెరుగుతున్న నిత్యావసర వస్తుల ధరలకు వ్యతిరేకంగా సెప్టెంబర్ 2న సీపీఐ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట చేపట్టిన ధర్నాను విజయవంతం చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం పిలుపునిచ్చారు. శుక్రవారం మునుగోడు స్థానిక సీపీఐ మండల కార్యాలయంలో జరిగిన మునుగోడు నియోజకవర్గస్థాయి సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి మూడోసారి పూర్తి స్థాయిలో మెజార్టీ రాకపోయినప్పటికి గత విధానాలే అవలంభిస్తున్నదని ఆరోపించారు. కేవలం సంపన్న వర్గాలకే మేలు జరిగే విధంగా వ్యవహరిస్తున్నారు తప పేద సామాన్య ప్రజలపై పెరుగుతున్న ధరల భారాన్ని తగ్గించలేకపోతున్నారని విమర్శించారు.సెప్టెంబర్ 2న జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు సమావేశానికి ఎన్ సతీష్ కుమార్ అధ్యక్షత వహించగా ఈ సమావేశంలో బలుగూరి నరసింహ, గురజా రామచంద్రం, ఆర్ అంజయ్యచారి, చాపల శీనుపల్లె శేఖర్ ఈ బిక్షం రెడ్డి, నల్పరాజు రామలింగయ్య తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ సౌకర్యానికి నోచుకోని ఎస్సీ కమ్యూనిటీ హాల్

నవతెలంగాణ-తిరుమలగిరి

అధికారుల, ప్రజా ప్రతినిధుల నిర్లక్ష్యం మూలంగా గత కొంతకాలంగా మండలంలోని తొండ గ్రామ ఎస్సీ కమ్యూనిటీ హాల్ విద్యుత్ సౌకర్యానికి నోచుకోకుండా అందాకారంలో మగ్గుతోంది. గ్రామంలో ఉన్న ఎస్సీ కమ్యూనిటీకి చెందిన వారు ఈ కమిటీ హాల్‌లో వారి సమావేశాలతో పాటు వివాహాది శుభకార్యాలు నిర్వహించుకోవడానికి వీలుగా గత కొన్ని నెల క్రితం నిర్మించారు. నిర్మించిన నాటి నుండి నేటి వరకు విద్యుత్ లేకపోవడం మూలంగా కాలనీవాసులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆ గ్రామ ఎస్సీ సెల్ నాయకులు జేరిపోతుల శ్రీకాంత్ అన్నారు. గతంలో తాము ఆనాటి మాజీ శాసనసభ్యులు గాదరి కిషోర్ కుమార్ కు విన్నవించగా వెంటనే విద్యుత్ స్తంభాలను మంజూరు చేశారని అన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ఎస్సీ కాలనీ కమిటీ హాల్ కు విద్యుత్ సౌకర్యంతో పాటు మరమ్మతులు చేయించాలని ఆయన కోరారు.

విష జ్వరాలు ప్రబలకుండా చర్యలు తీసుకోవాలని వినతి

నవతెలంగాణ-మునుగోడు



మునుగోడు మండలంలోనీ అన్ని గ్రామాల్లో విష జ్వరాలు, చికెన్‌గున్యా, డెంగ్యూ వ్యాధులు విస్తరించకుండా తగిన చర్యలు తీసుకోవాలని డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో శుక్రవారం మండల వైద్యాధికారి డాక్టర్ ఎన్. నర్మదాకి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు కట్ట లింగస్వామి మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాలలో సీజనల్ వ్యాధుల బారినపడి ప్రజలు తీవ్రంగా ఇబ్బందుల గురవుతున్నారని అన్నారు. విష జ్వరాలు, డెంగ్యూ, చికెన్ గున్యా కేసులు వచ్చాయని, వాటిని అరికట్టే విధంగా ప్రతి గ్రామంలో హెల్త్ క్యాంపులు నిర్వహించి తగు చర్యలు తీసుకోవాలని వైద్యాధికారికి సూచించారు. వర్షాకాలంలో వర్షపు నీరు నిల్వ ఉన్నచోట దోమలు రాకుండా దోమల మందు పిచికారి చేయాలని కోరారు, ఈ సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు ఏ విధంగా అప్రమత్తంగా ఉండాలో ప్రతి గ్రామంలో వైద్య సిబ్బంది ప్రజలకు అవగాహన కల్పించే విధంగా కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు.అంతేకాకుండా ప్రజలు కాచి వడబోసిన నీరును త్రాగాలని, బయట ఆహారము తీసుకోకుండా, మన ఇంట్లోనే ఆహారాన్ని తయారు చేసుకుని తినాలని అన్నారు. జ్వరం వచ్చిన వెంటనే హాస్పిటల్స్‌కి వెళ్లి తగిన చికిత్సలు చేయించుకోవాలని ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల కన్వీనర్ వరికుప్పల ముత్యాలు, డివైఎఫ్ఐ మండల నాయకులు కట్ట వెంకన్న, వంశీ, శివ తదితరులు పాల్గొన్నారు.

నేతన్న చేయూతకు రూ.90 కోట్లు విడుదల హర్షనీయం

నవతెలంగాణ-రాజపేట

రాజపేట మండలం రఘునాథపురం చేనేత కార్మికుల్లో పొదుపుతో పాటు భద్రతభావాన్ని పెంచేందుకు ప్రవేశపెట్టిన నేతన్నకు చేయూత పథకానికి సంబంధించి ఒకేసారి 90 కోట్ల రూపాయలను విడుదల చేసిన చేనేత,వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావుకు,ప్రభుత్వవిప్ బీర్లఅయిలయ్యకు పద్మశాలి సంఘం జిల్లా ఉపాధ్యక్షులు గాడిపల్లి శ్రవణ్‌కుమార్, తెలంగాణ ప్రాంత యువజన విభాగం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ సామల భాస్కర్ శుక్రవారం కృతజ్ఞతలు తెలిపారు.చేనేత పవర్‌లూమ్ కార్మికుల సమస్యలను వారికి సంబంధించిన పథకాలను ఎప్పటికప్పుడు చేనేత మంత్రితుమ్మల నాగేశ్వర్‌రావు దృష్టికి తీసుకెళ్తూ సమస్యలను త్వరగా పరిష్కారం చేస్తున్న తెలంగాణ ప్రాంత రాష్ట్ర పద్మశాలి సంఘం అధ్యక్షులు కామర్తపు మురళికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

హత్య కేసులో ఇద్దరు నిందితుల అరెస్ట్

నవ తెలంగాణ-మిర్యాలగూడ రూరల్



మిర్యాలగూడ మండలం ఐలాపురం గ్రామానికి చెందిన బానావత్ జాను (40) అనే వ్యక్తిని హత్య చేసిన నాగమణి, సతీష్ అనే ఇద్దరిని అరెస్ట్ చేసినట్లు డీఎస్పీ రాజశేఖర్‌రాజు తెలిపారు. శుక్రవారం తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించారు. జాను ఇంటి నుంచి దుర్వాసన రావడంతో అదే గ్రామానికి చెందిన బనావత్ భజన్, బనావత్ శంకర్, మునావత్ లింగాలు మిర్యాలగూడలో ఉంటున్న మృతుని సోదరుడు కృష్ణకు ఫోన్ ద్వారా సమాచారం అందించారు. బంధువులు వచ్చి చూడగా బానావత్ జాను మృతిచెందిన కుళ్లిన స్థితిలో ఉన్నాడని, తలపై బలమైన గాయమై రక్తం కారి ఉందని మృతుని సోదరుడు గమనించాడు. శవం కుళ్లిపోయి వాసన వస్తుండడంతో గ్రామానికి చెందిన ధరావత్ నాగమణి, ఆమె భర్త నాగరాజు, సతీష్ అనే వ్యక్తులు వచ్చి దుర్వాసన వస్తుందని వెంటనే పూడ్చివేయాలని చెప్పగా గ్రామ శివారులో బంధువులు శవాన్ని పూడ్చివేశారు. కాగా తరువాత గ్రామంలో విచారించగా మృతుడు జాను అదే గ్రామానికి చెందిన బనావత్ అంజమ్మ అనే మహిళతో వివాహేతర సంబంధం పెట్టుకున్నాడనే అనుమానంతో అంజమ్మ కూతురు ధరావత్ నాగమణి, అంజమ్మ కొడుకు బనావత్ సతీష్‌లు తల్లితో అక్రమ సంబంధం పెట్టుకున్నాడనే విషయాన్ని మనసులో పెట్టుకోని తలపై రాయితో కొట్టి చంపి ఎవరికి తెలియకుండా ఆధారాలు దాచిపెట్టారని, వారిపై చర్యలు తీసుకోవాలని మృతుని సోదరుడు కృష్ణ రూరల్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకోని పోలీసులు విచారించి ఇద్దరు నిందితులను అరెస్ట్ జే కోర్టులో రిమాండ్ చేసినట్లు తెలిపారు. సమావేశంలో రూరల్ సీఐ వీరబాబు, ఎస్ఐ నరేష్ ఉన్నారు.

రూ.10వేల ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-మునుగోడు

మండలంలోని కొంపల్లి గ్రామానికి చెందిన బోయపర్తి శంకరయ్య అనారోగ్యానికి గురై జిల్లా కేంద్రంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న దేవాలయ కమిటీ చైర్మెన్ వేధిరె విజయేందర్ రెడ్డి శంకరయ్యను హాస్పిటల్లో పరామర్శించి కుటుంబ సభ్యులకు పదివేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా విజయే ందర్‌రెడ్డి మాట్లాడుతూ గ్రామంలో ఎలాంటి ఆపద ఉన్న వేధిరే ఫౌండేషన్ అండగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జీడిమడ్ల నరసింహ, చింతల శ్రీను ఉన్నారు.

అంబేద్కర్ సేన జిల్లా కన్వీనర్‌గా కృష్ణయ్య

నవతెలంగాణ-పెద్దవూర

నల్గొండ జిల్లా అంబేద్కర్ సేన జిల్లా కన్వీనర్‌గా జిల్లాలోని నాగార్జున సాగర్ నియోజకవర్గం పెద్దవూర మండలం బట్టుగూడెం గ్రామానికి చెందిన పెరుమాళ్ళ కృష్ణయ్య నియమితులయ్యారు. ఈ సందర్భంగా అంబేద్కర్ సేన ఆల్ ఇండియా సెక్రటరీ రెడ్డి మల్ల శ్రీనివాస్ శుక్రవారం హైదరాబాద్‌లోని అంబేద్కర్ భవన్ లో నియామక పత్రాన్ని క్రిష్ణయ్య కు అందజేశారు. అనంతరం మాట్లాడుతూ తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించినందుకు అంబేద్కర్ సేన అభివృద్ధికి నావంతు కృషి చేస్తానని తెలిపారు. తన విధి నిర్వహణలో బాధ్యతాయుతంగా వ్యవహరిస్తానని అంబేద్కర్ సేన ఆదేశాల మేరకు నడుచుకుంటానని తెలిపారు. ఆల్ ఇండియా అంబేద్కర్ సేనా అధ్యక్షులు రాజీవ్ మీనన్ ఆదేశాలమేరకు నడుచుకుంటూనని తెలిపారు.

పాము కాటుకు ఎద్దు మృతి

నవతెలంగాణ-సంస్థాన్‌నారాయణపురం

పాముకాటుకు ఎద్దు మృతి చెందిన సంఘటన యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలం మల్లారెడ్డిగూడెం గ్రామంలో చోటు చేసుకుంది. మల్లారెడ్డిగూడెం గ్రామానికి చెందిన కుర్రీ బుచ్చయ్య వ్యవసాయం పొలం వద్ద కట్టేసి ఉన్న ఎద్దును పాము కాటేసింది.పాముకాటుకు తన అరకఎద్దు మృతి చెందినట్లు బాధిత రైతు ఆపోయారు.ప్రభుత్వం తగిన నష్టపరిహారం అందజేసి ఆదుకోవాలని కోరారు.

గ్రామాల వారీగా రైతులు కుటుంబసభ్యుల ధ్రువీకరణ

నవతెలంగాణ-మోత్కూర్

రుణమాఫీ 2024 ప్రక్రియ లో భాగంగా శుక్రవారం మోత్కూర్ మండలంలోని దాచారం,దత్తప్పగూడెం వ్యవసాయ అధివి కీర్తి, గ్రామ పంచాయతీలలో రేషన్ కార్డ్ లేని పంటరుణం తీసుకున్న రైతులకు క్షేత్రస్థాయిలో కుటుంబ ధ్రువీకరణ చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పంట రుణం తీసుకుని రేషన్ కార్డ్ లేని రైతుల జాబితాను వ్యవసాయ శాఖ అభివృద్ధిపరచిన మొబైల్ అప్లికేషన్‌లో బ్యాంకుల వారీగా సరి చేశామన్నారు.ఈ ధృవీకరణపత్రంతో పాటు కుటుంబ సభ్యుల ఫోటోను యాప్‌లో పొందుపరుస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు ముప్పిడి అశోక్,తుంగ గోపీనాథ్,అంబటి.వేణులు పాల్గొన్నారు.

గ్రామపంచాయతీకి మైక్‌సెట్, కుర్చీలు అందజేత

నవతెలంగాణ-రాజపేట

రాజాపేట మండలంలోని పారుపల్లి గ్రామపంచాయతీకి ఆలేరు మార్కెట్ కమిటీ మాజీ వైస్‌చైర్మెన్ రాపోలు లక్ష్మారెడ్డి శుక్రవారం రూ.20 వేల విలువగల మైక్ సెట్ ను గ్రామపంచాయతీ సెక్రెటరీకి అందజేశారు. అదేవిధంగా గ్రామపంచాయతీకి 10 కుర్చీలను మాజీ సర్పంచ్ సీతాలయ వీరయ్య కార్యదర్శికి అందజేశారు.వారిని పంచాయతీ కార్యదర్శి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆలేరు మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ మోత్కుపల్లి జ్యోతి ప్రవీణ్, పాల చైర్మెన్ జూకంటి వీరయ్య, కాలే నరసింహులు, మోటేబాల మల్లేశం, బుడిగే కరుణాకర్, భూపతి బాలరాజు, కడారు విజయ్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణీ

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

నల్గొండ మండలం పెద్దసూరారం గ్రామానికి చెందిన బండారి పద్మకు మంజూరైన సీఎం రిలీఫ్‌ఫండ్ చెక్కును శుక్రవారం మంత్రి క్యాంప్ కార్యాలయంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో పెద్దసూరారం గ్రామశాఖ అధ్యక్షుడు పిల్లి యాదగిరి యాదవ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఏడుదొడ్ల వెంకట్రామిరెడ్డి, ప్రవీణ్, పురుషోత్తం, వెంకన్న, రాంబాబు, క్రాంతి, భాను, క్రిష్ణ పాల్గొన్నారు.

అంకితభావంతో పనిచేస్తే గొప్ప గౌరవం

నవతెలంగాణ-పెన్‌పహాడ్

వృత్తి పట్ల అంకితభావంతో పని చేసిన ఉపాధ్యాయులకు సమాజంలో గొప్ప గౌరవం ఉంటుందని మండల విద్యాధికారి నకిరేకంటి రవి అన్నారు. మండలంలోని ఎల్లప్పకుంట తండ పాఠశాలలో ఉపాధ్యాయురాలుగా పనిచేసి ఇటీవల బదిలీపై దూపహడ్ కు వెళ్ళిన పాపని వాణికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు సంధ్యాల వినోద్ ఆధ్వర్యంలో పాఠశాలలో ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు.ఈ కార్యక్రమంలో ధరావత్ వస్రాంనాయక్, మండల ప్రధానకార్యదర్శి నల్ల శ్రీనివాసులు, ఇతర ప్రధానోపాధ్యాయులు గోపతి రామారావు పాల్గొన్నారు.